శ్రీవిజయవిలాస

మహాభారతము

2

(శ్రీమహాభారత కథామృతము)

పీఠిక భాగము

విద్వాన్
బులుసు వేంకటేశ్వరులు ఎం. ఏ.,

৫।

AOUA|O|B|3|1

9

ప్రాచీన భారతవర్ష

మహర్షుల చరిత్రలు

(శ్రీ మహర్షి జీవిత కథామృతము)

★

వీడవ భాగము

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N11816

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.
11816

విద్వాన్ బులుసు వేంకటేశ్వరులు ఎం.ఏ.,

b

920.034
VEN
Pt.9

ప్రకాశకులు :

బి. వి. & సన్స్,

రామారావు పేట, కాకినాడ.

1960

MEMORIAL LIBRARY
V.R. NARAYANA
D.P.I.
ACC. NO.

శ్రీకృష్ణా ప్రింటింగు ప్రెస్సు, కాకినాడ.

విజ్ఞప్తి

ప్రాచీనభారతవర్ష మహర్షులజీవితచరిత్రలలో నిది యేడవ భాగము. ఎనిమిదవభాగము విచ్చేయఁగలదు. మహర్షుల చరిత్రలు వ్రాయుట కొకమహర్షి కావలయును. అస్మాదృశుల కది యందనిది. ఆశ గొప్పది. అంతస్థు చిన్నది. ఐనను, సముద్రమున కేతా మెత్తితిని. అఘటనఘటనాసమర్థుఁడు, అనంతచిద్విలాసుఁడు నగుపరమేశ్వరునికటాక్షము కలిగిన యెడల సాధ్యము కాని దేది?

ఈమహర్షులచరిత్రలపట్ల శ్రద్ధాసక్తులు చూపుచున్న ఆంధ్ర, ఆంధ్రేతరవిజ్ఞులయనుపమానోత్సాహబలమున నీరచన మిట్లు కొనసాగుచున్నది. ఇతరభాషలవా రీచరిత్రలు తమభాష లోని కనువదించుకొనఁ గుతూహలపడి యర్థించుటయు, దీని యాంగ్లపరివర్తనము కావలయు నని విశ్వవిఖ్యాతవిదేశప్రకటన కర్త లభ్యర్థించుటయు నానందప్రదము లైనవార్తలు. అచిర కాలమునఁ యీచరిత్ర లిట్లఖిలదేశవ్యాప్తి కాఁగల వని తోఁచుచున్నది. ఇది సత్సంకల్పమునకుఁ బెద్దవిజయము.

వివిధమహర్షిజీవితవిషయసేకరణము మిక్కిలి ప్రయా సతోఁ గూడినది. అవకాశము లల్పములు. అవిజ్ఞత యధి

కము. అధికారుల యనాదరణ మత్యంతము. అల్పజ్ఞుల యసూయాద్వేషము లనంతములు. ఐనను, వీని నన్నిటి నధిగ మించఁ గలిగి యీశుభచరిత్రలు వ్రాయఁగల్గుట పూర్వజన్మ సుకృతము.

అల్పజ్ఞుఁడ నగునావలన నధికజ్ఞత యాసింపక నా 'ఉడుతభక్తి'ని మెచ్చి యిందలిగుణలేశమునే గ్రహించి యాశీర్వదింపఁగలందులకు విజ్ఞలోకమునకు విజ్ఞప్తి.

కాకినాడ
18-10-60

విధేయుఁడు
బులుసు, వేంకటేశ్వరులు

అంకితము

శ్రీయుత భారతీయ ఋషి
శేఖర దివ్యచరిత్ర లిట్లు నే
ర్వాయఁగ హేతుభూతుఁ డగు
పావనమూమక దేశికేంద్రు శో
భాయత పాదపద్మముల
యందు సభక్తిక మంకితంబుగాఁ
జేయుదు నీకృతిన్ సుకృత
సిద్ధికి వృద్ధికిఁ జిత్తశుద్ధికిన్.

విషయసూచిక

I ఉపమన్యుమహర్షి

పుట

1. జననము 1
2. మాతృపదేశము 3
3. తపస్సు 4
4. ఈశ్వరసాక్షాత్కారము 7
5. ఉపమన్యుని యాశ్రమము 15
7. శ్రీకృష్ణుఁ డుపమన్యుని దర్శించుట 17

II ఋభుమహర్షి

1. జననము 22
2. జ్ఞానము 23
3. నిదాఘుఁడు శిష్యుఁడగుట 23
4. విజ్ఞానబోధ 24
5. పునర్దర్శనము 27
6. నిదాఘుఁడు మరలఁ బ్రశ్నించుట 36

III కాత్యాయనమహర్షి

1. వంశము 41
2. జననము 42
3. పాణిని నోడించుట 53
4. బుధస్తుతి 60

IV గృత్సమదమహర్షి

1. జననము 62
2. అగ్ని వరము లిచ్చుట 63
3. ఇంద్రునితోడి మైత్రి 64
4. శివకటాక్షము 67
5. గణేశభక్తి 70

V తండి మహర్షి

1. తపస్సు 80
2. శివసాక్షాత్కారము 81
3. తండి ఉపమన్యు ననుగ్రహించుట 84
4. శివసహస్రనామస్తోత్రము 86

VI మృకండుమహర్షి

1. జననము 97
2. బాల్యము 99
3. వివాహము 101
4. సంతతికై మృకండుని తపస్సు 102
5. పరప్రసాదము 103
6. మార్కండేయ జననము ,,
7. మృత్యుజయము 106
8. శివస్తుతి 107

VII వాత్స్యాయనమహర్షి

1. తపస్సు 112

2. ఆదిశేషుని ఆశ్రయము 113
3. రామకథాశ్రవణము ,,
4. కామశాస్త్రము 123
5. కామసూత్రములు 125

VIII విపులమహర్షి

1. బాల్యము 146
2. గురునియోగము 147
3. గురుపత్ని సంరక్షణము 149
4. విపులుఁడు గురుపత్నికి దివ్యసుమములు తెచ్చియిచ్చుట 153
5. గురుకటాక్షము 154

IX సాందీపనిమహర్షి

1. జననము : బాల్యము 156
2. వివాహము : సంతానము 157
3. పుత్రమరణము 158
4. బలరామకృష్ణులకు గురుత్వము 160
5. గురుదక్షిణ 162

X సారస్వతమహర్షి

1. జననము 166
2. పితృదర్శనము 169
3. దధీచిదివ్యార్పణము 169
4. సారస్వతుని లోకసంరక్షణము 170
5. వేదప్రసాదము 172

++++

మహర్షుల చరిత్రలు

ఉపమన్యు మహర్షి

జ న న ము

శ్రీమంత మగుభారతదేశమునఁ గృతయుగమున మహాతపశ్శాలియు మహాత్ముఁడు నగు వ్యాఘ్రపాదుఁ డనుమహర్షి యుండెను. ఆఁతడు గృహాస్థాశ్రమమును నిర్వహించినపు డాతని ధర్మపత్నియం దిరువురుపుత్రులను గాంచెను. పెద్దవాఁడు ఉపమన్యువు. చిన్నవాఁడు

ధౌమ్యుఁడు. వేదవేదాంగవేత్తయు, మహాతత్త్వ వేత్తయు నగువ్యాఘ్రపాదుఁ డనంతరము నిరుపమనిష్ఠా గరిష్ఠుఁడై నిత్యతపోధ్యాన సమాధిస్థితుఁడై యుండు చుండెను. *

ఉత్తమపతివ్రతాతిలక మగునామహర్షియిల్లాలు పిల్లల నల్లారుముద్దుగాఁ బెంచుచుఁ బతియడుగుజాడలలో నడచుచు వివేకవతియు విజ్ఞానఖనియు నై యుండెను. పుత్రులిరువురు పెరిగి పెద్దవా రగుచు నొకనాఁడు బంధువులింటఁ బాయసాన్నముఁ దిని రుచిమరఁగి యట్టి పాయసాన్నము వండి పెట్టు మని తల్లిని గోరిరి. ఆతల్లి పాయసాన్నము లేదన్నఁ బిల్లలయుల్లము పొక్కు నని చింతిల్లి పిష్టరసమును దయారుచేసి బిడ్డల కిచ్చెను. కాని, యది రుచింపమిఁ బాయసాన్నమే కావలయు నని వారు మారాముచేసిరి. అప్పుడు తల్లి పిల్లలచుబుకములు పుడు కుచు మూర్ధము ఘ్రాఘ్రూణించి ముద్దువెట్టుకొని యీవు లేనిదే పాలు రావు. పాలు లేనిదే పాయసాన్నము రా దని వారికిఁ జెప్పెను. వా రంత నావు నెవ రిత్తురు? మాకోరిక తీర్చువా రెవ రని యడిగిరి. అనంతర మామహాసాధ్వి యీశ్వరు నర్చించిన సర్వకామ్యములు సమకూరు ననియు నంతకు మించి కోరికలఁ దీరుపఁ గలవా రెవరును

---

* ఇది భారతానుశాసనికపర్వమునఁ గలదు, ఈకథ తిక్కన భారతాశానుసనికమున లేదు. కారణము తెలియదు, సంస్కృతవాచస్పత్యమున నుపమన్యుఁ డాయోదధౌమ్యశిష్యుఁ డని కలదు. "ధౌమ్యోనామాయోదస్తస్య త్రయశ్శిష్యాఃబభూవుఃు, ఉపమన్యు రారుణిశ్వేదశ్చేతి..."

లే రని నుడివెను. ఆమాట లాలించినయాబాలురలో బెద్ద ముద్దులు మూటగట్ట నీశ్వరు డెట నుండునో తెలుపుము. నే నాతనికడ కేగి కోరికల దీరుపు మని యడుగుదు నని పలికెను.

మా త్సా ప దే శ ము

ఈశ్వరప్రేరిత యైనయామె యీశ్వరరహస్య విజ్ఞానవంతురా లగుటచే నీశ్వరభక్తి పొంగిపొరల నమృ తపుజడులఁ బోలిననుడులతో నిట్లు పలికెను. "బిడ్డా! ఉపమన్యూ! ఈశ్వరు నెఱుఁగ నెవ్వరికిని శక్యము కాదు. ఆతఁడు పుణ్యాత్ములకే గోచరించును. ఆతనిరూపములు పెక్కులని పెద్దలు పలుకుదురు ఆతనిదయ పలుతెఱఁగులు. ఆతఁ డుండుచోటు లనంతములు. ఆతనిశుభచరిత్ర మిది యిది యని తుదముట్ట నెవ్వరును బలుక లేరు. ఇంతకు నాతఁ డన్నిజీవులకు నంతరాత్మయై యుండును. భక్తులకుఁ బరమదయతో దర్శన మొసంగును. మహాత్ముల లగుమును లాతనిదివ్యరూపములను గుఱించియుఁ జిత్ర చరిత్రములనుగుఱించియుఁ జెప్పుకొనుచు నానందమందు చుందురు. ఆతఁడే బ్రహ్మవిష్ణుసురేంద్రులయు రుద్రాదిత్య విశ్వేదేవులయు, నరదేవనారుదలయు, భూతప్రేతపిశా చాదులయు, దైత్యదానవులయు, సింహవ్యాఘ్రాదు లయు, హంసకాకమయూరాదులయు, ఋషిగంధర్వసిద్ధ చారణాదులయు, అండజ, స్వేదజ, ఉద్భిజ్జములయు రూప ములు ధరించును. ఏకముఖుఁడు, ద్విముఖుఁడు, త్రిము ఖుఁడు, షణ్ముఖుఁడు, బహుముఖుఁడు, నగుచుం

డును. ఒక్కతల, పెక్కుతలలు, ఒక్కపాదము, పెక్కు పాదములు, పెక్కుచేతులు, నొక్కట ధరించును. నవ్వుట, ఏడ్చుట, కోపించుట, శాంతుఁడగుట, గంతులువేయుట, మున్నగుపను లాతఁడు చేయును. ఒకపుడు బాలుఁడు, మఱొకపుఁడు యువకుఁడు, ఇంకొకపుడు వృద్ధుఁడు నగును. అన్నా! ఎన్నని చెప్పఁగలను! ఉపమన్యూ! నీవాతని నాశ్రయింపుము. నీకోరిక సిద్ధించును."

తపస్సు

తల్లిమాటలు విని యుపమన్యుఁడు బయలుదేఱి వెడలి యొకయేకాంతప్రదేశమున నెడమకాలిబొటన వ్రేలిపై నిలిచి మహాతపస్సు చేయ నారంభించెను. నూఱేండ్లు పండ్లుమాత్రము తిని, మఱినూఱేండ్లు ఱాలిపడినయాకులుమాత్రము తిని,ఇంకొకనూఱేండ్లు నీరు మాత్రము త్రాగి, యింకొకనూఱేండ్లు గాలిమాత్రము పీల్చి మొత్తము వేయిసంవత్సరము లుపమన్యువు పరమశివు నారాధించెను.

ఈశ్వరుని కాతనిపై దయకలిగి యాతనిం బరీ క్షింపనెంచి యింద్రునిరూపముతో దేవత లెల్లరును సేవింప, నచటికి విచ్చేసెను. వేయికన్నులతో, వీర్యవంత మగు వజ్రాయుధముతో, నొకభయంకర మగునేనుఁగు నెక్కి వచ్చిన యాతఁడు "మునీంద్రా! నీతపమునకు మెచ్చితిని. నీకుఁ గావలసినవర మనుగ్రహింతును. కోరుకొను" మనెను. అంత, నుపమన్యుఁ డాతని నిరాకరించి "పశు పతినిదక్క నే నొండొరు నర్థింపను.

"పశుపతివచనాద్భవామి సద్యః
కృమిరథవా తరురప్యనేకశాఖః
అపశుపతి వరప్రసాదతో మే
త్రిభువనరాజ్యవిభూతి రప్యనిష్టా.

ఈశ్వరునియాజ్ఞ యైనచో నొకకీటకము నయ్యెదను. లేదా నిట్టల మగుచెట్టు నయ్యెదను. అంతేకాని త్రిభువన సామ్రాజ్య మిచ్చినను ఇంకొకనివరము నా కక్కఱ లేదు.

"న నాకపృష్ఠం న చ దేవరాజ్యం
న బ్రహ్మలోకం న చ నిష్కళత్వం
న సర్వకామా నఖిలాన్ వృణోమి
హరస్యదాసత్వ మహం వృణోమి.

నా కామహేశ్వరునిదాసత్వమే కావలయును. స్వర్గము వలదు. దేవరాజ్యము వలదు. బ్రహ్మలోకము వలదు. మోక్షమే వలదు. నా కేకామమును వలదు.

"యావచ్ఛశాంకధవళామలబద్ధమౌళి
ర్న!ప్రీయతే పశుపతిర్భగవాన్ మహేశః
తావజ్జరామరణజన్మశతాభిఘూతై
ర్దుఃఖాని దేహనిహితాని సముద్వహామి.

శశాంకుడు, పశుపతి, భగవానుడు నగుమహేశుడెంతవఱకుఁ బ్రీతుఁడు కాఁడో, అంతవఱకు జరామరణ జన్మశతములదెబ్బలను తినవలసినవాఁడ నగుచున్నాను. నేను జేసినపాపములకు జన్మము లింకను దప్పనిసరి యగుచో నాకు జన్మజన్మమునను నీశ్వరభక్తి యక్షయముగ నలవడునుగాక!"అని పలికెను. ఇంద్రుఁ "డోయీ!

ఈశ్వరుఁ డనుచున్నావు. ఆతఁ డెట్టివాఁడో తెలుపు"మని యడిగెను.

అందుల కుపమన్యు వపరిమితశివభక్తి పారవశ్యమున నిట్లు పలికెను.

"సదసద్వ్యక్తమవ్యక్తం యమూహుః బ్రహ్మవాదినఃనిత్యమేక మనేకం చ వరం తస్మాద్వృణీమహే.
అనాదిమధ్యపర్యంతం జ్ఞానైశ్వర్య మచింతితమ్
ఆత్మానం పరమం యస్మాద్వరం తస్మాద్వృణీమహే.
ఐశ్వర్యం సకలం యస్మా దనుత్పాదిత మవ్యయం
అబీజాద్బీజసంభూతం వరం తస్మాద్వృణీమహే.

బ్రహ్మవాదు లెవనిని సత్, అసత్, వ్యక్త, అవ్యక్త రూపుఁ డని భావింతురో నిత్యునిగను, కేవలునిగను అనేక రూపిగను భావింతురో ఆతనినుండి నేను వరము కోరు చున్నాను. ఆదిమధ్యాంతశూన్యుఁడు, జ్ఞానాత్ముఁడు, అచింత్యుఁడు, పరమాత్మ యెవఁడో వానినుండి నేను వరము గోరుచున్నాను. సమస్తైశ్వర్యము లెవనినుండి కలుగునో, అవ్యయుఁడు, అనుత్పాదితుఁడు, అబీజ బీజ సంభూతుఁ డెవఁడో ఆతనినుండి నేను వరము గోరు చున్నాను.

నీతో నాకు హేతువాద మేల? ఏమైనను నే నాసర్వేశ్వరునుండియే వరము కోరుదును కాని నీకడ నుండి కాదు. పొ"మ్మనెను.

•

ఈశ్వర సాక్షాత్కారము

అపు డామహర్షికి హంస కుందేందుసదృశము, మృణాళరజతప్రభగలది, వృషభరూపమున నై రావతము ప్రత్యక్ష మయ్యెను. ఆది క్షీరసాగరమువలెఁ దెల్లనై నల్లనితోఁక, పర్వతమంతమేను, మధుపింగళవర్ణము గల కన్నులు, వజ్రములవంటికొమ్ములు, మేలిమిబంగారు కాంతి గలిగి యుండెను. దానియొడలినిండుగ సువర్ణ మాలిక లలంకరింపఁబడి యుండెను. చక్కనిమూతి, చక్కనిడెక్కలు, చక్కనిముక్కు, చక్కనిచెవులు మున్నగువానితో నది యతిమనోహరముగ నుండెను. తుషారగిరికూటమువలె, సితాభ్రశిఖరముభంగి నొప్పు నావృషభమును బార్వతితో నెక్కినశివుఁడు పున్నమ చంద్రునివలెఁ బొలుపొందెను. ఆతనితేజము వేయి సూర్యులకాంతివలె వ్యాపించెను. ప్రళయకాలభానునిభంగి ఆపరమేశ్వరుఁడు చూడ శక్యుఁడు కాకుండెను. ఉపమన్యు విది యే మని పరికించుచుండఁగా నాదివ్యతేజ మెల్లెడల మిఱుమిట్లుగొలిపి యంతర్ధానమయ్యెను. అచట మహే శ్వరుఁడు వృషభారూఢుఁడై, సౌమ్యుఁడై పార్వతీసహి తుఁడై యాతనికిఁ బొడకట్టెను. ఇది యిట్టి దని చెప్ప రానిరూపము, ఇంతింతరానిమహాతేజము వెలయ నీల కంఠుఁడు, అష్టాదశభుజుఁడు, సర్వాభరణభూషితుఁడు, శుక్లాంబరధరుఁడు, శుక్లమాల్యానులేపుఁడు, శుక్లధ్వజుఁడు, శుక్లయజ్ఞోపవీతుఁడు నయి యాదేవుఁడు కాననయ్యెను. ఆతనిచుట్టు నతనివంటిపరాక్రమము, రూపము గలిగిన యనుచరు లుండిరి. వా రాతనిస్తోత్రగీతము పాడుచు

నానందమున నాడుచుండిరి. ఆతఁడు బాలేందుశేఖరుఁడై తెల్లనిశరీరకాంతులు కలిగి ముగ్గురుసూర్యులవలె మూఁడు కన్నులు తేజఃకాంతులు చిమ్మ నొప్పారుచుండెను. తెల్ల నగునాతనిమేన రత్నములతోను బద్మములతోను గూర్చఁ బడినమనోహరమాలిక యుజ్జ్వలకాంతి నీనుచుండెను. ఆతనియస్త్రములు సర్వతేజోమయములై మూర్తిమంత ములై యుండెను. ఆతనిధనువు ప్రళయాగ్నితుల్యమై సూర్యసన్నిభ మైనయొకబాణము, మహాఘోరమై దివ్య మైనపాశుపతాస్త్రము, ఏడుతలలు, తీక్ష్ణదంష్ట్రలు, విషో ల్బణము గలిగి యావింటిపై కంఠ ముంచినయొకమహా సర్పము, ఉపమన్యునకుఁ గానిపించెను. పరమేశ్వరుని శూలము, తీక్ష్ణాగ్రమై భయంకరమై రోమహర్షణమై, అని ర్వాచ్యప్రభావమై రుద్రునిసన్నిధి నాతనికిఁ గానవచ్చెను. తళతళలాడుపిడి గలిగి, రౌద్ర మగునగ్రము కలిగి, సర్వ కంఠమువలె ముందున్నతభాగము కలిగి దీప్తాగ్నిశతము వలె వెలుఁగొందుపరమేశ్వరునిపరశువు ఉపమన్యువునకు స్పష్టముగాఁ గాననయ్యెను. ఆతనికుడిప్రక్క లోకపితా మహుఁడగుబ్రహ్మ హంసయుక్తమై మనోవేగము గల విమానము నెక్కియుండెను. ఆతనియెడమప్రక్క గదా శంఖచక్రములతో నారాయణుఁడు, గరుడారూఢుఁడై యుండెను. మయూరవాహనుఁడగుకుమారస్వామి తల్లి దగ్గఱ నుండెను. శక్తిఘంటలతో రెండవయగ్నివలె నాతనియెదుట నందియుండెను. స్వాయంభువాదులగు మనువులు, భృగ్వాదులగు మహర్షులు, ఇంద్రాదులగు దేవతలు, శివుని జుట్టియుండిరి. సర్వభూతగణములు,

సప్తమాతృకలు, నాతనికి నమస్కరించుచు నలువంకల నిలిచిరి. సురలు మహోస్తోత్రముల శంకరుని నుతించిరి. బ్రహ్మ యాతనిని రథంతరసామమున స్తుతించెను. నారా యణుఁడు నాతని సామములచేఁ గీర్తించెను. ఇంద్రుఁడు శతరుద్రీయమున నాతనిం బరబ్రహ్మ యని కొని యాడెను.

అప్పు డుపమన్యు వామదేశ్వరునికి సాష్టాంగ మెరఁగి ఆనందబాష్పములతో నిట్లని స్తుతించెను.

"నమో దేవాదిదేవాయ మహాదేవాయవై నమః
శ్రీకరూపాయ శ్రీకాయ శ్రీకవేషధరాయ చ.
నమస్తే వజ్రహస్తాయ పింగళాయారుణాయచ
పినాకపాణయే నిత్యం శంఖశూలధరాయ చ.
నమస్తే కృష్ణవాసాయ కృష్ణాకుంచితమూర్ధజే
కృష్ణాజినోత్తరీయాయ కృష్ణాస్యభిరతాయ చ.
శుక్లవర్ణాయ శుక్లాయ శుక్లాంబరధరాయ చ
శుక్లభస్మావ లిప్తాయ శుక్లకర్మరతాయ చ.
నమోస్తు రక్తవర్ణాయ రక్తాంబరధరాయ చ
రక్తధ్వజపతాకాయ రక్తస్రగనులేపినే.
నమోస్తు పీతవర్ణాయ పీతాంబరధరాయ చ
నమోస్తు పీతచ్ఛత్రాయ కిరీటవరధారిణే.
అర్ధహారార్థకేయూర స్వర్ణకుండలకర్ణినే
నమః పవనవేగాయ నమోదేవాయవై నమః
సురేంద్రాయ మునీంద్రాయ మహేంద్రాయనమోస్తుతే
నమఃపద్మార్ధమాలాయ ఉత్పలైర్మిశ్రితాయ చ.
అర్ధచందనలిప్తాయ అర్ధస్రగనులేపినే
నమ ఆదిత్యవక్త్రాయ ఆదిత్యనయనాయ చ.

నమ ఆదిత్యవర్ణాయ ఆదిత్యప్రతిమాయ చ
నమస్సోమాయ సౌమ్యాయ సౌమ్యవక్త్రాధరాయ చ.
సౌమ్యరూపాయ ముఖ్యాయ సౌమ్యదంష్ట్రా విభూషిణే
నమశ్శ్యామాయ గౌరాయ అర్ధపీతార్ధపాండవే.
నారీనరశరీరాయ స్త్రీపుంసాయ నమోస్తు తే
నమో వృషభవాహాయ గజేంద్రగమనాయ చ.
దుర్గమాయ నమస్తుభ్య మగమ్యగమనాయ చ
నమోస్తు గణగీతాయ గణబృంద రతాయ చ
గణానుయాతమార్గాయ గణనిత్యప్రతాయ చ.
నమశ్శ్వేతాభ్రవర్ణాయ సంధ్యారాగప్రభాయ చ.
అనుద్దిష్టాభిధానాయ స్వరూపాయ నమోస్తు తే
నమో రక్తాగ్రవాసాయ రక్తసూత్రధరాయ చ.
రక్తమాయావిచిత్రాయ రక్తాంబరధరాయ చ.
మణిభూషితమూర్ధాయ నమశ్చంద్రార్ధభూషిణే.
విచిత్రమణిమూర్ధాయ కుసుమాష్టధరాయ చ
నమోగ్నిముఖనేత్రాయ సహస్రశశిలోచనే.
అగ్నిరూపాయ కాంతాయ నమోస్తు గహనాయ చ
ఖచరాయ నమస్తుభ్యం గోచరాభిరతాయ చ.
భూచరాయ భువనాయ అచరాయ చరాయ చ
నమో దిగ్వాససే నిత్య మధివాస సువాససే.
నమో జగన్నివాసాయ ప్రతిపత్తిసుఖాయ చ
నిత్యముద్బద్ధమకుట మహాకేయూరధారిణే.
సర్పకంఠోపహారాయ విచిత్రాభరణాయ చ
నమస్త్రినేత్రనేత్రాయ సహస్రశతలోచనే
స్త్రీపుంసాయ నపుంసాయ నమస్సాంఖ్యాయ యోగినే
శంయోరభిస్రవంతాయ అథర్వాయ నమోనమః
నమస్సర్వార్తినాశాయ నమ శ్శోకహరాయ చ
నమో మేఘనినాదాయ బహుమాయాధరాయ చ.

బీజక్షేత్రాధిపాలాయ సృష్టిస్థిత్యంతహేతవే
నమస్సర్వసురేశాయ విశ్వేశాయ నమో నమః,
నమః పవనవేగాయ నమః పవనరూపిణే
నమః కాంచనమాలాయ గిరిమాలాయ వై నమః
నమస్సురారిమాలాయ చండవేగాయవై నమః
బ్రహ్మశిరోపహర్తాయ మహిషఘ్నాయవై నమః
నమస్త్రిరూపధారాయ సర్వరూపధరాయ చ.
నమస్త్రిపురహర్తాయ యజ్ఞవిధ్వంసనాయ చ
నమః కామాంగనాశాయ కాలదండధరాయ చ.
నమస్స్కందవిశాఖాయ బ్రహ్మదండాయవై నమః
నమోభవాయ శర్వాయ విశ్వరూపాయవైనమః
ఈశానాయ భవఘ్నాయ నమోస్త్వంధకఘాతినే
నమో విశ్వాయ మాయాయ చింత్యాచింత్యాయవై
నమః
త్వంనో గతిశ్చ శ్రేష్ఠశ్చ త్వమేవహృదయం తథా
త్వంబ్రహ్మ సర్వదేవానాం రుద్రాణాం నీలలోహితః
ఆత్మా చ సర్వభూతానాం సాంఖ్యేపురుషఉచ్యతే
నమస్తేభగవన్ దేవ నమస్తే భక్తవత్సల
యోగీశ్వర నమస్తేస్తు నమస్తే విశ్వసంభవ."*

---

* ఉపమన్యుకృత శివస్తోత్రము (పాఠాంతరము)

జయశంకర! పార్వతీపతే
మృడ శంభో శశిఖండమండన
ప్రియకైలాస దయాసుధాంబుధే.
సదుపాయ కథాస్వపండితో
హృదయే దుఃఖశరేణ ఖండితః
శశిఖండశిఖండమండనం
శరణం యామి శరణ్య మీశ్వరమ్.

అంతఁ జల్లనై సుగంధము వెల్లివిరియుపుష్పవర్ష
ముపమన్యువుపైఁ గురిసెను. దేవదుందుభులు మ్రోగెను.
పరమేశ్వరుఁడు దేవతలను జూచి యుపమన్యునిభక్తిభావ

మహతః పరితః ప్రసర్పత
స్తమసో దర్శనభేదినో భిదే
దిననాథ ఇవ స్వతేజసా
హృదయవ్యోమ్ని మనాగుదేహి నః.
నవయం తవచర్మచక్షుషా
పదవీ మప్యుపవీక్షితుం క్షమాః
కృపయాభయదేన చక్షుషా
సకలేనేశ విలోకయాశు నః.
మధురం హి పయస్స్వభావతో
ననుకీదృక్సితశర్కరాన్వితమ్
సవిషోష్యమృతాయ తే భవాం
శ్చవనుండాభరణోపి పావనః.
భవపవ భవాంతకస్సతాం
సమదృష్టి ర్విషమేక్షణోఽపి సన్
అపిశూలధరో నిరామయో
దృఢవైరాగ్యరతోఽపి రాగవాన్.
అపిభైక్ష్య చరో మహేశ్వర
శ్చరితం చిత్రమిదం హితే ప్రభో
వితరత్యభివాంఛితం దృశా
పరిదృష్టఃకిల కల్పపాదపః.
హృదయే స్మృతిపవ ధీమతే
ననుతేఽభీష్టఫలప్రదో భవాన్
సహసైవ భుజంగపాశవాన్
వినిగృహ్ణాతి న యావదంతకః.

మును గాంచితిరిగదా! యని పలికెను. వా రెల్ల రొక్క పెట్టున నుపమన్యుమహర్షియూప్సితార్థముల నందుఁగాక యని పలికిరి. అంతఁ బరమశివుఁడు పరమానందమున

అభయం కురు తావదాశుమే
గతజీవస్య పునఃకిమౌషధైః
సవిషైరివ భీమపన్న గైః
విషయైరేభిరలం పరిక్షతమ్.
అమృతై రివ సంభ్రమేణ మాం
అభిషించాశు దయావలోకనైః
మునయో బహవోఽద్య ధన్యతాం
గమిస్యాన్యభిమతార్థదర్శినః
కరుణాకర యేనతేన మాం
అవసన్నం ననుపశ్య చక్షుషా.
ప్రణమామ్యధ యామి చాపరం
శరణం కం కృపణాఽభయాప్రదమ్
విరహీవ విభో ప్రియామయం
పరిపశ్యామి భవన్మయం జగత్.

బహవో భవతానుకంపితాః కిమితీశాన నమానుకంపసే
తధతా కిము మందరాచలం పరమాణుః కమతేన దుర్ధరః.
అశుచిం యది మానుమన్యసే కిమిదం మూర్ధ్నికపాలదామతే
ఉతశాఠ్యమసాధుసంగినం విషలజ్ఞాపినకిం ద్విజిహ్వాధృక్.
క్వదృశం విదధామి కింకరో, మ్యనుతిష్ఠామి కథం భయాకులః
క్వనుతిష్ఠసి రక్ష రక్షమాం, అయి శంభో శరణాగతోస్మి తే.
విలుఠామ్యవనౌ కిమాకులః కిమురోహన్మి శిరశ్చిన్మద్ని వా
కిమురోదిమి రారటీమి కిం కృపణం మాం నయదీక్షసే ప్రభో.
శివ సర్వగ శర్మదప్రణతో దేవ దయాం కురుష్వ మే
నమ ఈశ్వర నాధ దిక్పతే పునరేవేశ నమో నమోస్తు తే.

నుపమన్యు నుపలాలించి "వత్సా! నీభక్తికి సంతసించితిని. నీవు నావాఁడవు. నీ కేమి కావలయునో తెలుపు"మనెను.

ఉపమన్యుఁ డమితానందమున "మహాదేవా! నాకు నిత్యము నీయందు భక్తి నెగడునట్లు మొదటివర మును గ్రహింపుము. రెండవవరము భూతభవిష్యద్వర్తమానవేది నగుశక్తి నా కిమ్ము. నాకును నాకుటుంబము·వారికి నక్షయ మగుక్షీరోదనప్రాప్తిఁ గలిగించి నీవు నాయాశ్ర మమున నుండిపో"మ్మని ప్రార్థించెను.

పరమేశ్వరుఁ డాతనికోరిక లెఱిఁగి యిట్లు పలికెను. "వత్సా! దుఃఖము, జన్మమృత్యువులు నీ కిఁక నుండవు. నీవు కీర్తిశాలివి, తేజోనిధివి, దివ్యజ్ఞానయుతుఁడవు నయి సర్వమహర్షి సన్నుతుల నందఁగలవు. సుశీలసుగుణసంపద, సర్వజ్ఞత్వము, ప్రియదర్శనత నీ కక్షయమగుఁగాక! నిత్య యౌవనము నిరుపమతేజము నీలో నిలుచుఁగాక! నీకోరి నపు డెల్ల క్షీరసముద్రము నీముందుఁ బ్రవహించుఁగాక! నీవు బంధుమిత్రసమేతముగాఁ గల్పాంతమున నన్నుఁ జేరు

శరణం తరుణేందుశేఖర శ్శరణం మే గిరిరాజకన్యకా
శరణం పునరేవ తావుభౌ శరణం నాన్య దుపైమి దైవతమ్.

ఉపమన్యుకృతం స్తవోత్తమం జపతశ్శంభుసమీపవర్తినః
అభివాంఛితభాగ్యసంపదః పరమాయాః ప్రదదాతి శంకరః
ఉపమన్యుకృతం స్తవోత్తమం ప్రజపేద్యస్తు శివస్యసన్నిధౌ
శివలోకమవాప్య సోచిరా త్సహతేనైవ శివేన మోదతే.

దువుగాక ! నీకు నాపయి నిరంతరభక్తి నిలుచునుగాక ! నీవు తలఁచినంతనె వచ్చి పిలిచినంతనె పలుకుదు నని నీకు వర మిచ్చుచున్నాను ”

పరమేశ్వరుఁ డనంతరము దివ్యతేజముఁ జిమ్మచు నంతర్హితుఁడయ్యెను. ఉపమన్యునకు సర్వసిద్ధులు సమకూరి దివ్యప్రభావము వచ్చి వరించెను. ఆతఁ డింటి కేఁగి జరిగినసంగతి తలిదండ్రులకుఁ జెప్పి వా రపరిమితానంద మందఁ గొంతకాలము కడచినపిమ్మట నెల్లరిని వీడి యొకయాశ్రమమును నిర్మించుకొని యందుండెను.

ఉపమన్యుని యాశ్రమము

హిమవత్పర్వతసానువులందు ఉపమన్యుఁడు నిర్మించుకొన్న యాశ్రమము మిక్కిలి యద్భుతము, దివ్యప్రభావసంయుతము నయియుండెను. అది బ్రాహ్మలక్ష్మితో నిండి దేవగంధర్వులచేఁ బూజింపఁబడుచుండెను. అందు ధవ, కకుభ, కదంబ, నారికేళ, కురవక, బదరీ పున్నాగాది బహుళఫలవృక్షములతోడను, వివిధరమణీయ పుష్పలతలతోడను గూడియుండెను. ఆవనము మృగ, వానర, శార్దూల, సింహ, ద్వీపికాసమూహములతో నిండియుండెను. నెమిళ్ల నృత్యములు, పక్షులకిలకిలారావములు, పుష్పములసుగంధములు, గంధర్వకాంతాగానము, జలధారలమ్రోఁత, ఏనుఁగులఘింకారరవము, కిన్నరులగీతములు, సామగానపరులస్వనములు, వీనులవిందు, కన్నుల పండువు గావించుచుండెను. ఆవనము సరోవరాలంకృతమై,

విశాలములు కుసుమాదులతోఁగూడినవియు నగునగ్ని గృహములతో శోభిల్లుచు, పరమపవిత్రగంగాతోయముల భాగ్యమున విలసిల్లుచు, అగ్నితుల్యులు మహాత్ములు నగుమహర్షులపవిత్రప్రసంగములచే భాసిల్లుచు నుండెను. అందున్న తపస్విజనులు వాయుభక్షులు, పర్ణభక్షులు, జల భక్షులు, ధూమాహారులు, క్షీరపాయులు నయి ధ్యాన నిష్ఠులు. యోగవంతులు నయి యుండిరి. మఱియు నందున్న వా రెల్లరు గోచారులు, అశ్మకుట్టులు, దంతోలూ ఖలికులు, మరీచిపాయులు, ఫేనపాయులు, మృగచారులు, అశ్వత్థఫలభక్షులు, జలశాయులు, చీరచర్మాంబరధరులు, వల్కలవసనులు. వా రెల్లరుఁ దపోధను లగుమహర్షులు, నియమనిష్ఠాగరిష్ఠు లగుయతులు. ఉపమన్యునియాశ్ర మము మహాత్ములు పుణ్యాకర్ములు, నగుశివగణములచేతను, దేవగణములచేతను సేవింపఁబడుచు నా కాశమందలి చంద్ర మండలమువలె నతిమనోహరముగ నుండెను. అందు మునిమహత్త్వముచేఁ బాములును ముంగిసలును ప్రబల స్నేహమున నాడుకొనుచుండును. లేళ్ళును పెద్దపులు లును ప్రియమిత్రములు. ఇట్లే సాధారణముగాఁ బరస్పర విరోధముచేఁ బ్రబర్తింపవలసిన నరపశుపక్షిసమూహములు పరస్పరసుహృద్భావములతోఁ బ్రబర్తిల్లుట జగదాశ్చర్య కరముగా నుండెను. అందుచే నాయాశ్రమము సకల ప్రాణి మనోహరమై, సకలజంతుసంవర్ధితమై, సకలశోభా నివాసమై, సకలమునిసమ్మతమై భూలోకస్వర్గమై యల రారుచుండెను.

శ్రీకృష్ణుఁ డుపమన్యుని దర్శించుట

తొల్లి యొకప్పుడు శ్రీకృష్ణునియష్టమహిషులలో నొకతె యగుజాంబవతి భర్తయాదరాభిమానములను జూఱగొని తన కొకసుపుత్రు నిమ్మని ప్రార్థించెను. శ్రీకృష్ణుఁడు తాను పండ్రెండేండ్లు పరమేశ్వరునిగూర్చి తపస్సు చేసినఁగాని సుపుత్రుఁడు లభించుట దుర్లభ మని పలికెను. అంత నామె తనకుఁ బుత్త్రి నిచ్చుటకై కృష్ణుఁడు పండ్రెండేండ్లు తపస్సుచేయుట కంగీకరించెను. కృష్ణుఁడు జాంబవతికిఁ బ్రియము గావింప నెంచి గద, సాంబాదులతోఁ జెప్పి గరుత్మంతు నెక్కి హిమవత్పర్వత సానువులందు బ్రహ్మలోకము వలె నొప్పారు నుపమన్యు నాశ్రమముకడ దిగి గరుత్మంతుని బంపివేసెను. పిదపఁ గృష్ణుఁడు కాలినడకను దపస్తేజముచే అగ్నిహోత్రుని వలెఁ బ్రకాశించుచు, శిష్యజనపరివృతుఁడు, పరమశాంతుఁడు, ప్రజ్ఞానిధి, యోగశక్తిచే యువకుఁడు నగుఉపమన్యుమహర్షిని దర్శించెను.

ఉపమన్యుఁ డాతని నధికభక్తితాత్పర్యములతో నాదరించి పూజించి ప్రసన్నుని జేసికొని యాతఁడు వచ్చినపని తనదివ్యదృష్టిచేఁ దెలిసికొని "కృష్ణా! సర్వలోక ద్రష్ట వగునీవు నన్ను దర్శింపవచ్చితివా! సర్వతపస్సార ఫలప్రదుఁడ వగునీకుఁ దపమా! సర్వలోకపిత వగునీకుఁ బుత్రుఁడా! ఏమిచిత్రము! నీవిలాసము లెవ్వఁ డెఱుఁగఁ గలఁడు? సరే. కానిమ్ము. నీ విట శర్వునిగుఱించి తప మొనరింపుము. ఆతఁడు నీకుఁ గానన్నై యభీష్టము లీయఁ

గలఁడు. తొల్లి దేవతలు, మహర్షులు పరమేశ్వరు నిట భజించి బ్రహ్మచర్యతపస్సత్యశమదమములచేఁ బ్రీతునిఁ జేసి యభీప్సితములను బడయఁగాంచిరి. మేరుపర్వతము నుల్బూఁతలూగించిన హిరణ్యకశిపుఁ డిందే శివు నారాధించి సర్వశక్తులు సర్వైశ్వర్యము లందఁగలిగెను. మంద రుఁడనుహిరణ్యకశిపునిపుత్రుఁడు పరమేశ్వరు నిట నారాధించి యర్బుదవత్సరము లింద్రుని మప్పుతిప్పలఁ బెట్టి మూఁడుచెఱువులనీళ్ళు త్రాగించెను. వానిశరీరమున విష్ణుచక్రము, నింద్రునివజ్రాయుధము గడ్డిపఱకలయ్యెను. జలాంతర్గతుఁడై బలగర్వితుఁ డైనయాతని నుక్కడఁగింప దీప్తజ్వలనతుల్యము దుర్ధరము నగుచక్రమును సృజించి శివుఁడే నీ కొసఁగుచు నిది నీకు సుదర్శన మగుఁ గాక యని పలికిన నీ వాచక్రమును బరిగ్రహించి సుదర్శన చక్ర మని పేరిడితివిగదా! ఈశ్వరప్రీతిఁ గూర్చినయా రాధనుని మేన నీసుదర్శనచక్రము కూడ వ్యర్థమయ్యెను గదా! మటియుఁ దనను భక్తిచే మెప్పించిన విద్యుత్ప్రభు నాసర్వేశ్వరుఁడు త్రిలోకేశ్వరు నొనరించెను. శతమఖుఁ డనురాధసుఁడు సర్వేశ్వరు నర్చించి నూఱేండ్లు తనదేహ మందలి రక్తమాంసములను అగ్నిలో హోమముచేసి తన యనన్యభక్తిని జూపినంతనే శివుఁ డాతనికోరికల నన్నిటిని దీర్చెను. స్వయంభు వనుమహనీయుఁడు పుత్రార్థియై పరమేశ్వరుని బ్రార్థించి నూర్వురుపుత్రులను గాంచెను. పరమధార్మికుఁ డగుయాజ్ఞవల్క్యుఁడు పరమర్షి యైన వ్యాసభగవానుఁడు నీశ్వరు నారాధించి కామితార్థము లందిరి. ఇంద్రునిచే నవమానితు లైనవాలఖిల్యులు శివు

నారాధించి యింద్రశత్రు వగుసుపర్ణునిజన్మమునకు హేతువు లైరి. ఒకప్పుడు శివునికోపమున లోకములందలి జలమెల్ల నింకిపోవ దేవతలు సప్తకపాలక్రతువుచే నీశ్వరునే యారాధించి మరల జలముల గడించిరి. పరమేశ్వరు నారాధించియే వికర్ణుఁడనువాఁడు పరమసిద్ధి గడించెను. శాకల్యమహర్షి తొమ్మిదివేలేండ్లు మనోయజ్ఞముచే మహేశ్వరు నారాధించి మహనీయత గాంచెను. సావర్ణి మనువు శంకరు నారాధించియే సర్వకామ్యముల నంది పోయినయింద్రత్వమును మరలఁ బొందెను. నారదుఁ డీశ్వరు నర్చించియే దివ్యర్షియై తేజరిల్లెను. నే నింతవాఁడ నగుట కామహేశ్వరకృపయే కారణము." అని పలికి శ్రీకృష్ణుని కెనిమిదిదినము లెనిమిదిక్షణములవలెఁ గడచున ట్లీశ్వరమాహాత్మ్యమునుగూర్చి తెలిపెను.

శ్రీకృష్ణుఁడుపమన్యునికి శిష్యుఁడై యాతనివలన యథావిధిగాఁ దపోదీక్షితుఁడై దండము ధరించి, ముండియై, కుశచీరధరుఁడై యొకనెల పండ్లు తినియు, మఱియొకనెల నీరు త్రాగియు, క్రమముగా గాలిని మాత్రమే పీల్చుచు నూర్ధ్వబాహుడై మహాతపము చేసి శివుని ప్రత్యక్షము చేసికొని,

"నమోస్తు తే శాశ్వతపుణ్యయోనీ
బ్రహ్మాధిపాం త్వామృషయో వదంతి
త్వమేవ నారాయణ శబ్దసంజ్ఞం
నరం చ సత్యం ప్రవదంతి సంతః"

అని పెక్కువిధముల స్తుతించి పార్వతీపరమేశ్వరులచేఁ బెక్కువరము లంది నెగడొందెను.

ఉపమన్యు వది కాంచి

"నాస్తి శర్వసమో దేవో నాస్తి శర్వసమో గతిః
నాస్తి శర్వసమం దానం నాస్తిశర్వసమో రణే"."

అని శివభక్తియుక్తుఁడై తాండవమాడెను.

పిదప శ్రీకృష్ణుఁడుపమన్యునివలన తండిమహర్షి చరిత్ర మెటింగి సెలవు గైకొని పోయి యాప్తులకు నందెను. *

---

* ఉపమన్యుఁడొనర్చిన "అర్ధనారీశ్వరస్తోత్రము."

శ్లో. అంభోధరశ్యామలకుంతలాయై
తటిత్ప్రభా తామ్రజటాధరాయ,
నిరీశ్వరాయై నిఖలేశ్వరాయ
నమశ్శివాయై చ నమశ్శివాయ. ౧

ప్రదీప్తరత్నోజ్జ్వలకుండలాయై
స్ఫురన్మహాపన్నగభూషణాయ
శివప్రియాయై చ శివాప్రియాయ
నమశ్శివాయై చ నమశ్శివాయ. ౨

మందారమాలా కలితాలకాయై
కపాలమాలాంకిత కంధరాయ
దివ్యాంబరాయై చ దిగంబరాయ
నమశ్శివాయై చ నమశ్శివాయ. ౩

కస్తూరికాకుంకుమలేపనాయై
శ్మశానభస్మాంగవిలేపనాయ
కృతస్మరాయై వికృతస్మరాయ
నమశ్శివాయై చ నమశ్శివాయ. ౪

పాదారవిందార్పితహంసకాయై
పాదాబ్జరాజత్ఫణినూపురాయ
కళామయాయై వికలామయాయ
నమశ్శివాయై చ నమశ్శివాయ. ౫

ప్రపంచసృష్ట్యున్ముఖ లాస్యకాయై
సమస్తసంహారకతాండవాయ
సమేక్షణాయై విషమేక్షణాయ,
నమశ్శివాయై చ నమశ్శివాయ. ౬

ప్రఫుల్లనీలోత్పలలోచనాయై
వికాసపంకేరుహలోచనాయ
జగజ్జనన్యై జగదేకపిత్రే
నమశ్శివాయై చ నమశ్శివాయ. ౭

అంతర్బహిశ్చోర్ధ్వమధశ్చమధ్యే
పురశ్చ పశ్చాచ్చ విదిక్షుదిక్షు
సర్వంగతాయై సకలం గతాయ
నమశ్శివాయై చ నమశ్శివాయ. ౮

ఉపమన్యుకృతం స్తోత్రం అర్ధనారీశ్వరాహ్వయం,
యఃపఠేచ్ఛృణుయాద్వాపి శివలోకే మహీయతే.

బుభు మహర్షి

జ న న ము

వృగశృంగుఁ డని పేరుగాంచిన వత్సుఁ డను మహర్షి చేసినతపమునకు మెచ్చి విష్ణుమూర్తి ప్రత్యక్షమై యాతనికి వరము లొసంగుచు నాతఁడు బుభు మను పేరఁ గడపటిజన్మముఁ గాంచి తత్త్వజ్ఞానియై యిఁక జన్మముఁ గాంచక మోక్షమందు నని వాక్రుచ్చి యదృశ్యుఁడయ్యెను. వత్సుఁడు బ్రహ్మచర్యమున మహర్షులను, యజ్ఞముచే దేవతలను, సంతానముచేఁ బితృదేవతలను, తపస్సుచే భగవంతుని సంతోషపెట్టి చిరకాలము మహాయోగియై

జీవించి తుదకు యోగమార్గమున శరీరమును త్యజించి బ్రహ్మపదమును గాంచెను. ఆతరువాత నాతఁడు ప్రళయ కాలపర్యంత మటు పరమసుఖమున నుండి యనంతరము శ్వేతవరాహకల్పమున బ్రహ్మమానసపుత్రుఁడై పుట్టి ఋభువను పేరు గాంచెను.

జ్ఞానము

ఋభువునకు బాల్యమునుండియు బ్రహ్మజ్ఞాన సంపద వెల్లివిరిసెను. ఆతనిపూర్వజన్మసుకృత మట్టి దగుట నాతఁడు బ్రహ్మచర్యమును జేయుచు బ్రహ్మవిజ్ఞానము నార్జించి పరమపవిత్రుఁడై యుండెను. భగవంతుఁడు వరాహావతార మెత్తినప్పు డాతనిశిష్యుఁడై ఋభుఁడు :

"ఏకవ్యాపకమై సమస్తగతమై హేవాకమై శ్రీకరం
బై కల్యాణవిహారమై నిబిడమాయాతీతమై నిర్గుణం
బై కైవల్యవిహారమై జనన నాశాతీతమై యుత్తమ
శ్లోకంబై పరమార్థతత్త్వము నటించున్ నిత్యశుద్ధస్థితిన్.

అనియు, బ్రహ్మాదిభేదరూపములు పరమాత్మునికంటె వేఱు కావనియు, ఏకపదార్థమునకు అనేకరూపభేదములు బాహ్యాభ్యంతరప్రవృత్తులవలననే కలుగునుకాని పరమాత్మునికి భేదము లే దని తెలిసికొని దృఢనిశ్చ యుఁడై దివ్యానందము నందుచుండెను.

నిదాఘుఁడు శిష్యుఁ డగుట

ఇట్లు ఋభువు తత్త్వ మెఱిఁగి బ్రహ్మనిష్ఠాగరిష్ఠుఁడై బహువర్షములు మహాతపస్సు చేయుచు నుండ

పులస్త్యమహర్షిపుత్రుఁడును బ్రహ్మచర్యవ్రతపాలకుఁడు, బహుశ్రద్ధాభయభక్తివినయవిధేయతలకు నిలయుఁడు నగు నిదాఘుఁడనువాఁడు ఉత్తమ మగుబ్రహ్మజిజ్ఞాస కలిగి తగినగురువు నరసికొనుచు ఋభుమహర్షికడకు విచ్చేసెను.

ఉత్తముఁ డగుగురువును బడయుటకొఱ కుత్తముఁ డగుశిష్యుఁ డెంత యాతురపడునోయట్లే యుత్తముఁ డగు శిష్యునిఁబడయుటకుత్తముఁ డగుగురువు నంత యాతురత నందుచుండును. అతివిపులసామ్రాజ్యమును నిజశక్తిచే సంపాదించి సుస్థిరము గావించి దానిని వినయ వివేకవంతుఁ డగునిజపుత్రునిచేతిలోఁ బెట్టి తాను విశ్రాంతి గైకొనఁ దలఁచుచక్రవర్తివలె, తనతపశ్శక్తిని ధారవోసి సంపాదించిన జ్ఞానఫలమును దా ననుభవించి తనయంతటి వాఁ డగుశిష్యుని కద్దాని నొసంగి జ్ఞానజ్యోతి నిత్యోజ్జ్వలముగ నిలిపియుంచుటకే నిజమైనగురు వెదురుచూచు చుండును. కావున, సర్వవిధములఁ దనశిష్యుఁ డగుటకుఁ దగియున్ననిదాఘునిరాకఁ గాంచిన ఋభువు, ఆనంద మున కంతు లేకుండెను. అట్లే, ఇన్నాళ్లకుఁ దనకుఁ దగిన గురువు లభించినాఁ డని పులస్త్యబ్రహ్మపుత్రుఁడును బ్రహ్మానంద మందెను. అడిగినదే తడవుగా గురువు శిష్యుని స్వీకరించెను. అంగీకరించినదే తడవుగా శిష్యుఁడు గురువునకు సేవకుఁ డయ్యెను.

విజ్ఞానబోధ

కాలక్రమమున ఋభువు నిదాఘునకు సర్వశాస్త్ర విజ్ఞానమును బోధించి యొక్కయద్వైతమును మాత్రము

బోధింపక మాని పోయి గృహస్థాశ్రమమును స్వీకరించి గార్హస్థ్యధర్మములను జక్కగ నిర్వర్తింపు చుండు మని పంపివేసెను. శిష్యుడగునిదాఘుడు గురునానతి గైకొని యేగి వివాహమాడి యాలినిగూడి దేవికానదీతీరమున గల వీరనగర మనుపేరి పట్టణముఁ జేరియున్న యొకవన మును జేరి యందు గృహస్థాశ్రమమును నిర్వర్తింపఁ దొడఁగెను. పంచయజ్ఞములను జేయుచు, జపతపము లేమఱక, అతిథిసేవ యభ్యాగతసేవ మనోవాక్కాయకర్మ లచే నొనరించుచు, గురువును స్మరించుచు, భగవంతుని భావించుచు నిదాఘుఁడు ధర్మపత్నితోఁ గాపురము చేయు చుండ వేయిసంవత్సరములు గడచెను.

ఇట్లుండ నొకనాఁడు శిష్యుని కర్ద్వితవాసనఁ దెలుపఁ దలఁపు గలిగి ఋభుమహర్షి శిష్యుడగు నిదాఘు నింటిముంగలకు వచ్చి నిలిచియుండెను. వేయిసంవత్సరము లగుటచే నిదాఘుఁడు తనగురువని గుర్తుపట్టలేక యెవ్వఁడో యతిథి యనుకొని పిలిచి లోనికిఁ గొనిపోయి, అర్ఘ్యపా ద్యాదు లిచ్చి పూజించెను. ఋభువు తాను జెప్ప లేదు. నిదాఘుఁడు గ్రహింప లేదు. కాని, పరిపాటిప్రకారము అతిథిని లేచివచ్చి పక్వాహారమును భుజించి బడలికలు పాయు మని నిదాఘుఁడు ప్రార్థించెను. తన కన్నముపై హితవు లే దని తెల్పి యిఁక జేయించినపదార్థము లే వని ఋభువు నిదాఘు నడిగెను. ఆతఁ డాయితము చేయిం చినపిండివంటలపే ళ్ళల్లఁ దెలిపెను. కాని,యవి యేవియుఁ దనకు రుచింప వనియు షడ్రసోపేతమన్వితా మగుమృష్టాన్న

భోజనముఁ దనకుఁ బెట్టింపు మనియు నాయతిథి గృహస్థునిఁ గోరెను. ఆతఁ డట్లే యని భార్యకుఁ జెప్పఁగా నామె యతిథికి భర్తకు షడ్రసోపేత మగుభోజనము వండి వడ్డించెను. వాని నన్నిటిని దృప్తికరముగఁ దిని కూర్చుండియున్న ఋభువును నిదాఘుఁడు "మహాత్మా! బడలిక తీఱినదికదా! శాకపాకములు రుచించినవా? ఎటనుండి యెటకుఁ బోవుచు నిట కేతెంచినారు? తమ దేయూరు? నాపుధేయ మేమి?" అని ప్రశ్నించెను. దానికి ఋభు విట్లు బదులుచెప్పెను. "అయ్యా! ఆఁకలి వేయువాఁ డన్నము తిన్నఁ దృప్తి చేకూరును. అస లాఁకలియే యెఱుఁగని నన్నీప్రశ్నలతో ముంపఁ బనియేమి? భూమిపైఁ బుట్టినధాతువులను దేహమున నున్న జలమును జఠరాగ్ని కాల్చును. ఆఁకలి, దాహము, దేహధర్మములు. ఇదివఱలో కాని యిపుడుకాని నా కా దేహవికారములు లేనే లేవు. కావున, నేను నిత్యత్పుఁడను. సుఖము, తృప్తి, యివి మనోధర్మములు. మనోవికారములు గలవారి నీప్రశ్న లడుగుము పరమాత్మునకు మనోధర్మము లంటవు తత్త్వజ్ఞుఁ డాకాశమువలె నెల్లప్పుడు నెందును నుండును. నేను వచ్చువాఁడను ఉండువాఁడను గాను. నీవు తప్ప నితరులు తత్ త్వం (అది నీవే) అను వచనమునకుఁ దగరు. నేను తప్ప నితరులు సోహమ్ (వాఁడే నేను) అనుటకుఁ దగరు. అన్నమునందుఁ గల మృష్టామృష్టభేదము నీ వలన వెఱుఁగఁగోరి నిన్నుఁ బ్రశ్నించితిని. మృష్టాన్న మమృష్టము, అమృష్టాన్నము మృష్టమునై దేహమునకు బాధ, బాధ లేకుండుట కల్పిం

చును. అంతే కాని అన్నమెన్నఁడును రుచి కాదు మట్టి గోడలు మెత్తినచో గట్టిపడురీతిని పంచభూతములతోఁ గూడినదేహము పంచభూతములనలనఁ బుట్టినపదార్థము లచేఁ బోషింపఁబడి బలము కలిగినదగును. ఏది రుచికరము, ఏది అరుచికరము అనువ్యర్థవాదములు మాని ముక్తి మార్గము నరసి చిత్తముఁ బరతత్త్వమునఁ దగిల్చి యిహ లోకవిధుల నింక విడిచిపెట్టుము."

నిదాఘుఁ డంత నాతనికి నమస్కారముచేసి మనస్సు ప్రసన్నమైన దని పలికి కృతజ్ఞతాపూర్వకముగా నాతనిపే రడిగెను. ఆతఁ "డోయీ! నేను నీగురుఁడను. ఋభువును. నీ కీరహస్యముఁ దెలిపి వివేకముఁ గలిగింప వచ్చితిని. వచ్చినపని యైనది. పోయివచ్చెదను. నీ వింకఁ బ్రపంచమంతయుఁ బరమేశ్వరాధీనముఁ జేసి సుస్థిరగతి విలసిల్లు" మని పలికి వెడలిపోయెను.

పునర్దర్శనము

మరల వేయి దివ్యసంవత్సరములు కడచినపిదప ఋభువు నిదాఘుఁ డున్ననగరమునకు విచ్చేసి నగరసమీపమున నుండెను. ఆపుర మేలురాజు సైన్యము వెంబడి నుండ నేనుఁగు నెక్కి రాజప్రాసాదమునకుఁ బోవుచుండెను. ఆసందడివలన జనుల రాకపోకలకుఁ బ్రతిబంధకమేర్పడెను. నిదాఘుఁడు సమీపమునఁ గలయడవి కేఁగి పండ్లు, సమిధలు, కుశలు మున్నగునవి తానే మోసికొని వచ్చుచుండఁగా రాజాగమనమువలని ప్రతిబంధమునం

బోలేక ఆనగరబాహ్యప్రదేశమున నొకచోఁ గూర్చుండెను. ఈతనిని జూచి ఋభువు సమీపమునకు వచ్చి "ఒంటరివై యిచటఁ గూర్చుంటి వేమి?" యని యడిగెను. చూచి చిరకాల మగుట నిదాఘుఁ డాతని నానవాలు పట్టలేక "అయ్యా! ఈబరువు మోసికొని యింటి కేఁగఁజుండఁగా నీరాజుబలగము తెరువున కడ్డు వచ్చుటచే నిచటఁ జదికిలఁ బడితి" నని చెప్పెను. "వీరిలో రా జెవఁడు? ఆతనిబల మేది?" యని ఋభువు నిదాఘునిఁ బ్రశ్నించెను. "ఏనుఁగు మీఁద నున్నవాఁడు రాజు" అని నిదాఘుఁ డనెను. "ఏనుఁ గేఁ? రా జెవఁ"డని యాతఁడు మరలఁ బ్రశ్నించెను. "అయ్యా! మీఁద నున్నవాఁడు రాజు. క్రింద నున్న దేనుఁగు చూడఁగనే చంటిపిల్లవాఁ డైన నిది గ్రహింపఁగలఁడు నీ విట్లు ప్రశ్నించుచుంటి వే" మని నిదాఘుఁ డనెను. "క్రిం దేది? మీఁ దేది? నాకుఁ జెప్పు" మని ఋభువు మరలఁ బ్రశ్నించెను. అందులకుఁ గోపించి నిదాఘుఁడు ఋభునిమెడ వంచి వీపుపై నెక్కి నేను రాజువలె మీఁద నున్నాఁడను. నీ వేస్గువలెఁ గ్రింద నున్నా"వని నిరూపించెను. "నీ వెవరు? నే నెవఁడను? చెప్పు" మని ఋభు వడిగెను. తత్క్షణమే తత్త్వసోహం వాక్యములు రెండును నేకమైన యద్వైతవాసన నాతఁ డెటింగి వెంటనే క్రింది కుటికి సాష్టాంగపడి "మహాత్మా! నీవు నాగురుఁడ వగు ఋభుఁడవు గావుగదా? కానిచో నొరున కిట్టి యద్వైతవాసనాసంస్కారము కలుగునా. యను గ్రహించుంటి" నని పలికెను.

"ఓయీ! నేను ఋభుఁడనే. నీవు నాకుఁ జేసిన పూర్వసేవవలన నానందించి నీకు బ్రహ్మవిద్య తేటతెల్ల ముగ నుపదేశింప వచ్చితిని. నీ కేమైన సంశయము లున్నచో నడుగుము. తీర్చి పోవుదును. పోయిన నిఁక మరల రా" నని చెప్పెను. అప్పుడు శ్రద్ధాభయభక్తులతో "మహాత్మా! సంసారసాగరము ననాయాసముగా దాటిం చు నాత్మానాత్మవివేకమును నాకుఁ దెలిపి కరుణింపు" మని నిదాఘుఁడు ఋభువును బ్రార్థించెను. సకలార్థ విదుఁడు, సర్వవేదాంతసారజ్ఞుఁడు, సర్వపూజ్యుఁడు, మహా త్ముఁడు నగుఋభు విట్లు తెలిపెను; "వత్సా! సర్వవాక్య ములకు నవధిభూత మగుబ్రహ్మము, సర్వచింతావధి యగుగురువు, సర్వకారణకార్యములకు నాత్మ, కార్య కారణవర్జితుఁడు, సర్వసంకల్పరహితుఁడు, సర్వనాద మయుఁడగుశివుఁడు, సర్వమాయావర్జిత చిన్మాత్రస్వరూ పుఁడు, సర్వానందమయుఁడు, పరుఁడు, సర్వతేజఃప్రకా శాత్ముఁడు, నాదానందమయాత్మకుఁడు, సర్వానుభవ నిర్ముక్తుఁడు, సర్వధ్యానవివర్జితుఁడు,సర్వనాదకళాతీతుఁడు, అవ్యయుఁడు నగుఆత్మనే నేను. ఆత్మానాత్మవివేకాది భేదాభేదవివర్జితుఁడు, శాంతాశాంతాదిహీనాత్ముఁడు, నాదాంతర్జ్యోతిరాత్మకుఁడు, తత్త్వమస్యాదిమహావాక్యార్థ దూరుఁడు, బ్రహ్మాస్మి మున్నగువాక్యముల కతిదూరుఁడు, తచ్ఛబ్దవర్జ్యుఁడు, త్వంశబ్దహీనుఁడు, అసివాక్యాంత వర్జితుఁడు, ఉరాఉరవిహీనుఁడు, నాదాంతర్జ్యోతి యగు నాత్మను నేనే. ఆత్మ యనెడిశబ్దము లేనివాఁడు, ఆతని శబ్దార్థము లేనివాఁడు, సత్యజ్ఞానానందస్వరూపము ల్మే

వాఁడు నగుఆత్మయే సనాతనుఁడు. నిర్దేశింప శక్యము కానివాఁడు, వేదవాక్యములకైన నగమ్యుఁడు, బాహ్యాభ్యంతరములు లేనివాఁడు, ప్రపంచమంతయుఁ దనస్వరూపమైనవాఁడు నగుఆత్మను నేనే. నామరూపాదికము కాని, భోజ్యము భోగ్యము భుక్కు కాని, సదసద్స్థితి కాని తురాతురస్థితి కాని లేనియాత్మనే నేను. గురుశిష్యాది భేదరహితము, దేవలోకము సురాసురులు ననుభావము లేనిది, ధర్మాధర్మములు శుద్ధాశుద్ధములు లేనిది, కాలాకాలములు, నిశ్చయసంశయములు, మంత్రామంత్రములు, విద్యావిద్యలు లేనిది, ద్రష్టృదృశ్యము లనుప్రసంగము లేనిది అగునాత్మను నేను. దేహత్రయము కాని కాలత్రయము కాని లోకత్రయము కాని నాకు లేదు. నాకుఁ జిత్తము లేనందునఁ జింత లేదు. దేహము లేనందున జర లేదు. పాదములు లేనందున గమనము లేదు. హస్తములు లేనందునఁ గ్రియలు లేవు జర లేనందునఁ జావు లేదు బుద్ధి లేనందున సుఖాదికము లేదు. ధర్మము లేదు. శుచి లేదు. సత్యము లేదు. భయము లేదు. అశుచోచ్చారణము లేదు. గురుశిష్యాదికము లేదు. ఒకభావమే లేదు కాన రెండవభావ మంతకంటెను లేదు. సత్య మున్న దన్నఁ గొంచె మసత్య ముండవచ్చును. కనుక, సత్యమే లేదు. అసత్య మున్న దన్నను సత్య ముండును. కనుక, అసత్యత్వము లేదు. శుభాశుభములు, అశుభాశుభములును లేవు. భయము, అభయము, బంధము, మోక్షము ఇది అదియనెడివ్యవహారము, ఉండుట, లేకుండుట, కార్యము, కారణము, ద్వైతము, అద్వైతము, దృక్కు, దృశ్యము

అంతరము, బాహ్యము, పూర్ణత్వము, నీవు, నేను ఇది అది అనువ్యవహారము—ఇవి యెంతమాత్రము నాకు లేవు. అట్లే నీవును. జగత్తంతయు బ్రహ్మమాత్రమే నేనును బ్రహ్మస్వభావమాత్రుఁడను కేవలచిన్మాత్రస్వరూపుఁడ ననియెఱుంగుము.

ఈప్రపంచము లేనే లేదు. ఇది పుట్ట లేదు. పుట్టఁ బోదు. చిత్తమునే ప్రపంచ మందురు. అది యెన్నఁటికిని లేనే లేదు. ప్రపంచము లేదు. చిత్తము లేదు. అహంకారము లేదు. జీవుఁడు లేఁడు. మాయ లేదు. దేహము లేదు. భయము లేదు. కర్త, క్రియ శ్రవణము, మననము, సమాధి, ప్రమాత, ప్రమాణము మున్నగున వేమియును లేవు. అజ్ఞానము, అనుబంధము, అవివేకము, బంధత్రయము ఏమియును లేవు గంగ లేదు. గయ లేదు. సేతువు లేదు. భూతము లేదు. భూమి లేదు. నీరు లేదు నిప్పు లేదు గాలి లేదు ఆకాశము లేదు దేవతలు లేరు దిక్పాలకులు లేరు. వేదము లేదు. గురువు లేఁడు. దూరము లేదు. దగ్గఱ లేదు. తుది లేదు. మొదలు లేదు. అంతము లేదు. అద్వైతద్వైతసత్యములు, బంధమోక్షములు లేవు. జాతి లేదు గతి లేదు. వరము లేదు. లౌకికము లేదు. సర్వం బ్రహ్మ మనువ్యవహారము లేదు. బ్రహ్మ మనువ్యవహారము లేదు చిత్తనెడివ్యవహారము నేను చిత్తు ననెడిమాట, బ్రహ్మాస్మి యనుపలుకు, నిత్యశుద్ధుఁడ ననుట నేమియు లేవు. వాక్కుచే నేలవమో చెప్పఁబడునది, మనసుచే నేలవమాత్రమో యోచింపఁ

బడునది. బుద్ధిచే నేలవలేశమో నిశ్చయింపఁబడునది లేనే లేదు. చిత్తముచే నెఱుఁగఁబడునది లేదు. యోగి యోగా దికము లేదు. సర్వదా సర్వము లేవు. అహోరాత్రమాస సంవత్సరయుగకల్పాదికము లేదు. స్నానధ్యానజపాది కము లేదు భ్రాంతి, అభ్రాంతి, లేవు. వేదశాస్త్రపురాణ ములు, కార్యకారణములు, ఈశ్వరుఁడు, లోకము, భూతము, జనము, ఐక్యము మున్నగున వెల్ల మిథ్యాత్మక ములు వాక్కుచేఁ జెప్పఁబడునది, సంకల్పముచేఁ గల్పిత మైనది, మనస్సుచేఁ జింతింపఁబడునది, బుద్ధిచే నిశ్చయింపఁ బడునది అన్నియు మిథ్య శాస్త్రములవలనఁ దెలుపఁ బడునది. నేత్రములచేఁ జూడఁబడునది, చెవులచేఁ వినఁబడు నది, ఇంద్రియములచే గ్రహింపఁబడునది సమస్తమును మిథ్య. సర్వము సంకల్పసంభమమే. నాది నీది నాకు నీకు నాకై నీకై నాచే నీచే ననువ్యవహారాదిక మెల్ల మిథ్య. "విష్ణువు రక్షకుఁడు, బ్రహ్మ సృష్టికర్త, రుద్రుఁడు సంహారకుఁడు" ఇట్టిభాననావ్యవహార మంతయు మిథ్య. స్నానజపతపోహోమస్వాధ్యాయదేవపూజనము, మంత్ర తంత్రసత్సంగగుణ దోషవిజృంభణము, అంతఃకరణము, అవిద్య, అనేకకోటిబ్రహ్మాండము లనున వెల్ల మిథ్యలు." అని యెన్నోవిషయములు తెలిపెను.

అప్పుడు నిదాఘుఁ డానందమున "స్వామీ! మీ చెప్పినయరూపబ్రహ్మపదార్థమువలన నాకుఁ గలిగెడిమేలు లేదు ఎఱుఁగఁదగినధర్మాదికము లేని బ్రహ్మమును నే నెట్లెఱుంగఁగలను? ఎటిఁగినఁ గలుగుఫల మేమి?

మటియుఁ దాము సెలవిచ్చినట్లు నడచుకొన్నచో సర్వవర్ణా
శ్రమధర్మసంకరము కలుగుచున్నది. మీరు చెప్పినబ్రహ్మ
విజ్ఞానము గొప్పదే యగుఁగాక! అది యటుంచి నాకు
సంసారబంధమునుండి విముక్తిఁ గలిగించుజ్ఞానము నుప
దేశింపుఁ" డని ప్రార్థించెను. అపుడు ఋభుఁడు నవ్వి
"వత్సా! ఐన, వినుము. బ్రహ్మము సగుణ మనియు,
నిర్గుణ మనియు, నిష్ప్రతియోగిక మనియు మూఁడు
విధములు. అందు సగుణము మాయోపాధిసహితము,
తత్త్వమస్యాదివాక్యవాచ్యార్థమైనది, వర్జనీయస్వభా
వముగలదియు, జీవేశ్వరవిభాగముచే ద్వివిధమునగుటను,
జీవుఁడు త్రివిధవంతుఁడు ఈశ్వరుఁడు త్రివిధవంతుఁడు
గనుకను సగుణబ్రహ్మవిషయము దురవగాహము రెండవ
దగునిర్గుణబ్రహ్మము తత్త్వమస్యాదివాక్యలక్ష్యార్థ మగుట
ముముక్షువుల కుపాదేయము. మూఁడవ దగు నిష్ప్రతి
యోగికబ్రహ్మము నెఱుంగనిదే ముముక్షువునకు స్వగత
భేదము నశింపదు.

సంసారమోక్షసిద్ధికి నిర్గుణబ్రహ్మస్వరూపమును
జెప్పెదను. వినుము. ఆనిర్గుణబ్రహ్మము నీవే!

"త్వమేవ పరమాత్మాసి త్వమేవ పరమో గురుః
త్వమేవాకాశరూపోసి సాక్షిహీనోసి సర్వదా.
త్వమేవ సర్వభావోసి త్వం బ్రహ్మాసి న సంశయః
కాలహీనోసి కాలోసి సదా బ్రహ్మాసి చిద్ఘనః."

నీవే పరమాత్మవు. నీవే పరమగురుఁడవు. నీవే ఆకాశ స్వరూపుఁడవు. నీవే సాక్షిహీనుఁడవు. సర్వభావములును నీవే. నీవే బ్రహ్మము. సందేహము లేదు. కాలహీనుఁడవు, కాలరూపివి, చిద్ఘనుఁడవు నగునీవే బ్రహ్మస్వరూపుఁడవు.

నీవు సత్యము, సిద్ధుఁడవు, సనాతనుఁడవు, ముక్తుఁడవు, మోక్షస్వరూపుఁడవు, ఆనందరూప అమృతుఁడవు, దేవుఁడవు, శాంతుఁడవు, నిరామయుఁడవు, బ్రహ్మస్వరూపుఁడవు, పూర్ణుఁడవు, పరాత్పరుఁడవు

దేహము నే ననెడిసంకల్పమునే అంతఃకరణ మందురు. ఈ దేహము నే ననెడి సంకల్పమే మహాసంసార మనఁబడును. ఇదియే బంధము, దుఃఖము, నరకము, దేహము నే ననెడిబుద్ధియే అవిద్య, ద్వైతము, పరిచ్ఛిన్నము. ఇట్టి సంకల్పమే మహాపాపము. మనస్సే సమస్త ప్రపంచమును, మహాశత్రువు, మహాసంసారము. శబ్దస్పర్శ రూపరసగంధాదు లన్నియు మనస్సువలనఁ బుట్టినవి మనస్సే సర్వమును గల్పించును. మనసే పాలించును. మనసే స్మరించును. కనుక, మనస్సే సంసారకారణమైనది. మనస్సే సర్వమును సంస్మరించును, విస్మరించును. మనసు చేతనే సర్వము భావింపఁబడుచున్నది. లే దనఁబడుచున్నది. దూషణభూషణతిరస్కారములు సుఖదుఃఖములు నివి మనోకల్పితములు. సర్వమునకు నిదానమైన సూక్ష్మమైన

మనస్సు సత్యజ్ఞానానందస్వరూప మనుసముద్రమునందు మాయచే గల్పింపఁబడినది. నీ వజ్ఞానవిరోధి వగునిత్యబోధ స్వరూపుఁడవు. సూర్యోదయముతోఁ జీకటి నశించునట్లు జ్ఞానోదయముచే నజ్ఞానము నశించును. నీవు సర్వవ్యాప కమై సత్యజ్ఞానానందమఖ్యలక్షణ మైన నిస్సంశయమైన అద్వితీయబ్రహ్మవు. సత్యజ్ఞానానందలక్షణ మైననిర్గుణబ్ర హ్మము ముక్తినిమిత్త మెఱుఁగఁదగును. తదన్యము అల క్షణవంతము కాదని చెప్పఁబడుట మఱువవలదు.

ఓయీ! నిదాఘా! జాగ్రదాదివిలక్షణమై తురీయ బ్రహ్మరూప మగునేజ్ఞానము నెఱిఁగి సంసారమునుండి తరింతువో అజ్ఞానమును మరలఁ జెప్పెద. వినుము. సాలె పురుగు నూలుపోగుల నెట్లు సృజించి నాశనము చేయునో అట్లే జీవుఁడు జాగ్రత్స్వప్నములనుగూర్చి పోవుచుఁ దిరిగి వచ్చుచున్నాఁడు. జీవుఁడు నేత్రమం దున్నపుడు జాగ్ర దవస్థ యనియు, కంఠమం దున్నపుడు స్వప్నావస్థ యనియు,హృదయమం దున్నప్పుడు సుషుప్తి యనియు. శిరమున నున్నపుడు తురీయ మనియు గ్రహింపవలెను.

యతో వాచో నిర్వర్తంతే అప్రాప్యమనసా సహ
ఆనందమేతజ్జీవస్య యజ్జ్ఞాత్వా ముచ్యతే బుధః
సర్వవ్యాపిన మాత్మానం క్షీరే సర్పిరివార్పితం
ఆత్మవిద్యాతపోమూలం తద్బ్రహ్మోపనిషత్పదమ్.

వినిర్గుణబ్రహ్మస్వరూపమునుండి వచస్సు మనస్సుతోఁ గూడ బ్రహ్మము నందక వే అగుచున్నదో మటి యే యానందము నెటిఁగి పండితుఁడు బంధవిముక్తుఁడగు చున్నాఁడో ఆయానందమే జీవునిది. పాలయందలి నేయి వలె దేహమునఁ గల సర్వవ్యాపి యైనయాత్మను ఆత్మ విద్యకును తపమునకును మూలమైన ఉపనిషత్థానభూత మైనబ్రహ్మమునుగా నెఱుంగుము."

నిదాఘుఁడు మరలఁ బ్రశ్నించుట

ఇది విని నిదాఘుఁడు "దేవా! 'యతోవాచో నివర్తంతే' అన్నశ్రుతివలన నానందము బ్రహ్మమునకుఁ జెప్పఁబడెను. ఇపుడు జీవునకుఁ జెప్పితిరి. ఆనందమయ సంజ్ఞ గలజీవునకు శ్రుతియం దానందము చెప్పఁబడినను, ఆయానందమయము హేయగుణక మగుటవలన నది జీవు నిది కాదు. అందలి యవాఙ్మనసగమ్యత జీవునకుఁ గాదు. ఆశ్రుతియందలి యానందమునకు వేద్యత్వము చెప్పఁబడి నది. అది బ్రహ్మమునకుఁ జెప్పుట యుక్తము కాదు గదా?" అని ప్రశ్నించెను. ఋభువు చిఱునవ్వు నవ్వి యిట్లు పలికెను. "ఓయీ! ఏకారణమున మోహాతీత దశయందు జీవుఁడు బ్రహ్మత్వమును పొందునో ఆకారణ మున అవాఙ్మనసగోచర మగుబ్రహ్మము జీవశబ్దముచే చెప్పఁబడినది. కనుక, పంచకోశవికారి యగుజీవునకు స్వయంశబ్దార్థభూతమై ఆత్మస్థానీయ మగునానందము

వేద్యము, ఈపంచకోశములే జాగ్రదాదు లగుమూఁ డవస్థలు. జాగ్రత్స్వప్నసుషుప్తులు, తదన్యము జ్ఞానా నందమయస్వరూపము తురీయము. పై మూఁడవస్థలకు విశ్వుఁడు, తైజసుఁడు, ప్రాజ్ఞుఁడు ననువారు వరుసగా అభి మానులు. తదన్యుఁడు ప్రభు వైనకూటస్థుఁడు. విశ్వుఁడు బహిఃప్రజ్ఞ గలవాఁడు; తైజసుఁ డంతఃప్రజ్ఞ గలవాఁడు. ప్రాజ్ఞుఁడు ఘనప్రజ్ఞ గలవాఁడు. ఒకేజీవుఁ డిట్లు త్రివిధ ముగ నున్నాఁడు. విశ్వుఁడు కుడికంటిచివర, తైజసుఁడు మనస్సున, ప్రాజ్ఞుఁడు హృదయాకాశమున నొకేజీవుఁడు త్రివిధముగ నున్నాఁడు. విశ్వుఁడు స్థూలప్రపంచమును, తైజసుఁడు సూక్ష్మప్రపంచమును; ప్రాజ్ఞుఁ డానందమును ననుభవించును. స్థూలప్రపంచము విశ్వుని, సూక్ష్మప్రపం చము తైజసుని, ఆనందము ప్రాజ్ఞుని తృప్తిపఱుచును. కూటసుఁడు జీవునిమూలమున కర్మఫలభోగానుభవము నందుచున్నట్లు చెప్పఁబడినను అవి వాని నంటవు. కూటస్థుఁ డగుపురుషుఁడు విశ్వతైజసప్రాజ్ఞులకుఁ గారణము. సూర్యుఁడు జలమునఁ బ్రతిబింబించి యనేకవిధములఁ దోచినట్లు ప్రాణుఁ డనుపురుషుఁడు చైతన్యాత్మకజీవులను సర్వప్రపంచమును బ్రత్యేకించి పుట్టించుచున్నాఁడు. విశ్వ తైజసులు స్వప్ననిద్రలు కలవారు. ప్రాజ్ఞుఁడు స్వప్నము లేనినిద్రతోఁ గూడినవాఁడు. సత్యవస్తువు నన్యవిధమునఁ గాంచుట స్వప్నము. తత్త్వము నెఱుంగకపోవుట నిద్ర. ఆరెండిటి క్షీణతయే తురీయము. అనాది యగుమాయచే

నిద్రించి యుండుజీవుఁడు జాగ్రత్స్థితిం జెందినపుడు పుట్టుక లేనిద్వైతశూన్య మైనస్వప్నము కాని నిద్ర కాని తురీయ స్వరూపము నెఱుంగును. తురీయాత్మజ్ఞానోదయ మైనను దేహేంద్రియాదిప్రపంచ మున్నదా యన్న నది మాయా స్వరూపము. పరమార్థ మరయ నద్వైత మే కాని ద్వైతము లేదు."

నిదాఘుఁడు "దేవా! బ్రహ్మము ద్వివిధ మని మీరు పేర్కొనిరికదా! అట్టిపుఁ కద్వైతశబ్ద మిపు డెట్లు సమ్మతమైనది?" అని ప్రశ్నించెను. అంత ఋభుమహర్షి 'వత్సా! ద్వైతప్రపంచశూన్యమై పూర్ణచిద్ఘన మైననిర్గుణ బ్రహ్మమం దేకారణమున నద్వైతసంసిద్ధి కలుగుచు తది తరమునందు కలుగదో ఆకారణమువలన సరూపారూపము లచే బ్రహ్మము ద్వివిధ మని వాదించునాకే అద్వైత వాదిత్వ మర్హ్యము కాని అరూపాద్వైతవాదికి అద్వైత వాదిత్వమున కర్హ్యత లేదు. ద్వైతాద్వైతమిశ్రమముల కతీతమై వ్యవహారాదుల కగోచర మైనయరూపబ్రహ్మమం దద్వైతవాదము కలుగదు.

ఓయీ! జాగ్రదవస్థయం దుండుస్థూలదేహము నన్నమయకోశముగను, స్వప్నావస్థయం దుండుసూత్మ్ర దేహము ప్రాణమనోవిజ్ఞానమయకోశముగనుగ్రహింపుము. సుషుప్త్యవస్థయం దుండుకారణదేహమును ఆనందమయ కోశముగను, తురీయమం దశరీర మైనకోశవర్జితమును

కూటస్థునిగను నెఱుంగుము. ఆకూటస్థుఁడే మాయచే మోహితాత్ముఁడై చిదాభాసరూపమున దేహమునం దుండి సర్వకర్మలు చేయుచున్నాఁడు; స్త్రీఅన్నపానాది విచిత్రభోగములచే జాగ్రదవస్థయందుఁ దృప్తిపడుచు న్నాఁడు. జీవుఁడు మాయచేఁ గల్పిత మగుసంసారరూప స్వప్నావస్థయందు సుఖదుఃఖభోక్త యగుచున్నాఁడు. సుషుప్తివేళ నింద్రియము లెల్ల లయింప నజ్ఞానాంధకార తిరస్కృతుఁడై సుఖరూపము నందుచున్నాఁడు. ఆజీవుఁడే పూర్వజన్మకర్మసంబంధమువలన సుషుప్తినుండి జాగ్రదవస్థ నందుచున్నాఁడు. శరీరత్రయమున క్రీడించుజీవునివలనఁ జిత్రాతిచిత్రకృత్యములు చేయఁబడుచున్నవి. ఏచిదాత్మ యందు శరీరత్రయము లయమందునో, ఏది సర్వవేదాంత రహస్యతత్త్వమో, ఏది పరిపూర్ణచైతన్యరూపమున చిదా భాసునినిజస్వరూపమో అది సర్వాధారానందాఖండ బోధస్వరూపము. ఈచిదాత్మవలననే ప్రాణమనస్సర్వేంద్రి యములు పంచభూతములు పుట్టుచున్నవి. ఏచిదాత్మ పరబ్రహ్మస్వరూపమో సూక్ష్మాతిసూక్ష్మమో నిత్యమో అదే నీవు. నీవే అది. జాగ్రత్స్వప్నసుషుప్త్యాదిప్రపంచము నేచిద్రూపము ప్రకాశింపఁజేయుచున్నదో ఆబ్రహ్మము నే నని యెఱిఁగిన సర్వసంబంధములు నశించును.

మూఁడు శరీరములందలి భోజ్యభోక్తభోగాదు లన్నిటికిని విలక్షణుఁడను, సాక్షిని, చిన్మాత్రుఁడను, సదా శివుఁడను నేనే. నాయందే సర్వము పుట్టి యంటి నశించు

చున్నది. నేనణువుకంటె నణువును. మహత్తును, విశ్వరూపిని. పురాణపురుషుఁడను. పరమేశ్వరుఁడను. హిరణ్మయుఁడను. శివరూపిని. నేను పాణిపాదములు కలవాఁడను గాను, అచింత్యశక్తుఁడను. కన్నులు లేక చూచెదను. చెవులు లేక విందును. తెలిసికొంచును. నేను నిస్సంగుఁడను. చిద్రూపుఁడను. నేనే వేదవేదాంతవేద్యుఁడను. వేదవేత్తను. వేదకర్తను. నాకుఁ బుణ్యపాపములు లేవు. నాశము లేదు. జన్మము లేదు దేహబుద్ధి లేదు. పృథివ్యాపస్తేజోవాయురాకాశములు నాకు లేవు.

ఇట్లు జీవుఁడు పంచకోశాత్మకగుహయందు శయనించిన నిష్కళాద్వయపరమార్థస్వరూపము నెటింగి;

"అఖండమాద్యంతవిహీనమేకం
తేజోమయానందఘనస్వరూపం
సమస్తసాక్షిం సదసద్వివీనం
ప్రయాతి శుద్ధం పరమాత్మతత్త్వమ్."

అఖండమై, యాద్యంతములు లేని, అద్వితీయమైన, తేజోమయానందఘనస్వరూపమైన, సకలసాక్షియైన సత్యాసత్యవ్యవహారము లేని స్వరూపము కలిగిన శుద్ధపరమాత్మతత్త్వమును పొందుచున్నాఁడు."

ఇట్లు బుభుమహర్షి చేసిన నిర్మలబోధమును విని నిదాఘుఁడు సంశయరహితుఁడై బ్రహ్మజ్ఞుఁడై వెలింగెను.

కాత్యాయనమహర్షి

వంశము

కాత్యాయనమహర్షికి మూఁడువిధము లగు వం
శోత్పత్తి కాననగుచున్నది. కాత్యాయనుఁడు విశ్వామిత్ర
వంశజుఁ డనున దొకటి; గోభిలపుత్త్రుఁ డనున దింకొకటి.
కతవంశమునఁ బుట్టినసోపుదత్తుఁ డను బ్రాహ్మణునకు
వసుదత్త యను భార్యయందుఁ గలిగినపుత్త్రుఁడు కాత్యా

యనుఁ డనియు నీతఁడే వరరుచి యనుపేరఁ బ్రఖ్యాతి గాంచె ననియు మూఁడవది.*

మంత్రద్రష్టగా ధర్మశాస్త్రప్రసష్టగా పాణినీయ వ్యాకరణవార్తికకర్తగాఁ గాత్యాయనమహర్షి పేరు ప్రఖ్యాతమై యున్నది. ఈమువ్వురను వేఱా లేక యొక్కరా యన్నది పరిశీలనార్హ్యము. స్కాందపురాణో త్తరఖండమున బుధకవచస్తోత్ర మహామంత్రమునకు ద్రష్ట కాత్యాయనమహర్షి యని కలదు; కాత్యాయన స్మృతి యందుఁ గాత్యాయనస్మృతి గోభిలప్రోక్త మని యున్నది; కాత్యాయన మహర్షి వాక్యకాఁడు డగువరరుచియే యని కథాసరిత్సాగరాదులయం దున్నది.

జ న న ము

తొల్లి పార్వతీపరమేశ్వరులను భయభక్తి యుక్తు లతోఁ బుష్పదంతుఁ డను మహనీయుఁడు పూజించు చుండెను. కాలక్రమమున నాతఁడు శివకింకరులలో నగ్రే సరుఁడై శివునికి మిగులఁ గూర్చువాఁడై యుండెను.

---

* "కతస్యగోత్రాపత్యం స చత్రివిధః।
1. విశ్వామిత్ర వంశ్యః
2. గోభిలపుత్త్రిః
3. కతవంశ్య సోమదత్త ద్విజపుత్త్రిః.
వసుదత్తా గర్భజః వరరుచినామ్నాఖ్యాతశ్చ...." సంస్కృత వాచస్పత్యము.

కాని, దురదృష్టవశమున నాతఁ డంబశాపము నంది భూలోకమున మర్త్యఁడై పుట్టవలసివచ్చెను. శివుఁ డాతని నాదరించి "వత్సా! విచారింపకుము. ఉత్తముల కోపాను గ్రహములు రెండును లోకహితంకరములే యగును. నీవు కాత్యాయనుఁడు వరరుచి యనునామములతో నొకయుత్తమ విప్రుని కాతనిధర్మపత్ని యం దుద్భవింపఁ గలవు. నీవు శాస్త్రకర్తవై లోకహితమును గూర్చినపిదప నాయంశమునకు శరీరము నొసఁగి నీశాపవిమోచనకై పంపఁగలను. అపుడు నీవు నన్నుఁ జేరఁగలవు. కావున విచారింపకు"మని యోదార్చి భూలోకమునఁ బవిత్ర బ్రాహ్మణవంశమునఁ బుట్టి ననుజ్ఞ నొసంగెను. పుష్పదం తుఁడు శివుని పాదపద్మములకు మ్రొక్కి "మహాదేవా! నీపాదభక్తితో నిలువఁగలిగిననాఁడు నే నెన్నిజన్మము లెత్తుటకైనను వెనుదీయను. దయచూడు" మని యంతర్ధాతుఁడయ్యెను.

ఆకాలమున భారతదేశమునఁ గౌశాంబి యను నొక మహానగర ముండెను. దానిని జేరి యొకపవిత్ర మగు బ్రాహ్మణాగ్రహార ముండెను. అందు కతుఁ డను వంశమువాఁడు సోమదత్తుఁ డనుమహాతపశ్శాలి యుం డెను. ఆతనికి 'అగ్నిశిఖుఁ' డను మఱియొక పేరు గలదు. ఆతఁడు ఋగ్యజుర్వేదములు సంపూర్ణముగా నేర్చి ఋజు వర్తనమున మిక్కిలి ప్రసిద్ధి నంది కౌశాంబీపుర మేలు

రాజు తన్ను దేవుఁడని భావించి సేవించుచుండ నెడతెగని శివభక్తుఁడై విలసిల్లుచుండెను. కాలక్రమమున నాతఁడు వసుదత్త యనుపేరు గల కన్యకారత్నమును భార్యగాఁ బరిగ్రహింపఁ వివాహమాడెను ఆపుణ్యదంపతులు పదు నాఱు సంవత్సరము లతిపవిత్ర మగుదాంపత్యజీవితమును గడపిరి. సత్పుత్రు నొకనిఁ బడయుటకై వారు నోచిన నోములు, చేసినవ్రతములు, కావించిన యుపవాసములు లెక్కకు మిక్కిలి యయ్యెను. ఇట్లుండ నంబశాపము, ఈశ్వరునోదార్పు గన్న పుష్పదంతుఁ డను శివకింకరుఁడు సోమదత్తుని జేరి వసుదత్తగర్భమును బ్రవేశించెను. శుక్ల పక్ష చంద్రునివలె నామెగర్భమునఁ బెరిగి నవమాసములు నిండినపిదపఁ బుష్పదంతుఁడు కుమారుఁడై జన్మించెను. ఆపుణ్యదంపతుల యానందమున కవధి లేకుండెను. సోమదత్తుఁ డాతనికి జాతకర్మాదు లొనరించి కాత్యాయనుఁ డనియు వరరుచి యసియుఁ బేరిడెను కతునివంశమువాఁడగుటచేఁ గాత్యాయనుఁ డని మంచితేజస్వి యగుటచే వరరుచి యనియు రెండుపేళ్లు నాతనిపట్ల నన్వర్థ నామధేయము లయ్యెను అప్పు డాకాశవాణి యానందాతిశయమున "వీఁడు శ్రుతధరుఁ డగును వర్షుని శిష్యుఁడై వ్యాకరణశాస్త్రమును వృద్ధిచేయును. కాత్యాయన వరరుచినామముల నపారఖ్యాతి నార్జించు"నని ఘోషించెను.

సోమదత్తుఁ డట్టిపుత్రుఁ డుద్భవించినందుల కమితానంద మందియుండెను. కాలక్రమమున బాలుని కైదవ

యేఁడు రాఁగానే సోమదత్తుఁడు మరణించెను. పాపము తనయుని యున్నతి కనులారఁ జూచు భాగ్య మాతనికి లేకపోయెను. అవివేకి యగు మానవుఁడు మృత్యుముఖ మున నివాసమున్నమాట మఱచి ధనములపైఁ దనయు లపైఁ దరుణులపై నడియాసలు పెట్టుకొని "మీఁదటి కిం తలాభము వచ్చును. ఏఁడాదిలో నాకొడు కింతవాఁ డగును. పదేండ్లలో నే నింతభాగ్యవంతుఁడ నగుదు" నని యేమేమో యాకాశసౌధములు నిర్మించుకొను చుండునంతలో నేరాత్రియో యిహలోకమును విడిచిన వాఁడగును.

చేయునది లేక చిన్నారిబిడ్డను బెంచుకొనుచు వసుదత్త భర్తృమరణదుఃఖమును దిగమ్రింగుకొని కాల ముఁ గడపుచుండెను. ఇంతలోఁ గాత్యాయనున కుపనయన కాల మేతెంచెను. కాని, వసుదత్త యాకాశవాణి చెప్పినవర్షుఁ డనుగురు వెవరో యెట నుండునో యెఱుఁ గక పుత్రుని కుపనయనము చేయ లేక యింటనే యుంచు కొనెను.

ఆకాలమున వేతస మనుపురమున నిద్ద ఱన్న దమ్ము లుండెడివారు. వారు మహావిద్వాంసులు. ఒకఁడు దేవస్వామి రెండవవాఁడు కరంభుఁడు. దేవ స్వామికి ఇంద్రదత్తుఁడు కరంభునకు వ్యాడి యనునిరువురు పుత్రు లుదయించిరి. తదనంతరము కరంభుఁడు కాలగతి

నందెను. ఆయెడఁబాటు సహింపలేక యన్నయగు దేవస్వామియు మహాప్రస్థాన మొనర్చి దేహత్యాగము చేసెను. వారిద్దఱిభార్యలు వెంటవే సహగమనము చేసిరి. ఆబాలు రిరువురు ననాథులై తమతండ్రులవిద్యావిశేషము లను విని తామును బండితులుగాఁ దలఁచి కుమారస్వామిని గూర్చి తపస్సు చేయమొదలిడిరి. కొన్నాళ్ళ కాతఁడు వారికిఁ బ్రత్యక్షమై పాటలీపుత్రమునఁ గలవర్షుఁ డను గురువువలన సకలవిద్యలు లభించు నని చెప్పి యంతర్హితుఁ డయ్యెను. ఆమాటలు విని యాబాలు రిరువురు బయలు దేరి పాటలీపుత్రముఁ జేరిరి అచట వారు వర్షుఁ డను సుపాధ్యాయునిఁగూర్చి వాకబుచేయఁ దొడఁగిరి. "వర్షో పాధ్యాయు లెచట నున్నారు? వర్షోపాధ్యాయు లెచట నున్నా?" రని వారు పౌరుల నడుగ నందుఁ గొందఱు "వర్షుఁ డనుమూర్ఖుఁ డొకఁడు మాయూర నున్నాఁడు కాని వర్షోపాధ్యాయుఁ డెవఁడు మాపీట లేఁ" డని పలికిరి. ఆబాలు రామాటలు విని "పోనిండు. మూర్ఖుఁడో జ్ఞానియో ఆతనియిల్లెక్కడ?" అని యడిగి వా రొక జీర్ణపర్ణశాలఁ జూప బాలు రందుఁ జొచ్చి వర్షునిభార్యను గాంచి "అమ్మా! వర్షోపాధ్యాయులయిల్లిదియేనా?" అని యాతురతతో నడిగిరి. ఔ నని యామె తెలుప నా బాలు రమితానంద మంది తమసంగతి చెప్పి వర్షునిగుఱించి పౌరులు మూర్ఖుఁ డని పలికినపలుకులకుఁ గారణ మేమని యడిగిరి. ఆమె యిట్లు చెప్పఁదొడంగెను.

"వత్సలారా! వినుఁడు. ధర్మాత్ముఁడై నందుఁ డనురాజు పరిపాలించుపాటలీపుత్ర మనుపురమును జేరిన దియ్యగహారము. ఇందుఁ దొల్లి శంకరస్వామి యనునొక బ్రాహ్మణోత్తముఁ డుండెను. ఆయన మామామగారు. ఁర్షుఁడు, ఉపవర్షుఁడు నని ఆయన కిరువురు కొడుకులు. తొలియూయన నాభర్త. ఉపవర్షుఁడు నామఱఁది. మఱఁది మహావిద్వాంసుఁడు. నాభర్త జడుఁడు. అది కర్మ మను కొని నే నాతనినే భగవంతునిగాఁ బూజించుచుంటిని. ఉపవర్షుఁడు వివాహమాడి మాదారిద్ర్యమునకు వగచి భార్య కిష్టము లేకున్నను మాదంపతులను దనయింట నిడుకొని పండ్రెండేఁడులు పోషించెను. ఇట్లుండ నాతోడి కోడలు నన్నును నాభర్తను నెన్నోవిధములఁ బరాభవించెను. నేనొకనాఁడు పట్టలేక భర్తను నిందించి తరువాతఁ బశ్చాత్తప్తనై క్షమింపవేఁడుకొంటిని. నాభర్త దిగులుపడి నాతోఁ జెప్పక విద్యానిమిత్తము హిమగిరి కరిగి పరమ శివునిగుఱించి తపస్సు చేయఁదొడఁగెను. భర్తయెడఁ బాటునకుఁ బరమదుఃఖితురాల నగునన్ను మఱఁది యూఱడించి యాదరించుటచే నెట్లో కాలము గడపు చుండ నై దేండ్లకు నాభర్త తిరిగి వచ్చెను. తమ్ముఁడు, భార్యయు నాతనిం బూజించిరి. నేను సంతోషించితిని, అపుడు నాభర్త తనకు హిమగిరిపై గుహారస్వామి ప్రత్యక్షమై "శ్రుతధరుఁ డనుశిష్యరత్నము నీకడకు వచ్చును. ఆతనికి నీవు ఓంకారముతో వేదము చెప్ప

నారంభించినంతనే నీకు సకలవిద్యలు కరతలామలక మగు" నని చెప్పి యంతర్హితుఁడయ్యె నని తెలిపెను. ఆశిష్యు డింతవఱకు రాలేదు ఆతనిరాకఁ గోరి యాశిథిలగృహ మునఁ గాలక్షేపము చేయుచున్నాము. మీరు విద్యకై యాతనిఁ గని కొనివచ్చి యాతనితోఁ జదువవచ్చును."

ఆమాటలు విని యాబాలురు కుమారస్వామివరము పొల్లు రా దని ధైర్య మవలంబించి లోని కరిగి సమాధి వ్రతస్థితుఁ డగువర్షునిఁ గని నమస్కరించి నిశ్శబ్దముగ మరల బయటికి వచ్చి యాతనిభార్యతో "అమ్మా! మే మాతనిఁ గొనివత్తుము. సెలవొసఁగు" మని యామె యానఁ గాంచి బయలుదేఱిరి. వారు తిరుగనినేల లేదా యెను. ఎక్కడను శ్రుతధరుఁడు కనరాఁడాయెను. తుదకు వారు విసిగి వేసారి తిరుగుచు నొకరాత్రి కీర్తిశేషుఁ డగు సోమదత్తునింటికి వచ్చి యాతిథ్యమును గోరిరి. వసుదత్త వారి నాదరించి యన్నముపెట్టెను. వారు తిని యరుగు పైఁ బరుండిరి. ఇంతలో నెటనుండియో యొకపెద్దమద్దెల మ్రోఁత వినవచ్చెను. ఆధ్వని విని లోన వసుదత్త బిడ్డనితో "నాయనా! నందుఁ డనునటశేఖరుఁ డొకఁ డీవీట నీరాత్రి నాట్యమాడును. ఆతఁడు నీతండ్రికిఁ బ్రియమిత్రుఁడు. ఆతఁ డీయూరెపుడు వచ్చినను మనయింటికే వచ్చెడివాఁడు. కాని, ఈసారి మీతండ్రి లేకపోవుటచే రాలే" దని కన్నీరు మున్నీరుగా భర్తను గూర్చి యేడ్చెను. అపు డామె

కొడుకు "తల్లీ ! విచారింపకుము. నేను నందునినాట్యము చూడనేఁగెదను. ఱతఁ డాడిననాట్యము నెల్ల జేపుదయము నీకడ నేను 'తు' 'చ' తప్పక చూపఁగల" నని పలికెను. ఈసంభాషణమును వినుచున్న వ్యాడీంద్రదత్తులకు ఋత ధరుఁడు (=ఏకసంధాగ్రాహి) ఆతఁడే కానోపు నని తోఁచెను. వెంటనే వారు లోని కేఁగిరి. వ్యాడి బాలుఁ డగు కాత్యాయనునిఁ జూచి "పదైన నొకసారి విన్న నొప్పగింపఁగలవా ?" అని యడిగెను. "ఆఁ" యని యాతఁడు బదులుచెప్పెను. ఆతనితల్లి యాతఁడు బాల్యము నుండి ఏకసంధాగ్రాహిగనే యున్నాఁడని చెప్పెను. వ్యాడి యొక ప్రాతిశాఖ్యమును జదివి యొప్పగింపు మన బాలుఁ డగు కాత్యాయనుఁడు తడవుకొనకుండఁ దప్ప కుండ నొప్పగించెను. వ్యాడీంద్రదత్తులు మనోరథము తీర నున్న దని యానందించి కాత్యాయనుని గూడి యారాత్రి నాట్యమున కేఁగిరి నాట్యమైనంత మువ్వురును దిరిగి యింటికి వచ్చిరి. మఱునాఁడుదయమే కాత్యాయనుఁడు రాత్రి నాట్యవాద్యసంగీతముల సన్నిటిని 'తు' 'చ' తప్పకుండఁ దల్లియెదుటఁ బ్రదర్శించెను. రాత్రి నందుని నాట్యమునకు నీతని నాట్యమునకు నీషద్భేదము లేనికారణమున వ్యాడీంద్రదత్తు లమితానంద మంది తమసంగతి యంతయు నా తల్లికిఁ బిల్లవానికిఁ జెప్పి యామెవలన వారియావద్వృత్తాంతము విని యాతనిం దమతోఁ బంపు మని యామెఁ గోరిరి. ఆమె వల్లె యనెను వా రట నాఁగి మఱునాఁడు

కాత్యాయనునికి యథాశాస్త్రీయముగా నుపనయన సం
స్కార మొనరించి యాతని తల్లియనుమతిఁ గొని కాత్యా
యనునితో బయలుదేఱి పూవులలోఁ బెట్టినట్లాతనిఁ దీసి
కొని వర్షుని గృహమునకు వచ్చుచుండిరి. దూరమునుం
డియే వర్షుని భార్య యామువ్వురను గాంచి స్వాగతమిచ్చి
బ్రహ్మానందినియై వారి నాదరించెను. వ్యాడింద్రదత్తులు
కాత్యాయనుని దీసికొని వచ్చి గురుపత్నికి గురునకు
మ్రొక్కించి తాము మ్రొక్కిరి

పరమచిత్రముగా వర్షుఁడు తన కున్నజడిమ యం
తయు విడియఁగా వారల మువ్వురను జేరఁదీసి వారి
చరిత్ర లెఱిఁగి యానందమున నొకశుభముహూర్తమునఁ
దాను ప్రాతఃకృత్యముల నెల్ల నిర్వర్తించి దర్భాసనమునఁ
గూర్చుండి తామును సర్వము నిర్వర్తించినశిష్యుల నెట్ట
యెదుటఁ గుశాసనములఁ గూర్చుండఁబెట్టుకొని పక్క
భార్య మిక్కిలి కుతూహలమున నిలువ, తూర్పుగఁ దిరిగి
పవిత్రమును ధరించి గురువులను గుమారస్వామిని భజించి
తత్కరుణ శ్రుతిస్మృతిజ్ఞానము కలుగ "అగ్నిమీడే పురో
హితమ్" అను ఋక్కును సస్వరముగ సుస్వరమున నొక్క
సారి పఠించెను. వెంటనే కాత్యాయనుఁడు దానిని
గ్రహించి యొప్పగించెను తరువాత వ్యాడి యొప్పగిం
చెను. పిదప నింద్రదత్తుఁడు దానిని జదివెను. ఏకసంధా
గ్రాహి కాత్యాయనుఁడు, ద్విసంధా గ్రాహి వ్యాడి;

త్రిసంధాగ్రాహి యింద్రదత్తుఁడు నైరి. ఇట్లు రెండు గడి యలలో నిరువది సూక్తములు వారు పఠించిరి. ఈసంగతి విని వచ్చి చూచి యువవర్షుఁ డన్నకు సాష్టాంగ నమస్కా రము లొనరించెను. పిమ్మట వా రట్లొక సంవత్సరములో మూఁడువేదములు శాఖలతోఁ గూడ గ్రహించిరి.

ఆమహనీయులఖ్యాతి యెల్లెడల ఋణ ములో వ్యాపించెను. పాటలీపుత్ర మేలునందరా జానందమున వారిని జూడవచ్చి పాదచారియై సమీపించి మ్రొక్కి వర్షోపాధ్యాయునియు నేకసంధ,ద్విసంధ,త్రిసంధాగ్రాహు లగు శిష్యరత్నములయు ప్రజ్ఞా విభవమునకుఁ బరవశుఁడై తాను గావించిన పరీక్షలలో వారు సునాయాసముగ గెలువ వర్షు నేనుఁగంబారిపై నెక్కించి పల్లకి శిష్యులం గూర్చుండఁ బెట్టి తానును మంత్రులు పరివారము పాద చారులై దారిలో పౌరస్త్రీలు లాజ లక్షతలు వర్షునిపైని శిష్యులపైని జల్లుచుండఁగాఁ దనయాస్థానమునకు సగౌర ముగాఁ దీసికొనివచ్చెను. పిదప సర్వాలంకృతమైన యా యాస్థానమున నున్నతపీఠమున రాజు వర్షోపాధ్యాయుని గూర్చుండఁబెట్టి కవిగాయనగాయనీ స్తవనములు మిన్ను ముట్టుచుండఁ గనకాభిషేకము చేసెను. తదనంతరము రాజవీథి నొక శ్రేష్ఠరాజమందిరమును వర్షోపాధ్యాయుని కొసంగి యందు శిష్యులకుఁ బాఠము చెప్పుచు నుండ వలసినదనియు వారికి దినదినము నొకనిష్కము నుపాయ

నముగను సర్వసంభారములను బంపెద నని యేర్పాటు చేసి ఉపవర్షుని శిష్యుల నెల్లరను బహుభంగుల సమ్మానించి తాను వర్షోపాధ్యాయునిప్రియశిష్యుఁ డయ్యెను.

పిదప శుభవేళ వర్షుఁడు పూరిగుడిసె విడిచి రాజభవనమునఁ బ్రవేశించెను. బంధుమిత్రులు వచ్చి యాతనిం జేరిరి. వర్షునిభార్య తనకు మువ్వురుపుత్రు లని కాత్యాయనవ్యాడింద్రదత్తుల జూపుచుఁ వారిని గన్నతల్లికి మిన్నగాఁ గంటికి రెప్పవలెఁ గాపాడుచుండెను.

ఇట్లుండ నొకనాఁడు వర్షుఁ డింద్రకృతమగు శబ్ద శాస్త్రమును శిష్యులకుఁ జెప్ప నారంభించెను. ఒక్క నెలలో శిష్య లాశాస్త్ర మెల్ల నేర్చిరి పిదప గురుఁడు వారికి జ్యోతిషము నిరుక్తము సంపూర్ణముగా నేర్పెను. వారు నిగర్వులై యింద్ర, చంద్ర, కాశకృత్స్న, పిశలి, శాకటాయనాదు లగుపూర్వశబ్దశాస్త్రవేత్తలను సాంగోపాంగముగా విమర్శింపఁ దొడంగిరి. దేశవ్యాప్తముగ వర్షుని కీర్తిచంద్రికలు వ్యాపించుటవలనఁ బెక్కురువేలు శిష్యులు వచ్చి యర్థింప వా రెల్లరి కాదరమేదురత నాయాశాస్త్రములఁ జెప్పి శిష్యులచేఁ జెప్పించి వర్షోపాధ్యాయుఁ డపరిమిత ఖ్యాతి నందెను. ఆతనిధర్మపత్నియు శిష్యవాత్సల్యమున, బంధుప్రీతిని, పాతివ్రత్యమున, యోగ్యతాగుణమున నమస్కారపాత్రురా లయ్యెను.

కాత్యాయనుఁడు పాణిని నోడించుట

గాంధారదేశమందలి శలాతురగ్రామమున పాణినుఁ డనునొకసదాచారసంపన్నుఁ డగుబ్రాహ్మణుఁ డుండెను. ఆతనికి దాక్షి యనుధర్మపత్నియందు పాణిని యనునొక కొడుకు కలిగెను. ఆతనికి యుక్తకాలమున నుపనయన మొనరించి తండ్రి విద్యనిమిత్తము వర్షోపాధ్యాయునికడకుఁ బంపెను. పాణిని వచ్చి యితరశిష్యులతోఁ జదువమొద లిడెనుగాని, యాతని కొక్కయక్కరమైన రాదయ్యెను. చాలబుద్ధిమంతుఁడు, శ్రద్ధాభయభక్తియుతుఁడే. కాని, యాతనికి చదివినపాఠము చదివినట్లే యుండెను. ఈచెవి విన్న దాచెవిఁ బోవుచుండెను. తనజడత్వమున కాతఁడు మిక్కిలి దుఃఖపడఁజొచ్చెను. ఇట్టుండ నొకనాఁడు కాత్యాయనవ్యాడింద్రదత్తులు పాణిని పలికిన పలుకులందలి యపస్వరములకుఁ బకపక నవ్విరి. గురుఁడు వారిని మంద లించి పాణినిని మన్నించెను. పాణిని బెంగగొని యాత్మ హత్యా ప్రయత్నమున నుండ గురుహత్మ యాతనిని వారించి గురునివలెనే కుమారస్వామినిగూర్చి తపస్సు చేసి విద్యలు సంపాదింపు మని బోధించెను.

పాణిని యాతల్లిమాటలు పాటించి హిమాలయ మున కరిగి కుమారస్వామినిగుఱించి మహాతపము చేయఁ గాఁ జేయఁగా గుహుఁడు ప్రత్యక్షమై యాతనికిఁ బంచా క్షరీమంత్ర ముపదేశించి ప్రయాగయందలి యక్షయవటము

క్రింద భగవంతుఁ డగు శివుని భజించిన నాతఁడు సమస్త మొసంగఁగలఁడని చెప్పి యదృశ్యుఁ డయ్యెను. పాణిని యామాటలఁ బాటించి గయ కేఁగి యతుయవటముక్రిందఁ దప మాచరించు మునీంద్రులఁ జేరి వారియాజ్ఞ నంది తానును దప మాచరించుచు నుండెను. ఇట్లుండ నీతని దీక్షకుఁ దీవ్రతపశ్చర్యకు మెచ్చి శివుఁ డనుగ్రహింపఁ బాణి నికి విద్య లలవడెను. మటింతభయభక్తులతో నాతఁ డింకను భజింప శివుఁడు ప్రత్యక్షమై సనకాదుల నొకవంక, పాణిని నొకవంకఁ జూచి తనచేతియందలి ఢక్కను పదునాల్గు సారులు మ్రోయించెను. అంతఁ బదునాలుగుశబ్దము లుద్భవించినవి. వాని కంతమున ణ క ఙ దివర్ణములు చేర్పఁగా 'అ ఇ ఉ' ణాదికసూత్రము లయ్యెను. వానిని వ్యాకృతికై పాణినికి, బ్రహ్మవిద్యకై సనకాదులకు శివుఁ డొసంగెను. వారివారిసంశయమును దీర్చుటకై నఁది కేశు నేర్పటిచి శివుఁ డంతర్హితుఁడయ్యెను.

శివునికరుణ వడసి పాణిని వ్యాకరణము రచించెను. విజయియై తిరిగివచ్చినశిష్యుని గురు వభినందించెను. గురు పత్ని పరమానంద మందెను. కాత్యాయనవ్యాడీంద్ర దత్తుల నాతఁడు కూర్చుండఁబెట్టి తనవ్యాకరణమును విని పించెను. ఆంతటఁ గాత్యాయనమహర్షికిని పాణినికిని వాగ్వాదమయ్యెను. ఏడుదినము లిట్లు వాగ్వాద మైన పిదప నెన్మిదవదినమునఁ గాత్యాయనుఁడు పాణిని నోడిం

చెను. పాణిని తనయోటమికి మిక్కిలి దుఃఖించి తన్నుఁ గాపాడఁ బరమశివుని బరమభక్తిని బ్రార్థించెను. ఆతనిపై దయ కలిగి భవుఁ డొకహుంకారధ్వని నొనరించెను. ఆధ్వని యింద్రునిశబ్దశాస్త్రము నెల్లను బ్రిమింగివేసెను; దానితో భూమిపై నింద్రునివ్యాకృతి యంతయు నంతరించిపోయెను. కాత్యాయనుమహర్షి యిపు డోటమిచే ఖిన్నుఁడై యెటకో వెడలిపోయెను.

ఈపరిణామమునకు వర్షోపాధ్యాయుఁ డత్యంత దుఃఖితుఁడై యుండ నారాత్రి కుమారస్వామి యాతనికిఁ గలలోఁ గానవై "ఓయీ! విచారింపకుము. నీవును నీశిష్యులును పాణినియొద్ద నొక్కసారి వ్యాకరణమును వినుఁడు. మీమీపూర్వవిద్యలు మీకు వచ్చును. పాణిని పరమేశ్వరాంశావతారము, ఆతని వ్యాకృతి సదాశివదత్తము, దానిని మించువారు కాని యోడించువారు కాని యుండలేరు" అని పలికి యదృశ్యుఁడయ్యెను.

మఱునాఁడుదయము తనస్వప్నము పాణినికిఁ జెప్పి యతఁడును శిష్యులును నాతఁడు చెప్పిన యష్టాధ్యాయి యగువ్యాకరణమును శ్రద్ధగా వినిరి వేంటనే వారందఱు వ్యాకరణవిద్యానిష్ణాతులైరి. పాణిని గురునికిఁ బత్నికి వందనము లొనరించి సెలవుగైకొని హిమాలయప్రాంతమున నాశ్రమము నిర్మించుకొని శిష్యులకుఁ బాఠములు చెప్పుచు నం దుండిపోయెను.

కాత్యాయనమహర్షి వెడలిపోయి యీశ్వరుని గుఱించి యుగ్రతప మొనరించెను. శివుఁడు ప్రత్యక్షమై వరమడుగు మన్న నాతఁడు శబ్దశాస్త్రము నర్థించెను. వల్లె యని శివుఁ డది యిచ్చి యంతర్హితుఁ డయ్యెను. కాత్యా యనుఁ డట్లు శివునివరముఁ బడసి పాణినిగ్రంథ మంతయుఁ జదివి యాతఁడు చెప్పనిది చెప్పుచు, మరఁ జెప్పిన దాని కింక మరలఁ జెప్పుట సాధ్యము కాని భంగి వార్తికము లను రచించెను.

ఈసంగతి యొకశిష్యునివలన విని పాణిని దన్నుఁ దలదన్నిన కాత్యాయనమహర్షిపై నసూయ జనింప దుఃఖించి బయలుదేఱి కాత్యాయనమహర్షి యాశ్రమ మును జేరెను. కాత్యాయనుఁ డాతనిరాకం గని లేచి యెదురేఁగుదెంచి యర్ఘ్యపాద్యాదు లీయఁ బాణిని యంగీక రింపక నిప్పులు గ్రక్కుకన్నులతో "ఓరీ! నీవు పరమేశ్వ రాంకితముగా నేను రచించినవాక్యమునకు నిందలు రచిం చితివి. నీశిర మీరాత్రి శతధా భిన్నము లై పడుఁగా"కని శపించెను. అపుడు కాత్యాయనుఁడు "ఓరీ! మూర్ఖా! బ్రహ్మచర్యము గావించి పొందినవిజ్ఞాన మేమైనది? ఆచార్య సేవాలబ్ధ మగుశమ మంతయు నేగంగఁ గలిసినది? వేద వేదాంగవిద్యలఫలిత మిదియా? నీతోడిపూర్వవైర మా వంతయు గడింపక, అతిథి వని యర్ఘ్యపాద్యాదు లిచ్చి గౌరవింప వానిని గైకొనక యిట్లు దుందఁడుకున నన్ను

శపింతువా? నేను శివునాజ్ఞఁ దలధరించియే వార్తికము లను వ్రాసితిని. నీశాపము నాయెడ సత్యమగుచో నదే నాశాపము నీయెడను సత్యమగుఁగాక!" అని పలికెను.

అపు డిరువురు తమతమయాశ్రమముల కరిగి శిష్యుల నెల్లరఁ బిలిచి తమకుఁ గలిగినశాపోదంతము వారలకుఁ జెప్పి యిఁక దప్పదని తాము యోగ మవలంబించి యూరాత్రి తమశరీరములను విడిచివేసిరి. పిదప వా రిరు వురును బరమశివునిలోకముఁ జేరినంతనే పరమశివుఁడు పరి వారములోనివారందఱకు వారిని గుఱించి చెప్పి కాత్యా యనుఁడు దేవిశాపమునందినపుష్పదంతుఁడనుశివకింకరుఁడే యనియు నాతనిశాపనివృత్తికిఁ దనతేజోంశమునకు రూప మొసంగిన నది పాణినియై పుష్పదంతునిశాపముఁ బాపిన దనియు వెల్లడించి తనతేజమును దనలోఁ గలుపుకొనెను. పుష్పదంతుని మరల నిజకింకరప్రధాను నొనర్చి యూద రించెను.

ఈప్రకారము కాత్యాయనమహర్షి యవతార మును జాలించి శాశ్వతశివసాన్నిధ్యము నంది ధన్యుఁ డయ్యెను. *

---

* 1. కథాసరిత్సాగరము.

2. పతంజలిచరిత్ర.

3. లఘుత్రిమునికల్పతరువు. (సిద్ధాంతకౌముదిలో)

కాత్యాయనస్మృతి

కాత్యాయనమహర్షి విరచిత మగుధర్మశాస్త్రమునకు "కాత్యాయనస్మృతి" యని పేరు. ఇందుఁ:

"అథాతో గోభిలోక్తానాం
అన్యేషాం చైవ కర్మణామ్
అస్పష్టానాం విధిం సమ్యక్
దర్శయిష్యే ప్రదీపవత్."

అని ప్రథమఖండమున ఆచారాధ్యాయ మారంభింపఁబడినది. స్మృతి చివర "ఇతి కాత్యాయనవిరచితే (గోభిల ప్రోక్తే) కర్మ ప్రదీపే తృతీయఃప్రపాఠకఃఇత్యేకోన త్రింశఃఖండఃఅవి కలదు.

ప్రథమఖండమున ఆచారాధ్యాయము యజ్ఞోపవీత ప్రకరణవర్ణన మనుశీర్షిక కలదు. ద్వితీయఖండమున నిత్య నైమిత్తికకర్మవర్ణనము కలదు. తృతీయఖండమున త్రివిధ క్రియావర్ణనము, చతుర్థఖండమున శ్రాద్ధకర్మవర్ణనము, పంచమఖండమునఁ దద్విశేషములు, షష్ఠఖండమున అనేక కర్మవర్ణనము, సప్తమఖండమున శమీగర్భాద్యనేకప్రకరణ వర్ణనము, అష్టమఖండమున సయజ్ఞస్రువ సమిధలక్షణము, నవమఖండమున సంధ్యాకాలకర్మవర్ణనము, దశమఖండ మునఁ బ్రాతఃకాలికస్నానాదిక్రియావర్ణనము, కలవు. ఇది ప్రథమ ప్రపాఠకము; ఏకాదశఖండమున సంధ్యో పాసనవిధి, ద్వాదశఖండమున తర్పణవిధి, త్రయోదశ

ఖండమున పంచమహాయజ్ఞవిధి, చతుర్దశఖండమున బ్రహ్మ యజ్ఞవిధి, పంచదశఖండమున యజ్ఞవిధి, షోడశఖండమున శ్రాద్ధవిధి విశేషవిధి, సప్తదశఖండమున శ్రాద్ధవర్ణనము, అష్టాదశఖండమున వివాహాగ్నిహోమవిధానవర్ణనము, ఏకోనవింశతిఖండమున పకర్తవ్యతాస్త్రీధర్మవర్ణనము, కలవు (ఇతికాత్యాయన (వా-గోభిలే) విరచితే కర్మ ప్రదీపే ద్వితీయఃప్రపాఠకః.) వింశతిఖండమున ద్వితీయాది స్త్రీకృతవైదికాగ్నివర్ణనము, ఏకవింశఃఖండమున మృత దాహసంస్కారవర్ణనము, ద్వివింశఃఖండమున దాహసం స్కారవర్ణనము, ఇందు:

మా శోకం కురుతానిత్యే సర్వస్మిన్ ప్రాణధర్మణి
ధర్మం కురుత యత్నేన యో వః సహ గమిష్యతి
మనుష్యే కదళీస్తంభే నిస్సారో సారమార్గణం
యః కరోతి స సమ్మూఢో జలబుద్బుదసన్నిభే
గంత్రీ వసుమతీ నాశం ఉదధిర్దైవతాని చ
ఫేనః ప్రఖ్యాః కథం నాశం మర్త్యలోకో న యాస్యతి.
పంచధా సంభృతః కాయో యది పంచత్వమాగతః
కర్మభిః స్వశరీరోత్థైః తత్రకాపరిదేవనా.
సర్వేక్షయాన్తా నిచయాః పతనాంతాః సముచ్ఛ్రయాః
సంయోగా విప్రయోగాంతా మరణాంతంహి జీవితమ్.
శ్లేష్మాశ్రు బాంధవైర్ముక్తం ప్రేతో భుంక్తే యతో వశః
అతో న రోదితవ్యం హి క్రియాః కార్యాః ప్రయత్నతః

అను మహోపదేశములు కలవు. త్రయోవింశఃఖండమున విదేశస్థమృతపురుషదాహ సంస్కారవర్ణనము, చతుర్వింశః

ఖండమున సూతకకర్మత్యాగము షోడశశ్రాద్ధవిధివర్ణనము పంచవింశఃఖండమున నవయజ్ఞరహిత నవాన్నభోజన ప్రాయశ్చిత్తము, షడ్వింశఃఖండమున నవయజ్ఞకాలాభిధానవర్ణనము, సప్తవింశఃఖండమున ప్రాయశ్చిత్తవర్ణనము అష్టవింశతిఖండమున ప్రాయశ్చిత్తము, ఉపాకర్మ, ఫల నిరూపణవర్ణనము, ఏకోనత్రింశఃఖండమున శ్రాద్ధవర్ణనము గలవు. ఇది తృతీయప్రపాఠకము.*

కాత్యాయన కృత బుధ స్తుతి

ఓమ్ అస్యశ్రీ బుధకవచస్తోత్రమహామంత్రస్యస్య కాత్యాయనఋషిః.....ధ్యానమ్.

"బుధఃపుస్తకహస్తశ్చ కుంకుమస్య సమద్యుతిః
బుధం జ్ఞానమయం సర్వం కుంకుమాభం చతుర్భుజమ్,
ఖడ్గశూల గదాపాణిం వరదాంకిత ముద్రితం
పీతాంబరధరం దేవం పీతమాల్యానులేపనం
వజ్రాద్యాభరణంచైవ కిరీటమకుటోజ్వలం
శ్వేతాశ్వరథమారూఢం మేరుంచైవప్రదక్షిణం
బుధఃపుస్తకహస్తశ్చ కుంకుమస్య సమద్యుతిః
పీతాంబరధరఃపాతు పీతమాల్యానులేపనఃఃః

మధ్యం పాతు సురారాధ్యః పాతు నాభిం ఖగేశ్వరః
కటిం కామాత్మజః పాతు ఊరూ పాతు సురేశ్వరః
జానునీ రోహిణీసూనుః పాతు జంఘే ఫలప్రదః
పాదౌ బాణాసనః పాతు పాతు సామ్యోఽఖిలం వపుః
ఏషోహి కవచః పుణ్యః సర్వోపద్రవశాంతిదః
సర్వరోగప్రశమనః సర్వదుఃఖ నివారకః
ఆయురారోగ్యశుభదః పుత్రపౌత్రప్రవర్ధనః
యఃపఠేత్క-వచం దివ్యం శృణుయాద్వా సమాహితః
సర్వానాకామానవాప్నోతి దీర్ఘమాయుశ్చ విందతి."

గృత్సమద మహర్షి

జ న న ము

శౌనకమహర్షివంశమున సునహోత్రుఁడనుమహా
నీయుఁడొకఁడుదయించెను. ఆతఁడు నిత్యతపస్వి, శమద
మాదిసంపన్నుఁడు. ఆతనికి నిజపత్నియందు మువ్వురు
పుత్రులుదయించి పరమధార్మికు లనుప్రఖ్యాతి నందిరి.
వారు కాశుఁడు, శాల్మ్మఁడు, గృత్సమదుఁడు ననువారు.
వారిలో గృత్సమదుఁడు మహాతపశ్శాలియై సునహో

త్రునిపుత్రుఁ డగుట సౌనహోత్రుఁడనియే పిలువఁబడు చుండెను. ఈతఁడు ఋగ్వేదులకుఁ దర్పణీయర్షియై శ్రుతి స్మృతిపారగుఁడై బ్రహ్మచారి, విప్రర్షి, శ్రీమంతుఁడు నని విఖ్యాతి గడించెను. *

అగ్ని వరము లిచ్చుట

గృత్సమదుఁడు వేదవేత్తయై భక్తిసంపన్నుఁడై అగ్ని దేవుని వేదమంత్రములతో స్తుతించెను. పిదప నాతఁ డగ్ని ప్రీతికర మగు యజ్ఞ మొనరించెను. తదనంతరము అగ్నిహోత్రునికిఁ బరమతృప్తికర మగు మంత్రసప్తక ముతో వేనోళ్ళ నాతఁడు శ్లాఘించెను. అకలంకహృద యుఁడు, అనుపమభక్తుఁడు, అవిరళతపస్సంపన్నుఁడు నగు నాతనిపట్ల నగ్నిహోత్రుఁడు దయకలిగి యాతనికి దివ్య శరీర మొసంగెను. మఱియు నాతఁడు త్రిలోకములందుఁ ద్రిశరీరములతో నొకేపరి తిరుగఁ గలమహాశక్తి యగ్ని హోత్రుఁ డనుగ్రహించెను, దానివలన, వెంటనే గృత్స మదుఁడు దివ్యశరీరధారియై స్వర్గమున కేఁగి రెండవ

---

* "గృత్సమదః. శౌనకగోత్రప్రవరే సునహోత్రస్యపుత్రభేదే. సునహోత్రస్య దాయాదాః త్రయః పరమధార్మికాః కాశః శాల్మశ్చ ద్వావేతౌ తథా గృత్సమదః.
ఋగ్వేదేవర్తతే చాగ్ర్యా శ్రుతిర్యస్యమహాత్మనః
యత్రగృత్సమదో బ్రహ్మన్
బ్రాహ్మణైస్సమహీయతే, సబ్రహ్మచారీ విప్రర్షిః శ్రీమాన్
గృత్సమదోఽభవత్" వాచస్పత్యము.

యిం[ద్రునివలెఁ బ్రకాశించెను. ఆతఁడు భూమిపైని, ఆకా శమున, గాలిలోను మూఁడుచోట్ల మూఁడు శరీరములు ధరించి ప్రకాశించుచుండెను.

ఇంద్రుని తోడి మైత్రి

ఇట్లుండ నింద్రశత్రువు లగు నిద్దఱు రాక్షసులు ధుని, చుమురి యనువారు స్వర్గమున రహస్యముగఁ దిరు గుచు నింద్రుని జంపుటకు యత్నించుచుండిరి. వారి కింద్ర సమతేజుఁ డగు గృత్సమదుఁడు కానవచ్చెను. ఈతఁడే యింద్రుఁ డనుకొని యారాక్షసు లిరువురు సాయు ధులై యాతనిపైఁ బడిరి. ఆతఁడు నిర్భయుఁడై వారి యాంతర్య మెఱిఁగి వారినాశనముఁ దన క్షేమముఁ గోరి "యోజాతః" ఆదియగు వేదమంత్రములతో నింద్రుని గుణగణప్రశంస యొనరించెను. ఇంద్రుని గుణముల నీరీతి విన్న యారాక్షసుల కిదివఱకు లేని విపరీత మగుగుండె బెదరు సంభవించెను. ఆసమయమున కట కింద్రుఁడు విచ్చేసి భయంకరు లయ్యు పిఱికిపంద లయిన యారాక్ష సులను వెంటనే పిలుకుమార్చెను.

గృత్సమదుఁ డమితానంద మంది యింద్రుని మరల సంస్తుతించి యాతని గుణగణములను గొనియా డెను. అంత నింద్రుఁడు "మునీంద్రా! నీవు నాకుఁ ప్రియ మిత్రుఁడ వైతివి. నీవు చేసిన ప్రశంస నిశ్చలమగు నీయం తఃకరణమునకు సాక్షి. అది నాకుఁ బ్రీతి పుట్టించినది.

నేఁటినుండి నీవు నాకుఁ బ్రియమిత్రుఁడవై తివి. నీతప మమోఘమై నీసమస్త వాంఛితములను ఈడేర్చునుగాక! ని కేమివరము కావలయునో కోరుకొను" మని యాత నిని మిగుల బహూకరించెను. అంత నాతఁడు "మహేం ద్రా! నీయీ కటాక్షమునకు నిత్యముఁ గృతజ్ఞుఁడను. ఓమహామహా! నీదయవలన నాశరీరమున కక్షయత యల వారుఁగాక! నాకు మవోజ్ఞ వాక్చమత్కృతి యలవడుఁ గాక! సురేంద్రా! నీకరుణవడసి నేను సర్వైశ్వర్యముల నందుదును గాక! నేను నిత్యము నాహృదయమున నిన్నే స్మరించుచుందును గాక! జన్మజన్మములను నీపద భక్తి నాకుఁ గలుగుఁగాక! నీకటాక్షము నాపైఁ బ్రసరిం చుచుండుఁగాక! నాహృదయ మెల్లప్పుడు నీయుండే నిమ గ్నమై యుండుఁగాక! నీవు శారీరకముగా నా కెడద వ్వయినను, మానసికముగా మాత్రిము నాహృదయ రథ స్థితుఁడవై "రథితరుఁడ" వగుదువుగాక!" అని యాతని హస్తమును దనహస్తములోనికిఁ దీసికొని యభినందిం చెను. తరువాత నాతనిని దనప్రాసాదమునకుఁ గొని పోయి విధివిధానమున సమస్త మగు నతిథిమర్యాద జరపి యాతనిపైఁ బ్రబలాభిమానమును బ్రకటించెను.

అనంతరము గృత్సమదుఁడు మరల నింద్రుని "శ్రుతి" ఆదిగాఁ గలవేదమంత్రములతోఁ దనపై నాతఁడు చూపిన నిర్వ్యాజవాత్సల్యమునకుఁ గృతజ్ఞతతో మిగుల

సంస్తుతించెను. ఆవేళ కచటి కింద్రగురు వగుబృహస్పతి విచ్చేయఁగా గృత్సమదుఁ డాతని నమితభక్తిని స్తుతించెను. పిదప, ఇంద్రబృహస్పతు లిరువురకు ననువర్తించువేద మంత్రములతో వారిని ఏకముగను ప్రత్యేకముగను స్తుతించెను. అంత వా రిరువురు నాతనిశ్రద్ధాభక్తుల కలరి "ఓయీ! నీవు నేఁటినుండి నిజముగా గృత్సమదుఁడవైతివి.* ఎవఁడు విద్యావినయసంపదచే సురేశ్వరుని సురేశ్వరగురువును సంతసింపఁజేయునో యాతనికంఱె మేధావి యింకొకఁడు లేఁడు?" అని యాతని నభినందించిరి.

మఱియొకప్పు డింద్రుఁడు గృత్సమదునిభక్తిని బరీక్షింపఁగోరి పక్షిరూపము ధరించి యాతనిభుజములపై వ్రాలెను. దివ్యజ్ఞానసంపన్నుఁడగుగృత్సమదుఁడు తన దివ్యదృష్టిచే నావ్రాలినపక్షి యింద్రుఁ డని గ్రహించి యాతనిని బక్షీంద్రునిగ, సురేశ్వరునిగాఁ బ్రస్తుతించి తన యనన్యభక్తిని జాటెను. అపు డింద్రుఁడు నిజరూపమున నాతనికిఁ బ్రత్యక్షమై "మిత్రమా! నీవిషయమున నా కింకెట్టిసంశయమును లేదు. నీవు సర్వకాలములందును నాకు మిత్రరత్నమవై యుందువుగాక! నీవలన నాకుఁ గలిగిన ప్రీతి యింకెవరినలనఁ గలుగలేదు. కావున, నీవు నాభక్త

---

* 'గృత్సో మేధావీ' అని నిఘంటువు. గృత్సమదుఁడు = మేధానిధి యని యర్థము. గృత్సుఁ డనఁగా మేధావి. ఈశ్వరుఁడు మేధావులకు మేధావి, గృత్సపతి అని కీర్తితుఁడుఁ గృత్సేభ్యో గృత్సపతిభ్యశ్చవో నమఃశ,

తముఁడవు. మిత్రతముఁడవు. నీయిచ్చవచ్చినపుడు యథే
చ్ఛగా వచ్చుచుఁ బోవుచుండు" మని ప్రబోధించి
వీడ్కొలిపెను ‡

శివకటాక్షము

ఒకప్పు డింద్రుఁడు సహస్రసవర్ష సత్రయాగ మొకటి
యారంభించెను. అందు బృహస్పతిసమతేజుఁడై యింద్రుని
ప్రార్థనమున గృత్సముదుఁడు బృహస్పతితోపాటు యజ్ఞ
నిర్వహణమున సహాయుఁ డగుచుండెను. గృత్సమదున
కింత గౌరవము లభించుట కసూయపడినవారలలో చాతుష
మనువుపుత్రుఁ డగువరిష్ణుఁ డనువాఁడు నాయజ్ఞమున
నుండెను. యజ్ఞవిషయమున గృత్సమదుఁడు రథంతర
సామగాన మతిమనోహరముగాఁ జేయుచున్నసమయ
మున వరిష్ణుఁడు లేచి "ఓయీ! గృత్సమముఁడా! శక్ర
క్రతువున రథంతరసామగాన మొనరించు సాహసము
నీ కెట్లు కలిగినది? తగినశక్తి లేనిదే తగుదునమ్మా యని
నీ వీపని కొడంబడినంతమాత్రమునఁ బ్రబుద్ధులు సంతసిం
తురా? నీ వుచ్చరించుచున్నసామమున నపస్వరము లనే
కములున్నవి. అపస్వరములతో మంత్రముచ్చరించినవానికిఁ
గలుగు పాపమునకు మేర కలదా? అందును దేవేంద్రుని
యజ్ఞమునసా యిట్టి యపస్వరములు? ఏది తిరిగి యాసా

---

‡ ఋగ్వేదము ii. 2; 12.

మము నుచ్చరింపు" మని హుంకరించెను. గృత్సమదుఁ డతిశాంతియుతుఁడై తా నుచ్చరించినమంత్రము సుస్వర యుతమే కాని యపస్వరసంయుతము కా దనియు, దాని బాధ్యత యంతయుఁ దనదే కాన నొరు లూరకొనవలసి నదే యని వరిష్ఠుని హెచ్చరించెను. ఆమాటలు విని వరిష్ఠుఁడు తోక ద్రొక్కినత్రాచువలె లేచి "ఓరీ! నీ కీయాత్మ్యజ్ఞ మిచ్చినయింద్రు ననవలెఁ గాని నిన్నుఁ గాదు. అపస్వరయుతముగ సామమంత్రమును జదివి యజ్ఞమును మంత్రమును గలుషిత మొనర్చుట నేను సహింపఁజాలను. నీవు వెంటనే ఋమార్పణము చెప్పుకొని, యాసామమును మరల నుచ్చరించి నేను దిద్దినస్వరముప్రకారము మరల నుచ్చరింపుము. లేదా నీవు శాపగ్రస్తుఁడ వగుదు" వని గద్దింప నాతని నావంతయు లక్ష్యపెట్టక గృత్సమదుఁడు తనపని తాను జేయుచునే యుండెను.

అంత వరిష్ఠుఁ డతికోపియై శాపోదకములు చేతఁ గైకొని "ఓరీ! నీవు బుద్ధిహీనుఁడవై మేధావి నని గర్వించి యున్నావు. నీవు గృత్సమదుఁడవు (మేధావివి) కావు, గర్వోన్మదుఁడవు. నీవు ప్రజ్ఞాహీనుఁడవై నన్నుఁ దృణీకరించితివి. కావున, నీవు విద్యావిహీనుఁడవై క్రూరమృగమవై ఘోరవనమునఁ జరింతువు గాక! నీవు దుఃఖభాజనుఁడవై యాహారపానీయములైన లభింపక యలమటింతువు గాక! సింహభీకర మగు వనమున నీవు సహస్రాధికవర్షము లతినీచపరత నివసింతువు గాక!" యని విడిచెను

వరిష్ఠుని యుగ్రశాపమున గృత్సమదుఁడు వెంటనే మృగమై శక్రక్రతువున నగ్రాసనమునఁ గూర్చుండి సర్వము దిలకించుచున్న శంకరుని పాదములపైఁ బడి శరణు చొచ్చెను. ఇంద్రుఁడు తన మిత్రుని గాపాడుమని ఈశ్వరు నర్థించెను. పరమశివుఁ డాతనియందు దోషము లేని కారణమున వెంటనే యాతని ననుగ్రహించి యభయ మిచ్చి వరిష్ఠుని శాపముఁ గ్రమ్మఱించి గృత్సమదుని మరల గృత్సమదు నొనరించి వరిష్ఠుని నిందించి యాతనిచే నీతనికి మొక్కించి "వత్సా ! గృత్సమదా ! నీవు నిష్కళంకుఁడవు. నిత్యోజ్జ్వలుఁడవు. ని న్నొక నెవ్వ రెప్పు డేమియుఁ జేయఁజాలరు. నీవు జరామరణ వర్జితుఁడవై సత్యశౌచ శమదమాది సంపన్నుఁడవై సర్వదుఃఖదూరుఁడవై శాశ్వత తత్వము నందుదువుగా" కని వరమొసంగి కాపాడెను.

గృత్సమదుఁ డిట్లు మహాశాపముబారినుండి తప్పించుకొని శివునికటాక్ష మను మహాయోగమును నవ్యాజ వత్సలుఁడగు నాతని వరప్రసాదమును సంపాదించి ధన్యుఁడయ్యెను. దేవత లాతనిపైఁ బుష్పవృష్టి కురిసిరి. యక్ష కిన్నర కింపురుషు లాటపాటలఁ దమహర్షమును దేటపఱిచిరి. ఇంద్రుఁ డభినందించెను. వరిష్ఠుఁడు సిగ్గుపడి మైత్రి కోరెను. ఆహా ! భగవద్భక్తులకు పవి పుష్పము, అగ్ని మంచు, శాపము వరము నగునుగదా !*

---

* భారతము అనుశాసనిక పర్వము.

గణేశభక్తుడు

గృత్సమదుఁడు గణేశభక్తులలో నగ్రేసరుఁడు. ఆతఁడు మానసికపూజ, బాహ్యాపూజ అనుద్వివిధపూజలు గావించి గణపతి యనుగ్రహముసైతము సంపాదించెను. ఆతఁ డిట్లు గణేశమానసికపూజ యొనరించెను. "ఓవిఘ్నేశ్వరా ! వందిమాగధస్తుతులను విని నీవు బ్రాహ్మీముహూర్తమున లెమ్ము. జగన్మంగళకరుఁడవు కమ్ము. నీవు నా చిత్తపద్మమునుండి లేచి బహిర్గణేశుఁడవు కమ్ము. నాచిత్తమునుండి నీవు బయలువెడలి బహిర్గతుఁడవగునపుడిదే దేవపతి, ఈశ్వర, మునిజనముల సన్నుతు లందుచున్నావు. నే నతిశుచిగా నీకు జలము లందిచుచున్నాను. దంతధావనము చేసికొనుము. ఇదే దివ్యవస్త్రము నర్పించుచున్నాను. ముఖము తుడుచుకొనుము. సభను బ్రవేశింపుము. సర్వద్విజాతుల యభినందనములను, శుకాదుల సంభాషణమును గని విని నీవు లేచి సుమండపమును గల్పించుకొని యధిష్ఠింపుము. రత్నములందుఁ బ్రదీప్తమైన నీ ప్రతిబింబమును జూచుకొనుము. రత్నసువర్ణయుక్తమగు దివ్యాసనము నలంకరింపుము. నీకు నాబుద్ధిచేసిద్ధముచేసిన పాద్యము నర్పించుచున్నాను. సుఖోష్ణభావముగల సువాసితజల మిదే హృదయశుద్ధిగ నిచ్చుచున్నాను. పరిగ్రహింపుము. నీకు సువస్త్రముఁ గట్టి, సంపోక్షించి, దూర్వాదులచే నర్పించెదను. ఓభావప్రియా! నీపాదపద్మములందే

నామనస్సులగ్నమగునట్లుచేసి యనుగ్రహింపుము.కర్పూర తైలాదిసువాసిత మగు జలము నీకై కల్పించితిని. నీ వాచమించి కృపాకటాక్ష వీక్షణముల నాపైఁ బఱపుము. ఆంతరభావమునఁ బ్రీవాళముక్తాఫలహాటకాదులచే సుసంస్కృత మయి నాచే నీయఁబడునన ర్ఘ్య మగు నర్ఘ్యమును సఫల మొనరింపుము. సుగంధయుక్తము, మధుపర్కశోభితము, భావసంకల్పితము నగుదానిని గ్రహించి భక్త సంరక్షణార్థము పునరాచమన మొనరింపుము. సువాసితమగు చంపకాదికపుష్పతైలము నీకొఱకై సిద్ధము చేసియున్నాను. దానిని నీసర్వాంగములకు రాయుచు సేవచేసెదను. అనేక తీర్థజలములను సేకరించి వానిని సుఖోష్ణజలముల నొనరించి యందు నీకు శుద్ధస్నానము చేయించెదను. తరువాత నీచే పయస్నానము, దధిస్నానము, మచ్చిత్త దత్త మగుజలముచేఁ జేయించెదను. ఓవిష్ణుహరా! నీకటాక్షసంపాదనకై సుతీర్థజ మగుఘృతస్నానము చిత్తకల్పిత మగుమధుస్నానము నీచేఁ జేయించెదను. మాయనుండి నన్నుఁ గాపాడుము. పరమవిశుద్ధుఁడ వగు నిన్ను మనస్సున వేదసూక్తులచేఁ బూజించెదను. వాని ముందు దూర్వాదు లల్పములుగదా! అపారబ్రహ్మాండ మండలభూత బ్రహ్మణస్పతి వగుని న్నభిషేకించెదను. మనోదత్త మగునమూల్యవస్త్రయుగ్మముచే నీదేహము నలంకరించెదను. ప్రజలఁ గాపాడుము. ఓవిష్ణో! భక్తిప్రతిపాలకా! నీ వాచమించి నే నిచ్చినయుత్తరీయ

మును గ్రహించి నానమస్కృతులు స్వీకరింపుము. త్రిగుణస్వరూపము, సువర్ణనిర్మితము, అహీనందభూతము నగుయజ్ఞోపవీతమును భావముచే నీకు దత్తము చేయు చున్నాను. భక్తరక్షకా! పరిగ్రహింపుము. ఉదయించు చున్నసూర్యునికాంతి గలసిందూరముచే నీకుఁ దిలకము దిద్దెదను. సర్వాంగసంసేవన మాచరించెదను. ప్రభూ! స్వీకరింపుము. సహస్రశీర్షము, సువర్ణనిర్మితము నగుదివ్య కిరీటమును మనస్సుచే నీ కర్పించుచున్నాను. అనేకరత్న శోభిత మగునది నీమస్తకమునఁ బ్రశస్తినందుఁగాక! విచిత్రరత్ననిర్మితము. హేమమయము నగునరత్నకుండల ద్వయము నీ కర్పించెదను. స్వీకరింపుము. దేవా! నీకు సువర్ణకంచుకము, నీదంతశోభనమునకై సువర్ణ రత్ననిర్మిత మగుదంతాభరణముల నిచ్చెదను. తండ్రీ! నీనాలుగుభుజములకు నాలుగురత్నసువర్ణకృతము లగు భుజకీర్తులఁ జేయించి యిచ్చెదను. ధరింపుము. నీయంగు ళులకు రత్నాంగుళీయకములను భావసమర్పణ చేయు చున్నాను. స్వీకరించి రక్షింపుము. ప్రవాళముక్తాఫల రత్నములతో సువర్ణసూత్రమును జేయించి నీకుఁ గటి సూత్రముగా నర్పించుచున్నాను. మహాత్మా! అది నీ ఉరూదరమునకు శోభ గలిగింపఁగలదు. దయతో ధరిం పుము. నీలలాటభూషగా వృద్ధిక్షయరహిత మగుపూర్ణ చంద్రాభరణము నర్పించుచున్నాను. ఓ భక్తప్రియా! గ్రహింపుము. సదానందసుఖప్రదుఁడ వగు నోవిఘ్నశా! నీకు మానసికముగాఁ జింతామణిభూప నర్పించు చున్నాను. రత్నసువర్ణయుక్త మగు కాంచి నిచ్చు

చున్నాను. కింకిణీనాదమేదురము లగు మణిమంజీరముల నిచ్చుచున్నాను. స్వామీ! స్వీకరించి వరప్రదుఁడ వగుము. విచిత్రధాతు ప్రభావము లగు ననేకాలంకారములను నీకుఁ గావలసినన్ని నాహృదయముచే నీ కర్పించు చున్నాను. పరిగ్రహింపుము. చంపకము, మాలతి, జల పంకజము, స్థలపద్మము, మల్లిక మున్నగు సమస్త పుష్ప ములతోడనుగుచ్చి సుమహారమును భక్తితో నీకు మానసిక ముగ నర్పించుచున్నాను. తరువాత, మందార శమీదళా దులు, దూర్వాంకురములు, దీపము, ధూపము, షడ్రస సంయుతములగు భక్ష్య, భోజ్య, లేహ్య, చోష్య, పానీయ ములను నీకు నై వేద్యమిడుచున్నాను. భోజనమధ్య పానీ యముగా సువాసిత మగు జలము కమండలువునుండి క్రోలుదువుగాక! నీహస్తముఖములు కడుగుకొనుటకు నీకు తీర్థజలము లొసంగుదును. ద్రాక్షాదిరంభా ఫలచూత ఫలములు, కర్జూరకార్కంధుక దాడిమములు, సుస్వాదు యుక్తము లగు ఫలములను నీకు సమర్పించుచున్నాను. ప్రభూ! స్వీకరింపుము. దేవా! అష్టాంగయుక్త మగుతాం బూలమును, మందార కూర్చాసకయుక్త వస్త్రముతోఁ గప్పఁబడిన రత్నసువర్ణయుక్తమగు దివ్యాసనము నర్పించితిని. మఱియు, నీప్రీతికొఱకై సర్వోపచారముల నొనరింతును. తండ్రీ! నీకు బంగారుకాసులు దక్షిణగా నిచ్చెదను. పుచ్చుకొని లోకములఁ గాపాడుము. వివిధము లగు

రాజోపచారములు, అసంఖ్యాకము లగు హస్త్యశ్వ చ్ఛత్రాదికములు నీకు మానసికముగా నర్పించుచున్నాను. పరిగ్రహింపుము. మందారపుష్పములు, శమీదళములు, దూర్వాంకురములు నీకుఁ బర్వతోపమానముగా నర్పింతును. దేవదేవా! నీకు శ్రీశుకాదులు, శివవిష్ణుముఖ్యులు, ఇంద్రాదులు, శేషాదులు, మునీంద్రులు సేవకభావయుక్తులయి నమస్కరించుచున్నారు. మాయాస్వరూప యగు శక్తినీయెడమ కడనుండి నిన్నర్చించుచున్నది. నీకుడిప్రక్క నిలిచి విద్యాదేవత ని న్నారాధించుచున్నది. ముద్గల శంభుముఖ్యులు, నీవెనుక నిలిచియు, గంధర్వముఖ్యులు ముందు నిల్చియు నిన్నుఁ గీర్తించుచున్నారు. అప్సరసలు నీమోదమునకై విచిత్రనృత్యము నొనరించుచున్నారు. నాలుగుభుజములు, మూఁడుకన్నులు, కలిగి పాశహస్తుఁడవై అంకుశమువంటియేకదంతముతో నొప్పుచు, మహోదరుఁడవు, గజాస్యుఁడవు నగునోదేవా! నీకు నమస్కరింతును. నీవు సర్పోపవీతుఁడవు. గజకర్ణధారివి. నీకు వందనములు. నీకు మానసిక మగుజపమున నాహ్వాదయము నర్పించుచున్నాను. అజ్ఞానధ్వాంతాఘముల నపహరింపుము. వేదమంత్రములతో సుమంత్రితము లగు పుష్పదళములతో నీకు మంత్రపుష్పము నొసంగుచున్నాను. దేవా! నీకుఁ గోటిప్రదక్షిణము లొనరింతును. సంఖ్యాహీనము లగుసాష్టాంగనమస్కారము లొనరించె

దను. నాహృదయశుద్ధిగ మరల నీకుఁ బూజ గావించు చున్నాను. నాయపరాధముల నెల్ల క్షమించి భక్తిసంప్రార్థన మనుగ్రహించి సఫలీకృతమనోరథు నొనరింపుము."

గృత్సమదుఁడు గణేశబాహ్యపూజ యీవిధమునఁ గావించెను. "చతుర్బాహుఁడు, త్రినేత్రుఁడు, గజాస్యుఁడు, రక్తవర్ణుఁడు, పాశాంకుశయుతుఁడు, మాయాయుక్తుఁడు నగుగణేశుని జింతించెదను :

"ఆగచ్ఛ బ్రహ్మణాం నాథ సురాసురవరార్చిత !
సిద్ధిబుద్ధ్యాదిసంయుక్త భక్తిగ్రహణలాలస !
కృతార్థోఽహం కృతార్థోఽహం తవాగమనతః ప్రభో
విఘ్నేశానుగృహీతోఽహం సఫలో మేభవోఽ భవత్."

ఓగణనాయకా ! ప్రభూ ! ఈరత్నసింహాసన మలంకరింపుము. భక్తులను బహుముఖములఁ గాపాడుము. శీతోష్ణసుఖదములగు నుత్తమపాద్యములను గ్రహించి దేవా ! పాదప్రక్షాళన మొనర్పుము. వివిధతీర్థములనుండి కొని వచ్చి సుగంధయుత మగునట్లు సువస్తుమిశ్రిత మగునట్లు చేసిన యీజలముతో గణనాయకా ! ఆచమింపుము. అనర్ఘరత్నప్రవాళముక్తసంస్కృత మైనఅర్ఘ్యమును గ్రహించి హేరంబా ! ద్విరదాననా ! సంతోషింపుము. దధిమధుఘృతయుక్త మగుమధుపర్కము నిదే భక్తితో సమర్పించు చున్నాను. స్వీకరింపుము. నమస్కారము. చంపకాదులచే సువాసితము కావింపఁబడినయుత్తమ మగుతైలమును

రాచికొని లంబోదరా ! అభ్యంగము నొనరింపుము నీకు నమస్కారము. ఓవిఘ్నేశా ! భక్తవత్సలా ! యజ్ఞకర్ద మాదులతోఁ గూడినయీనలుఁగుపిండి యొడలంత రాచు కొని స్నానముచేయుము. నానాతీర్థజలములు కొనివచ్చి సుఖోష్ణశీతలము గావించి నే నిచ్చునీజలములతో స్నాన మొనరింపుము. కామధేనువును పిదికిన ఈయుత్తమ మగు పయస్సును నీస్నానార్థ ముపయోగింపుము. పంచామృత స్నానముకూడ!జలస్నానమధ్యమున నొనరింపుము.గంగాది నదులనుండి కొనితెచ్చిన యీజలములచే మరల మరల స్నానము గావింపుము. పాపహరణ మగుదధిధేనుపయ స్సును స్నానార్థ ముపయోగింపుము. ఈ ఆవు నెయ్యి పరమ సుఖప్రదము. దీనితో స్నాన మొనరింపుము. ఇదిగో మధువు. దీనినికూడ దానికొఱ కుపయోగింపుము. ఇక్షు కాండసముద్భూత మగు శర్కరాసవముకూడ స్నానా ర్థము వాడుము. మలహరము, శుద్ధము, సర్వసుగంధ కారణము నగు ఈయజ్ఞకర్దమాదులను స్నానవేళ నుప యోగింపుము. దూర్వాంకురములు, గంధాక్షతములు నీ కర్పించెదను. పరిగ్రహింపుము. "బ్రహ్మణస్పతే" అను మంత్రమున నిన్ను ఇరువదియొక్కసారి అభిషేకించెదను. ఓద్విరదాననా ! కటాక్షింపుము. సర్వతీర్థభవమగు ఈజల ముతో నాచమింపుము. ఇది వస్త్రయుగ్మము. విఘ్న నాథా ! పరిగ్రహింపుము. నభస్తారాంకితము, సుచిత్రము

నగు నుత్తరీయమును సభక్తికముగ నీ కర్పించెదను. సర్వ
సిద్ధీశ ! స్వీకరింపుము. త్రైగుణ్యామయరూపము, ప్రణవ
గ్రంథి బంధనము నగు ఈఉపవీతమును ఓగణపతీ! గ్రహిం
పుము. సదానందవర్ధనము, అంగలేపనభావార్థము నగు
ఈసిందూరమును గైకొనుము. నీయంగములకు స్వర్ణరత్న
ములతో ననేకాభరణములు చేయించితిని. వీని నంగీకరిం
పుము. అష్టగంధయుక్త మగు నిద్దానిని దేవా ! నీద్వాద
శాంగములకు నలదుకొనుము. రక్తచందన కుంకుమ
యుతము లగు ఈఅక్షతలను నీముఖమండలమున విరాజిల్ల
నిమ్ము చంపకాదు లగు సుమములచేతను శమిమందార
దూర్వాదిదళములచేత నిన్ను బూజింతును. మహోదరుడ
వగు వినాయకా ! సర్వసౌరభకారకము దశాంగ
గుగ్గులధూప మర్పించెదను. గ్రహింపుము దేవా ! జ్యోతి
రూపక మగు ఈదీపమును గ్రహించి నా నానాజాతి జన్మ
దుఃఖములను హరింపుము. చతుర్విధాన్న సంపన్న మగు
మధురలడ్డుకాదికమును నీకు నైవేద్యము పెట్టెదను.
విఘ్నపా ! భుజింపుము. సువాసితము, తీర్థసమాహృతము
నగు ఈ పవిత్రజలమును మధ్యమధ్యమునం గ్రహించుము.
భోజనానంతర మీయచ్ఛకర్దమముచేం జేయి కడిగికొని
సువాసితజలమును గ్రోలుము. దాడిమ, గ్రాక్షాఖర్జూర
రంభాదిఫలములను దేవదేవేశా ! గ్రహింపుము దేవా !
అష్టాంగతాంబూలమును భక్తితో నర్పించుచుంటిని. విఘ్న

V.R. NARAYANAMMA MEMORIAL LIBRARY V.R. NARAYANAMMA COLLEGE Acc. No.

రాజా ! వేసికొనుము. కాంచనాది నానాధాతురూపక మగు రత్నాదికమును దక్షిణగా నిచ్చుచుంటిని. అంగీకరింపుము. నే నొనరించు రాజోపచారాదికమున సంతుష్టినందుము. ఇరువదియొక్కవిధము లగు దూర్వాంకురములను పరిగ్రహించి పాలింపుము. అఘూపహాము, నానాదీపసమాయుక్తము నగు నీరాజనమును గ్రహించి సమస్తాజ్ఞానమును పోగొట్టుము. "గణానాంత్వా" అనుమంత్రమును వేయిసారు లుచ్చరించెదను. దేవా ! సర్వసిద్ధిప్రదాయకుడవు కమ్ము. సుకర్పూరము నానాదీపమయము నగు నీరాజనము నీ కర్పించెదను. దేవా ! పరిగ్రహింపుము. నీనాలుగు పాదములందు, నాభియందు, రెండుమొగములందు, చతుర్వేద మంత్రములతో నేడేసిమారులు పుష్పపత్రాదులతో బూజించెదను. పంచపరికారస్తోత్రము లొనరించెదను. స్వామి ! సంతోషించి కటాక్షింపుము. బ్రహ్మేశుడ వను భావముతో నీచుట్టు నిరువదియొక్కసారికాని ముమ్మారుకాని ప్రదక్షిణ మొనరించి సాష్టాంగముగా నమస్కరించెదను. సర్వపూజ్యుడవగు హేరంబా ! న్యూనాతిరిక్తభావదోష నివృత్త్యర్థమై మీరల నీకు దూర్వాంకురపూజ గావించెదను. దేవా ! నాపూజ సాంగ మని యనుగ్రహింపుము. నీనిర్మాల్యమును కనుల కద్దికొని శిరసున ధరించెదను. అది సదా సర్వప్రదమగుఁగాక ! అసంఖ్యాకము లగు నాయపరాధముల

నెల్ల గణనాథా ! తుమింపుము. నీపాదపద్మియుఁడను, భక్తపరివరుఁడనుగా న న్నాశీర్వదింపుము. నీవే తల్లివి, నీవే తండ్రివి. నీవే మిత్రుఁడవు. నీవే బంధువుఁడవు. నీవే కులదైవమవు. సర్వము నాకు నీవే. జాగ్రత్స్వప్న సుషు ప్త్యవస్థలయందు మనోవాక్కాయ కర్మలచే నేఁ గావించిన సాంసర్గిక కర్మ మంతయు గణేశుఁడవగు నీకే యర్పించెదను. నానావిధపాపములను నాశనము గావించుకొనుటకై నీపాదతీర్థమును దలపై ధరించెదను. నీపాదోదకముఁ బానముచేసి సర్వాంతర్గతపాపములను నశింపఁజేసికొందును. ఓవిఘ్నేశా! నీద్వాదశాంగములను నామమంత్రములతో నర్చించెదను. నీమూర్ధమున, లలాటమున, దక్షిణకర్ణమూలమున, వామకర్ణమూలమున, కంఠమున, హృదయమున, దక్షిణబాహువున, వామబాహువున, నాభిదేశమున, కుక్షియందు, వామకుక్షియందు, పృష్ఠమున ని న్నర్చించి నీప్రసాదమును స్వీకరించి తరించెదను"

ఈవిధముగా మహోద్యోగి సంతతభక్తి సమన్వితుఁడు నగు గృత్సమదుఁడు దినదినము మూఁడు కాలములయందు గణేశబాహ్యపూజ చేసి తరించెను.

తండి మహర్షి

తపస్సు

పూర్వము తండి యనునొకబ్రాహ్మణుఁడుం డెను. ఆతఁడు బ్రహ్మచర్యనిష్ఠతో సకలవేదశాస్త్రము లను జదివి యోగ మెటఁగి జ్ఞానియై మహర్షియై ప్రఖ్యాతి గాంచెను. ఆతఁడు పదివేలసంవత్సరము లేకాగ్ర చిత్తుఁడై సమాధిస్థితి నుండి పరమశివు నారాధించెను. అంత నాతనియాంతరదృష్టికి పరమేశ్వరుఁడు కానరాఁగా నాతఁ డాతని నిట్లు ధ్యానించెను. "ఓపరమేశ్వరా!

సాంఖ్యవిదులు, యోగీశ్వరులు నెవ్వని నెల్లప్పుడు పరుఁ డని ప్రస్తుతించి, ప్రధానుఁ డని భావించి పురుషుఁ డని పూజించి, అధిష్ఠాత యని యర్చించి, ఈశ్వరుఁ డని యెన్ని, ఉత్పత్తి వినాశహేతు భూతుఁ డని యూహిం తురో ఆతఁడే నీవు. దేవాసురమహర్షులలో నిన్ను మించినవాఁడు లేఁడు. నీ వజుఁడవు. అనాదినిధనుఁడవు, విభుఁ డవు. ఈశానుఁడవు, అత్యంతసుఖివి, అనఘుఁడవు. అట్టి నిన్ను నే నమితభక్తియుక్తి శరణుచొచ్చెదను."

శివసాక్షాత్కారము

ఇట్లు నిర్మలముగ ధ్యానించిన తండిమహర్షికి శివుఁడు ప్రత్యక్షమయ్యెను. మహోగ్రతపస్సంపన్నుఁ డగు తండి యీశ్వరుని పదకమలములపై వ్రాలి శ్రద్ధాభయభక్తి యుక్తుఁడై "ఓసర్వేశ్వరా! నీవు పవిత్రులలోఁ బవిత్రుఁ డవు. దేవా! నీవు బుద్ధిమంతులలో బుద్ధిమంతుఁడవు. తేజోనిధివి. ఉత్తమతపోరూపుఁడవు. విశ్వావసుహిరణ్యాక్ష పురుహూతాదులకు నిత్యనమస్కారార్హుఁడవు. శుభప్రదుఁ డవు. జననమరణ ప్రవాహమునుండి తప్పించుకొన యతులు నీపాదము లనునావను బట్టి తరించి కృతకృత్యులై మోక్షమందుదురు. బ్రహ్మేంద్రాదులు, విష్ణ్వాదివిశ్వేదేవ తలు, మహర్షులే ని న్నెఱుఁగఁజాల రన్న నావంటివారి కేమి తెలియును? సమస్తము నీనుండి వచ్చి సమస్తము నీయందే ప్రతిష్ఠితమై యున్నది. నీవు కాల మను పేరి వాఁడవు; పురుషుఁడ వనఁబడుట నీవే. బ్రహ్మ మనఁగా

నీవే. అధిపౌరుష, అధ్యాత్మ, అధిభూత, అధిదైవతములు నీతనువు లని దేవతలు మహర్షులు మాత్ర మెఱుఁగుదురు. అధిలోక, అధివిజ్ఞాన, అధియజ్ఞములు నీవే. స్వర్గమోక్షములు నీవే. కామక్రోధములు నీవే. సత్త్వరజస్తమములు నీవే. ఊర్ధ్వాధోభాగములు నీవే. బ్రహ్మవిష్ణు మహేశ్వరులు నీవే. స్కందేంద్ర యమ వరుణాదులు, సూర్యా చంద్రమసులు, ధాతవిధాతలు నందఱు నీవే. పంచభూతములు, బుద్ధిమతి స్థితులు, సత్యాసత్యములు, భావాభావములు నీవే. ఇంద్రియేంద్రియార్థములు నీవే. నీవే పరబ్రహ్మవు, నీవే పరమపదమవు. నిత్యానందుఁడవు, నిత్యానందదాయివి నీవే. సర్వాత్మవు నీవు. సర్వదర్శివి నీవు. సర్వగుఁడవు నీవు. సర్వవిజ్ఞుఁడవు నీవు. దేహకర్తవు నీవు. దేహభర్తవు నీవు, దేహివి నీవు, దేహభుక్కువు నీవు, ప్రాణకర్త, ప్రాణభర్త, ప్రాణి, ప్రాణదుఁడు, ప్రాణిగతి సర్వమునీవే. ఆత్మవిజ్ఞులై ధ్యానపరులైనభక్తుల కధ్యాత్మగతివి నీవే. సకలభూతములకు నీవు శుభాశుభగతి ప్రదుఁడవు. నీవే జంతువులకు జననమరణములు కలిగించుచు, మహర్షులకు సిద్ధిప్రదుఁడవై, యోగుల కపవర్గదాతవై ఆత్మవేత్తలకుఁ గైవల్య మొసఁగువాఁడవై యున్నావు. భక్తియోగమున నిన్నుఁ దెలియువారలకు నిన్ను నీవ తెలుపుకొనుచున్నావు.

దేవాదిదేవా! నిన్నుఁ దెలిసికొన్నవారికి జననమరణములు కలుగవు. నిన్నుఁ దెలిసికొన్న నింకఁ దెలిసికొన

వలసినదే యుండదు. నీలాభమును గన్నపండితుఁ డేలాభ
మును గోరఁడు. సూక్ష్మ మగుపరమగతివి నీవు, నిన్నుఁ
బొందిన అక్షయము, అవ్యయము నగులాభ మగును.
సాంఖ్యులు, గుణతత్త్వజ్ఞులు, సూక్ష్మజ్ఞులు నిన్నుఁ దెలిసి
కొనియే బంధవిముక్తు లగుచున్నారు. వేదవిదులు వేదాంత
ప్రతిష్ఠితుఁడ వగువేద్యునిగా ని న్నెఱుంగుదురు. ప్రాణా
యామపరాయణులు ఓంకారరథము నెక్కి నిన్నుఁ బొందు
దురు. దేవయానులకు ద్వార మగునాదిత్యుఁడవు నీవే.
పితృయానము చేయువారికి ద్వార మగుచంద్రుఁడవు
నీవే, దిక్కులు నీవు. యుగములు నీవు. అయనములు నీవు.
మున్ను ప్రజాపతి నిన్నర్థించి కృతార్థుఁడయ్యెను. బహ్వృ
చులు తత్త్వకర్మమున ఋక్కులచే నిన్నే యనుశాసింతురు.
అధ్వర్యు లధ్వరములయందు నిన్నే యజుర్మయునిగను
త్రిధావేద్యునిగను నెంచి హోమ మొనర్తురు. శుద్ధబుద్ధు
లగుసామగులు సామములచే నిన్నే గాన మొనర్తురు.
ఆథర్వణు లగువిప్రులు నిన్నే ఋతముగను, సత్యముగను,
పరబ్రహ్మముగను కీర్తింతురు. రేయింబవళ్లు శ్రోత్రనేత్ర
ములుగా, షణ్మాసములు శిరోభుజములుగా, ఋతువులే
వీర్యముగా, మాఘమాసమే ధైర్యముగా, వత్సరములే
గుహ్యోరుపాదములుగా కాలరూపుఁడవు, మృత్యుయమ
హుతాశనరూపుఁడవు, గా నున్నవాఁడవు నీవే. సూర్యా
చంద్రమసులు, నక్షత్రగ్రహాములు, సప్తర్షులు, పదునా
లుగులోకములు, సత్తు, అసత్తు, అష్టప్రకృతులకుఁ బరమై

నది నీభాగమే. ఇదియే పరము, బ్రహ్మము, పరమపదము, పరమకాష్ఠ, పరమకళ, పరమసిద్ధి, పరమగతి, పరమశాంతి, పరమనిర్వృతి, తుష్టి, సిద్ధి, శ్రుతి, స్మృతి, భక్తుల కవ్యయ ప్రాప్తివి, అధ్యాత్మగతివి నీవే. జన్మమృత్యుజరాహీనులు కాఁగోరువిరాగధనులకు గతివి నీవే." అని నుతించెను.

ఈవిధముగా నుతించిన తండిమహర్షిభక్తికి మెచ్చి శివుఁడు "వత్సా! నీవు అక్షయుఁడవు, అవ్యయుఁడవు, దుఃఖరహితుఁడవు అగుదువుగాక! నీవు తేజశ్శాలివై, కీర్తియుతుఁడవై, జ్ఞానివై, ఋషిజనభూషితుఁడవు కాఁగలవు. నీపుత్రుఁడు సూత్రకర్తయై నెగడొందఁగలఁడు. ఇఁక, నీకు నావలనఁ గావలసిన దేమియో కోరుకొను"మని పలికెను అపుడు తండి యానందపరవశుఁడై "మహాదేవా! నీదయకంటె నాకుఁ గావలసిన దేమున్నది? సర్వకాలములయందును నాకు నీచరణభక్తి యనుగ్రహింపు"మని ప్రార్థించెను. పరమేశ్వరుఁ డానందించి యట్లే యని యంతర్ధాతుఁడయ్యెను. శివకటాక్షమునందిన పిదప, తండిమహర్షి యొకయాశ్రమమును నిర్మించుకొని యందు తపోధ్యానయుక్తుఁడై దినములు కడపుచుండెను.

తండి ఉపమన్యు ననుగ్రహించుట

ఉపమన్యుమహర్షి యొకప్పుడు తండిమహర్షి యాశ్రమమునకు విచ్చేసి యాతనిచే నతిథిసత్కారము లంది "మహానీయా!... నీవలనఁ బరమేశ్వరునిసహస్రనామ

ములు తెలిసికొన విచ్చేసితిని. తెలుపఁగోరుదు" నని ప్రార్థించెను. అంతఁ దండి భక్తిశ్రద్ధలతో శివుని ధ్యానించి యిట్లు చెప్పఁదొడఁగెను.

"పరమేశ్వరునినామములు తెలుపు మని మున్ను దేవతలు బ్రహ్మ నడుగ నతఁడు వారికి పదివేలనామము లను దెలిపెను. వానినుండి వేయినామము లెన్ని బ్రహ్మ స్వర్గవాసుల కొసంగెను. నేను వాని నెటింగి స్వర్గలోకము నుండి భూలోకమునకుఁ గొనివచ్చితిని. అందుచే భూలోక వాసు లీస్తవరాజము తండికృత మందురు. ఇది సర్వమంగళములను సమకూర్చినది. సర్వకల్మషములను నశింపఁజేయు నది. బ్రహ్మలకు బ్రహ్మ, పదులకుఁ బరుఁడు, తేజములకుఁ దేజము, తపములకుఁ దపము, శాంతములకు శాంతము, ద్యుతులకు ద్యుతి, దాంతులకు దాంతుఁడు, ధీమంతులకు ధీ, దేవతలకు దేవత, మహర్షులకు మహర్షి, యజ్ఞములకు యజ్ఞము, శివులకు శివుఁడు, రుద్రులకు రుద్రుఁడు, యోగులకు యోగి, కారణములకుఁ గారణము, నగుహారుని అష్టోత్తర సహస్రనామములు :

"స్థిరుఁడు, స్థాణువు, ప్రభువు, భీముఁడు, ప్రవరుఁడు, వరదుఁడు, వరుఁడు, సర్వాత్మ, సర్వవిఖ్యాతుఁడు, సర్వుఁడు, సర్వకరుఁడు, భవుఁడు, జటి, చర్మి, శిఖండి, సర్వాంగుఁడు, సర్వభావనుఁడు, హరుఁడు, హరిణాక్షుఁడు, సర్వభూతహరుఁడు, ప్రభుఁడు, ప్రవృత్తుఁడు, నివృత్తుఁడు,

నియతుఁడు, శాశ్వతుఁడు, ధ్రువుఁడు, శ్మశానవాసి, భగవంతుఁడు, ఖచరుఁడు, గోచరుఁడు, అర్దనుఁడు, అభివాద్యుఁడు, మహాకర్మి, తపస్వి, భూతభావనుఁడు, ఉన్మత్తవేషి, ప్రత్యక్షుఁడు, సర్వలోకప్రజాపతి..." మొదలుగాఁ గలవి.*

వీనిని జపించినవారు సర్వకామ్య సంసిద్ధి గాంచి ముక్తులగుదురు. తండి బ్రహ్మసద్మముఁ జేరి శివునారాధించి శివైక్యమునందెను.

---

*తండికృత శివసహస్రనామ స్తోత్రము :

శ్లో. స్థిర స్థాణుః ప్రభుర్భీమః ప్రవరో వరదో వరః
సర్వాత్మా సర్వవిఖ్యాత స్సర్వ స్సర్వకరో భవః
జటీ చర్మీ శిఖండీ చ సర్వాంగస్సర్వభావనః
హరశ్చ హరిణాక్షశ్చ సర్వభూతహరః ప్రభుః
ప్రవృత్తిశ్చ నివృత్తిశ్చ నియత శ్శాశ్వతో ధ్రువః
శ్మశానవాసీ భగవాన్ ఖచరో గోచరో ఽర్దనః
అభివాద్యో మహాకర్మా తపస్వీ భూతభావనః
ఉన్మత్త వేషః ప్రచ్ఛన్న స్సర్వలోక ప్రజాపతిః
మహారూపో మహాకాయో వృషరూపో మహాయశాః
మహాత్మా సర్వభూతాత్మా విశ్వరూపో మహాహనుః
లోకపా లోఽంతర్హితాత్మా ప్రసాదో నీలలోహితః
పవిత్రం చ మహాంశ్చైవ నియమో నియమాశ్రితః
సర్వకర్మా స్వయంభూత ఆదిరాదికరో విధిః
సహస్రాక్షో విశాలాక్ష స్సోమో నక్షత్రసాధకః

చంద్ర స్సూర్య శ్శనిః కేతు ర్గ్రిహో గ్రిహపతి ర్వరః
ఆది రంతో లయః కర్తా మృగబాణార్పణో ఽనఘః
మహాతపా ఘోరతపా అదీనో దీనసాధకః
సంవత్సరకరో మంత్రః ప్రమాణం పరమం తపః
యోగీ యోజ్యో మహాబీజో మహారేతా మహాబలః
సువర్ణ రేతా స్సర్వజ్ఞ సుబీజో బీజవాహనః
దశబాహుస్త్వనిమిషో నీలకంఠ ఉమాపతిః
విశ్వరూపస్వయం శ్రేష్ఠో బలవీరో బలోగణః
గణకర్తా గణపతిః దిగ్వాసాః కామఏవ చ
మంత్రవి త్పరమో మంత్రః సర్వభావకరో హరః
కమండలుధరో ధన్వీ బాణహస్తః కపాలవాన్
అశనీ శతఘ్ని ఖడ్గీ పట్టసీ చాయుధీ మహాన్
స్రువహస్త స్సురూప శ్చ తేజ స్తేజస్కరో నిధిః
ఉష్ణీషీ చ సువక్త్రీ శ్చ ఉదగ్రో వినత స్తథా
దీర్ఘశ్చ హరికేశశ్చ సుతీర్థః కృష్ణఏవ చ
శృగాలరూప స్సిద్ధార్థో ముండ స్సర్వశుభంకరః
అజశ్చ బహురూపశ్చ గంధధారీ కపర్ద్యపి
ఊర్ధ్వరేతా ఊర్ధలింగ ఊర్ధ్వశాయీ సభస్థ్సలః
త్రిజట శ్చీరవాసా శ్చ రుద్ర స్సేనాపతి ర్విభుః
అహశ్చరో నక్తంచర స్తిగ్మమన్యుస్సువర్చసః
గజహా దైత్యహా కాలో లోకధాతా గుణాకరః
సింహశార్దూలరూపశ్చ ఆర్ద్రచర్మాంబరావృతః
కాలయోగీ మహానాథ స్సర్వకామ శ్చతుష్పథః
నిశాచరః ప్రేతచారీ భూతచారీ మహేశ్వరః

బహుభూతో బహుధరః స్వర్భాను రమితో గతిః
నృత్యప్రియో నిత్యనర్తో నర్తక స్సర్వలాలసః
ఘోరో మహాతపాః పాశో నిత్యో2 నీహో నిరాలయః
సహస్రహస్తో విజయో వ్యవసాయో హ్యతంద్రితః
అధర్షణో ధర్షణాత్మా యజ్ఞహా కామనాశకః
దక్షయాగాపహరీ చ సుసహా మధ్యమస్తథా
తేజో2పహరీ బలహా ముదితో2 ర్థో2జితో వరః
గంభీరఘోషో గంభీరో గంభీరబల వాహనః
న్యగ్రోధరూపో న్యగ్రోధ వృక్షకర్ణస్థితి ర్విభుః
సుతీక్ష్ణదశనశ్చైవ మహాకాయో మహాసనః
విష్వక్సేనో హరి ర్యజ్ఞ స్సంయుగాపీడవాహనః
తీక్ష్ణతాప శ్చ హర్యశ్వ స్సహాయః కర్మకాలవిత్
విష్ణుప్రసాదితో యజ్ఞ సముద్రో బడబాముఖః
హుతాశన సహాయశ్చ ప్రశాంతాత్మా హుతాశనః
ఉగ్రతేజా మహాతేజా జన్యో విజయకాలవిత్
జ్యోతిషామయనః సిద్ధి స్సర్వవిగ్రహపవ చ
శిఖీ ముండీ జటీ జ్వాలీ మూర్తిజో మూర్ధగో బలీ
వైణవీ పణవీ తాళీ ఖేలీ కాలకటంకటః
నక్షత్రవిగ్రహమతిః గుణబుద్ధి ర్లయో2 గమః
ప్రజాపతి ర్విశ్వబాహు ర్విభాగ స్సర్వతోముఖః
విమోచన స్సుసరణో హిరణ్యకవచోద్భవః
మేఢ్రజో బలచారీ చ మహీచారీ స్తుతస్తథా
సర్వతూర్యనినాదీ చ సర్వవాద్యపరిగ్రహః
వ్యాళరూపో గుహావాసీ గ్రహమాలీ తరంగవిత్

త్రిదశఃకాలదృక్కర్మ సర్వబంధవిమోచనః
బంధన స్త్వసురేంద్రాణాం యుధి శత్రువినాశనః
సాంఖ్యప్రసాదో దుర్వాసా స్సర్వసాధుసిషేవితః
ప్రసక్తందనో విభాగజ్ఞో హ్యతుల్యో యజ్ఞభాగవిత్
సర్వవాస స్సర్వచారీ దుర్వాసా వాసవోఽమరః
హైమో హేమకరో యజ్ఞః సర్వధారీ ధరోత్తమః
లోహితాక్షో మహాక్షశ్చ విజయాక్షో విశారదః
సంగ్రహో నిగ్రహఃకర్తా సర్వచీరనివాసనః
ముఖ్యో ఽముఖ్యశ్చ దేహశ్చకాహళి స్సర్వకామదః
సర్వకాలప్రసాద శ్చ సుబలో బలరూపభృత్
సర్వకామవరశ్చైవ సర్వద స్సర్వతోముఖః
ఆకాశనిర్విరూపశ్చ నిపాతోహ్యవశః ఖగః
రౌద్రరూపోఽంశురాదిత్యో బహురశ్మి స్సువర్చసీ
వసువేగో మహావేగో మనోవేగో నిశాచరః
సర్వవాసీ శ్రియావాసీ ఉపదేశకరోఽకరః
మునిరాత్మా నిరాలోక స్సంభగ్నశ్చ సహస్రదః
పక్షీచ పక్షరూపశ్చ అతిదీప్తో విశాంపతిః
ఉన్మాదో మదనః కామో హ్యశ్వత్థోఽర్దకరో యశః
వామదేవశ్చ వామశ్చ ప్రాగ్దక్షిణ ఉదఙ్ముఖః
సిద్ధయోగీ మహర్షిశ్చ సిద్ధార్థ స్సిద్ధసాధకః
భిక్షుశ్చ భిక్షురూపశ్చ విపణో మృదురవ్యయః
మహాసేనో విశాఖశ్చ షష్టిభాగో గవాంపతిఃం
వ్రజజిహ్వాశ్చ విష్కంభీ చమూస్తంభనపవ చ
వృత్తావృత్తకర స్తాలో మధు ర్మధుకలోచనః
వాచస్పత్యో వాజసనో నిత్యమాశ్రితపూజితః

బ్రహ్మచారీ లోకచారీ సర్వచారీ విచారవిత్
ఈశాన ఈశ్వరః కాలో నిశాచారీ పినాకభృత్
నిమిత్తస్థో నిమిత్తం చ నంది ర్నందికరో హరిః
నందీశ్వరశ్చ సందీ చ నందనో నందివర్ధనః
భగహారీ నిహంతా చ కాలో బ్రహ్మ పితామహః
చతుర్ముఖో మహాలింగః చారులింగస్తథైవ చ
లింగాధ్యక్షస్సురాధ్యక్షో యోగాధ్యక్షో యుగావహః
బీజాధ్యక్షో బీజకర్తా అధ్యాత్మానుగతో బలః
ఇతిహాసస్సకల్పశ్చ గౌతమోఽథ నిశాకరః
దంభో హ్యదంభో వైదంభో వశ్యో వశకరః కలిః
లోకకర్తా పశుపతిః మహాకర్తా హ్యనౌషధః
అక్షరం పరమం బ్రహ్మ బలవాన్ శక్తఏవ చ.
నీతి ర్హ్యనీతి శ్శుద్ధాత్మా శుద్ధో మాన్యో గతాగతః
బహుప్రసాదస్సుస్వప్నో దర్పణోఽథ త్వమిత్రజిత్
వేదకారో మంత్రకారో విద్వాన్ సమరమర్దనః
మహామేఘనివాసీ చ మహాఘోరో వశీకరః.
అగ్నిజ్వాలో మహాజ్వాలో హ్యతిధూమ్రో హుతోహవిః
వృషణ శ్శంకరో నిత్యం వర్చస్వీ ధూమకేతనః
నీలస్తథాంగలుబ్ధశ్చ శోభనో నిరవగ్రహః
స్వస్తిదః స్వస్తిభావశ్చ భాగీభాగకరో లఘుః
ఉత్సంగశ్చ మహాంగశ్చ మహాగర్భపరాయణః
కృష్ణవర్ణ స్సువర్ణశ్చ ఇంద్రియం సర్వదేహినాం
మహాపాదో మహాహస్తో మహాకాయో మహాయశాః
మహామూర్ధా మహామాత్రో మహానేత్రో నిశాలయః
మహాంతకో మహాకర్ణో మహోష్ఠశ్చ మహాహనుః

మహానాసో మహాకంబు ర్మహాగీర్వ శ్మశానభాక్
మహావక్షో మహోరస్కో ప్యంతరాత్మా మృగాలయః
లంబినో లంభితోష్ఠశ్చ మహామాయః పయోనిధిః
మహాదంతో మహాదంష్ట్రీ మహాజిహ్వో మహాముఖః
మహానఖో మహారోమా మహాకేశో మహాజటః
ప్రసన్నశ్చ ప్రసాదశ్చ ప్రత్యయో గిరిసాధనః
స్నేహనో ఽస్నేహనశ్చైవ అజితశ్చ మహామునిః
వృషాకారో వృషకేతు రనలో వాయువాహనః
గండలీ మేరుధామా చ దేవాధిపతిరేవ చ
అథర్వశీర్ష స్సామస్య ఋక్సహస్రామితేక్షణః
యజుఃపాదభుజో గుహ్యః ప్రకాశో జంగమస్తథా
అమోఘార్థః ప్రసాదశ్చ అభిగమ్యస్సుదర్శనః
ఉపకారఃప్రియ స్సర్వః కనకః కాంచనచ్ఛవిః
నాభి ర్నందికరో భావః పుష్కరః స్థపతి స్థిరః
ద్వాదశస్త్రాసన శ్చాద్యోయజ్ఞో యజ్ఞసమాహితః
నక్తం కలిశ్చ కాలశ్చ మకరః కాలపూజితః
సగణో గణకారశ్చ భూతవాహనసారథిః
భస్మశయో భస్మగోప్తా భస్మభూత స్తురుర్గణః
లోకపాల స్తథాలోకో మహాత్మా సర్వపూజితః
శుక్ల స్త్రిశుక్ల సంపన్నః శుచిర్భూతనిషేవితః
అశ్రమస్థః క్రియావస్థో విశ్వకర్మమతిర్వరః
విశాలశాఖస్తామ్రోష్ఠో హ్యంబుజాల స్సునిశ్చలః
కపిలః కపిశ శ్శుక్ల ఆయుశ్చైవ పరో ఽపరః
గంధర్వో హ్యదితి స్తార్క్ష్య స్సువిజ్ఞాయ స్సుశారదః
పరశ్వధాయుధో దేవో హ్యనుకారీ సుబాంధవః

తుంబవీణో మహాక్రోధ ఊర్ధ్వరేతా జలేశయః
ఉగ్రో వంశకరో వంశో వంశనాదో హ్యనిందితః
సర్వాంగరూపో మాయావీ సుహృదో హ్యనిలో ఽనలః
బంధనో బంధకర్తా చ సుబంధనవిమోచనః
సయజ్ఞారి స్సకామారి ర్మహాదంష్ట్రో మహాయుధః
బహుధా నిందితశ్మర్వ శ్శంకరః శంకరోధనః
అమరేశో మహాదేవో విశ్వదేవ స్సురారిహా
అహిర్బుధ్నోఽనిలాభశ్చ చేకితానో హరిస్తథా
అజైకపా చ్చ కాపాలీ త్రిశంకు రజిత శ్శివః
ధన్వంతరి ర్ధూమకేతు స్స్కందో వైశ్రవణస్తథా
ధాతా శక్రశ్చ విష్ణుశ్చ మిత్ర స్త్వష్టా ధ్రువో ధరః
ప్రభావ స్సర్వగో వాయు రర్యమా సవితా రవిః
ఉషంగుశ్చ విధాతా చ మాంధాతా భూతభావనః
విభు ర్వర్ణవిభావీ చ సర్వకామగుణావహః
పద్మనాభో మహాగర్భ శ్చంద్రవక్త్రోఽనిలోఽనలః
బలవాం శ్చోపశాంతశ్చ పురాణః పుణ్యచంచరీ
కురుకర్తా కురూవాసీ కురుభూతో గుణౌషధః
సర్వాశయో గర్భచారీ సర్వేషాం ప్రాణినాం పతిః
దేవదేవ స్సుఖాసక్త స్సదసత్సర్వరత్నవిత్
కైలాసగిరివాసీ చ హిమవద్గిరి సంశ్రయః
కూలహారీ కూలకర్తా బహువిద్యో బహుప్రదః
వణిజో వర్ధకీ వృక్షో వకుళ శ్చందనచ్ఛదః
సారగ్రీవో మహాజత్రు రలోలశ్చ మహౌషధః
సిద్ధార్థకారీ సిద్ధార్థ శ్ఛందోవ్యాకరణోత్తరః
సింహనాద స్సింహదంష్ట్రః సింహగ స్సింహవాహనః

ప్రభావాత్మా జగత్కాలః కాలో కోకహిత స్తరుః
సారంగో నవచక్రాంగః కేతుమాలీ సభావనః
భూతాలయో భూతపతిః అహోరాత్ర మనిందితః
వాహితా సర్వభూతానాం నిలయశ్చ విభు ర్భవః
అమోఘ స్సంయతో హ్యశ్వో భోజనః ప్రాణధారణః
ధృతిమాన్ మతిమాన్ దక్షుః సత్కృతశ్చ యుగాధిపః
గోపాలీ గోపతి ర్గ్రామో గోచర్మవసనో హరిః
హిరణ్యబాహుశ్చ తథా గుహాపాలః ప్రవేశకః
ప్రకృష్టారి ర్మహాహర్షో జితకామో జితేంద్రియం
గాంధారశ్చ సువాసశ్చ తపస్సక్తో రతిర్ధనః
మహాగీతో మహానృత్యో హ్యప్సరోగణసేవితః
మహాకేతు ర్మహాధాతు ర్నైకసానుచరశ్చలః
ఆవేదనీయ ఆవేశః సర్వగంధసుఖావహః
తోరణ స్తారణో వాతః పరిధీపతి ఖేచరః
సంయోగో వర్ధనో వృద్ధో హ్యతివృద్ధో గుణాధికః
నిత్యఆత్మా సహాయశ్చ దేవాసురపతిః పతిః
యుక్తశ్చ యుక్తబాహుశ్చ దేవో దివిసుపర్వణః
అషాఢశ్చ సుషాఢశ్చ ధ్రువోఽథ హరిణో హరః
వపురావర్త మానేభ్యో వసుశ్రేష్ఠో మహాపథః
శిరోహరి విమర్శశ్చ సర్వలక్షణలక్షితః
అక్షశ్చ రథయోగీ చ సర్వయోగీ మహాబలః
సమామ్నాయోఽ సమామ్నాయ స్తీర్థదేవో మహారథః
నిర్జివో జీవనో మంత్ర శ్శుభాక్షో బహుకర్కశః
రత్నప్రభూతో రక్తాంగో మహార్ణవనిపానవిత్
మూలం విశాలో హ్యమృతో వ్యక్తావ్యక్త స్తపోనిధిః

ఆరోహణోఽధిరోహశ్చ శీలధారీ మహాయశాః
సేనాకల్పో మహాకల్పో యోగో యోగకరో హరిః
యుగరూపో మహారూపో మహానాగహనో వధః
న్యాయనిర్వపణః పాదః పండితో హ్యచలోపమః
బహుమాలో మహామాల శ్శశీహరిసులోచనః
విస్తారో లవణః కూప స్త్రియుగ స్సఫలోదయః
త్రినేత్రశ్చ విషణ్ణాంగో మణివిద్ధో జటాధరః
బిందుర్విస్వర్గ స్సుముఖః శర స్సర్వాయుధస్సహ్యః
నివేదనస్సుఖాజాతః సుగంధారో మహాధనుః
గంధపాలీ చ భగవాన్ ఉత్థానః సర్వకర్మణామ్
మంథానో బహులో వాయుః సకల స్సర్వలోచనః
తలస్తాలః కరస్థాలీ ఊర్ధ్వసంహననో మహాన్
ఛత్రం సుచత్రో విఖ్యాతో లోకస్సర్వాశ్రయఃక్రమః
ముండో విరూపో వికృతో దండీకుండీ వికుర్వణః
హర్యక్షః కకుభో వజ్రీ శతజిహ్వ స్సహస్రపాత్
సహస్రమూర్ధా దేవేంద్ర స్సర్వదేవమయో గురుః
సహస్రబాహు స్సర్వాంగః శరణ్య స్సర్వలోకకృత్
పవిత్రం త్రికకున్మంత్రః కనిష్ఠః కృష్ణపింగళః
బ్రహ్మదండ వినిర్మాతా శతఘ్ని పాశశక్తిమాన్
పద్మగర్భో మహాగర్భో బ్రహ్మగర్భో జలోద్భవః
గభస్తి ర్బ్రహ్మకృద్బ్రహ్మీ బ్రహ్మ విద్బ్రాహ్మణో గతిః
అనంతరూపో నైకాత్మా తిగ్మతేజా స్స్వయంభువః
ఊర్ధ్వగాత్మా పశుపతి ర్వాతరంహా మనోజవః
చందనీపద్మనాళాగ్ర స్సురభ్యుత్తరణోనరః
కర్ణికారమహాస్రగ్వీ నీలమౌళిః పినాకభృత్

ఉమాపతి రుమాకాంతో జాహ్నవీ భృ దుమాధవః
వరో వరాహో వరదో వరేణ్య స్సుమహాస్వనః
మహాప్రసాదో దమనః శత్రుహా శ్వేతపింగళః
ప్రీతాత్మా పరమాత్మా చ ప్రయతాత్మా ప్రధానధృత్
సర్వపార్శ్వముఖ స్త్ర్యక్షో ధర్మసాధారణో వరః
చరాచరాత్మా సూక్ష్మాత్మా అమృతో గోవృషేశ్వరః
సాధ్యర్షి ర్వసురాదిత్యో వివస్వాన్ సవితాఽ మృతః
వ్యాపస్సర్గస్సుసంక్షేపో విస్తరః పర్యయోనరః
ఋతు స్సంవత్సరో మాసః పక్ష స్సంఖ్యా సమాపనః
కళా కాష్ఠా లవా మాత్రా ముహూర్తాహ ఃక్షపాక్షణాః
విశ్వక్షేత్రం ప్రజాబీజం లింగమాద్యస్తుతిర్గమః
సదసద్వ్యక్త మవ్యక్తం పితా మాతా పితామహా ఃక
స్వర్గద్వారం ప్రజాద్వారం మోక్షద్వారం త్రివిష్టపమ్
నిర్వాణం హ్లాదనం చైవ బ్రహ్మలోకః పరాగతిః
దేవాసురవినిర్మాతా దేవాసురపరాయణః
దేవాసురగురుర్దేవో దేవాసురనమస్కృతః
దేవాసురమహామాత్రో దేవాసురగణాశ్రయః
దేవాసురగణాధ్యక్షో దేవాసురగణాగ్రణీః
దేవాదిదేవో దేవర్షి ర్దేవాసురవరప్రదః
దేవాసురేశ్వరో విశ్వో దేవాసురమహేశ్వరః
సర్వదేవమయోఽ చింత్యో దేవతాత్మా త్మసంభవః
ఉద్భి త్త్రివిక్రమో వైద్యో విరజో నీరజోఽ మరః
ఈడ్యో హస్తీ శ్వరో వ్యాఘ్రో దేవ సింహో నరర్షభః
విబుధోఽ గ్రివర స్సూక్ష్మ స్సర్వదేవ స్తపోమయ ఃక
సుయుక్త శ్శోభనో వజ్రీ ప్రాసానాం ప్రభవోఽ వ్యయ ఃక

V.R. NELLAMEMORIAL LIBRARY
V.R. NARLA
ACC. No

గుహః కాంతో నిజస్సర్గః పవిత్రం సర్వపావనః
శృంగీ శృంగప్రియో బభ్రూ రాజరాజో నిరామయః
అభిరామస్సురగణో విరామస్సర్వసాధనః
లలాటాక్షో విశ్వదేవో హరిణో బ్రహ్మవర్చసః
స్థావరాణాం పతిశ్చైవ నియమేంద్రియ వర్ధనః
సిద్ధార్థ స్సిద్ధభూతార్థో చింత్యస్సత్యవ్రత శ్శుచిః
వ్రతాధిపః పరంబ్రహ్మ భక్తానుగ్రహకారకః
విముక్తో ముక్త తేజాశ్చ శ్రీమాన్ శ్రీవర్ధనో జగత్.

(మహాభారతము. ఆనుశాసనికపర్వము.)

LIBRARY

మృకండు మహర్షి

జననము

మహానుభావుఁడగు మృగశృంగమహర్షి తప
శ్శక్తిచేఁ జనిపోయిన సువ్రత్తను ఆమెచెలికత్తెలను మరల
బ్రతికించెను. సువృత్తతండ్రి యగునుచథ్యుఁడు తనకూఁ
తును సువృత్త నాతని కిచ్చి పరిణయము చేయు సమయ
మున నామె మువ్వురుచెలికత్తెలు విచ్చేసి మృగశృంగునితో
"మహాత్మా! నీవు మాకుఁ బ్రాణదానము చేసిననాఁడే
నిన్ను మాకుఁ బతిగా మేము వరించియుంటిమి. మమ్మిన్ని

నీవు వివాహ మాడుము. నీకు మేలు కలుగును. లేకున్న మేము మాప్రాణములు విడుతు"మని పలికిరి. మృగశృంగ మహర్షి యేమి చేయుటకును బాలుపోక డొలాందోళిత మనస్కుడై యుండగా వ్యాసమహర్షి విచ్చేసి వారి నల్వురను బరిణయమాడు మని మృగశృంగుని హెచ్చరించెను. ఆతని యాదేశము ననుసరించి మృగశృంగుడు వారినల్వురను వివాహమాడి ధర్మయుక్తముగా గృహస్థ ధర్మమును నిర్వర్తించుచుండెను.

సువృత్తయు, నామెచెలికత్తెలు సవతులు నగు కమల, విమల, సురస యనువారును దోబుట్టువుల వలె మెలగుచు, నించుకయు నీర్ష్యాద్వేషములు లేక మృగశృంగమహర్షి నెల్లవిధముల సేవామూలమున సంతోష పెట్టుచుండిరి. ఆతడును వారియెడ సమానప్రేమను జూపుచు నందఱ నానందపఱచు చుండెను. సురూప సుగుణసుందరు లగు నాయిందువదనల గూడి మహనీయ తపోనిధి యగు మృగశృంగుడు తపస్స్వాధ్యాయనిష్ఠ నేమఱక, అతిథ్యభ్యాగతపూజ గావించుచు, ఇష్టోపభోగ ములఁ దాను దనిసి భార్యలఁ దనుపుచు సారహీన మగు సంసారమును మిగుల సారవంత మొనరించుచుఁ గడపు చుండఁగా నాతనిభార్యలు నలువురు నొక్కసారిగా గర్భ ములు ధరించిరి. చెట్టునకుఁ గాయ, మొక్కకుఁ బూవు, ఆవునకు దూడ మిక్కిలియంద మిచ్చును. ఆదేవిధమున

నతిశయ రూప సౌభాగ్యములకుఁ బతిసేవాపరాయణతకు వినయవిధేయతలకు ఫలము స్త్రీకి సుపుత్రోదయమే. పవిత్ర వివాహోదర్కము పావన సంతానమేకదా!

నవమాసములు నిండినపిదప సువృత్తాసాధ్వి యొక సుపుత్రుని గాంచెను. ఆతని జన్మకాల లగ్నాదులఁ బరిశీలించి త్రికాలవేది యగు మృగశృంగమహర్షి "భవిష్యత్కాలమున మృగములు కండూతి వాయఁ దపోనిష్ఠాగరిష్ఠుండగు నాతనిదేహంబును దమ చేహంబులతో రాచికొను నవెడి యర్థంబు సూచితంబుగా నాపుత్రునకు మృకండుఁ డను నామకరణము చేసెను. అపుడే మిగిలిన మువ్వురు భార్యలు ప్రసవించి మువ్వురుపుత్రులను గాంచిరని విని మృగశృంగమహర్షి వారిలోఁ గమల కొడుకునకు ఉత్తముఁ డనియు, విమలకొడుకునకు సుమతి యనియు, సురస కొడుకునకు సుప్రతుఁ డనియు నామకరణము చేసెను.

బాల్యము

కాలక్రమమున శుక్లపక్ష చంద్రులవలె నాబాలురు నల్వురు పెరిగి యుపనీతు లైనపిదపఁ దండ్రి వారికి నాలుగువేదములు సాంగోపాంగముగా నేర్పి సకలవిద్యలు చదివించి విద్వాంసులఁ గావించెను. వారిలో మృకండుఁ డందఱికన్న నెక్కుడు మేధగలిగి గుణవిద్యాగురుశీలముల

మిగిలినవారికి మిన్నయై యుండెను. విద్యావివేక వినయ విధేయు లగు పుత్రులు నల్వురు తల్లులకుఁ దండ్రికి సేవ చేయుచు విద్యావైభవమున వెలుఁగొందుచుండ మృగ శృంగమహర్షి కాంచి తనజన్మము ధన్యమైనదిగా భావించెను.

మానవదేహములు కాలపరిణామ శీలములు. నేఁడు పొత్తిళ్ళలో నొదిఁగియున్న బిడ్డ ఱేపు క్రీడాసక్తుఁడగు బాలుఁడు. నేఁటిబాలుఁడు ఱేపు తరుణీసక్తుఁడగు యువకుఁడు. నేఁటియువకుఁడు ఱేపు జరాజాడ్య పీడితుఁడగు ముదివగ్గు. నిగనిగలాడు సోయగమున నెగడు నేఁటి కురులు ఱేపు చూడ నసహ్యాకరము లగు పలితకేశములు.

తనయనుంగు బిడ్డలు పెరిగి పెద్దవారగుచు విద్యా బుద్ధులు గఱచి విలసిల్లుచుండఁ జూచిన మృగశృంగుఁడు వారికి వివాహములు కావించి వారిని గృహస్థుల నొనరింపఁ గాంక్షించెను. మానవకాంక్షలు చిత్రవిచిత్రములు. బిడ్డలు లేనిచో బిడ్డలకొఱకుఁ గాంక్ష, పుట్టినబిడ్డ పెరిగి పెద్దవాఁడై విద్యాబుద్ధులు గఱవవలయు నసుకాంక్ష. ఆపిదపఁ గోడలిని జూడఁ గాంక్ష. పిమ్మట నాకోడలి కడుపున నొకకాయ కాచినఁ జూడఁ గాంక్ష. ఒకకాంక్ష కోటికాంక్షలఁ బుట్టించుట కాంక్షాస్వభావము గదా!

వివాహము

మృకండునకు యుక్తవయస్సు రాగానే యాత నికి ముద్గలమహర్షి కుమారిక యగుమరుద్వతిపై మక్కువ కలిగెను. ముద్గలుఁ డమితానంద మంది మరుద్వతిని మృకండుని కిచ్చి వివాహము చేయ నంగీకరించెను. మృగ శృంగుఁ డానందించెను. పిదప నొకశుభ ముహూర్తమున మరుద్వతీమృకండులవివాహ మతివైభవముగా జరిగెను. అట్లే మృగశృంగమహర్షి యితరపుత్రులలో ఉత్తముఁడు కణ్వుఁ డనువానికూఁతు రగుకుశను, సుమతి సుమతి యనువానికూఁతు రగుసత్యను, సుత్రతుఁడు పృథుపుత్రిక యగుప్రియంవదను అగ్నిసాక్షిగా వివాహమాడిరి. ఇట్లు మృగశృంగునిపుత్రులు వివాహితులై గృహస్థాశ్రమములఁ బ్రవేశించి శమదమాదులు గలిగి సత్యవర్తనులై శాశ్వత కీర్తి గడించిరి.

ఇట్లుండఁగా మరుద్వతీమృకండులకుఁ దక్క మిగి లినవా రందఱకు సంతానము కలిగెను. మృగశృంగుఁడు కొడుకులపైఁ గోడండ్రపై సంసారభారమును మోపి తాను భార్యతోఁ గూడి తపఃపరుఁడు తీర్థయాత్రా సక్తుఁడు నయి వానప్రస్థాశ్రమమును నడపి తుదకు శాంతి యుతుఁడు సర్వభూతాంతరాత్ముఁడు నయి జీవములు వాసెను.

సంతతికై మృకండుని తపస్సు

మృకండుఁడు తనకు సంతతి కలుగ లేదని వంత చెంది భార్యను నలువురుతల్లులను వెంటఁ గొని తీర్థయాత్రకు బయలుదేఱెను. క్రమముగా నాతఁడు వారితో విశ్వేశ్వరరాజధాని యగుకాశీపురమును జేరి గంగాస్నానాదికమును యథావిధిగ నెఱవేర్చి డుంఠివిఘ్నేశ్వర సమీపమునఁ దనపేర నొకశివలింగమును ప్రతిష్ఠచేసెను. అట్లే యాతనితల్లులు నల్వురును దమతమపేర సువృత్తేశ్వర, కమలేశ్వర విమలేశ్వర సురసేశ్వరలింగములను ప్రతిష్ఠించిరి. మరుద్వతి తనపేర మరుద్వతీశ్వరలింగమును ప్రతిష్ఠించెను. వీర లంద అతిభక్తిశ్రద్ధాన్వితులై లింగప్రతిష్ఠాపన చేయుటచే నాలింగము లనంతశక్తిసంపన్నము లయ్యెను. మృకండీశ్వరసందర్శనమున సర్వకార్యసిద్ధి యగును. సువృత్తేశ్వరదర్శనమున మంచిశీలము సర్వకార్యములయందు విఘ్నము లేకుండుట గల్గును. కమలేశ్వర దర్శనమున సర్వకామ్యసిద్ధియు, విమలేశ్వరలింగదర్శనమున విమలజ్ఞానము. మరుద్వతీశ్వరదర్శనమున జన్మరాహిత్యము సంభవించును.

ఈప్రకారము మృకండుమహర్షి కాశీనగరమున వారితో నొక్కసంవత్సర ముండి శివప్రీతికరముగా మహా తపస్సు చేసెను. అంత నొకనాఁడు మృకండునితల్లులు వృద్ధలగుట విశ్వేశ్వరునికిఁ బ్రదక్షిణలు చేయుచుఁ బడిపోయి

ప్రాణములు విడుచువేళ విశ్వేశ్వరుఁడు వారికిఁ దారక మంత్రోపదేశము చేసి వారిని గైలాసమునకుఁ దీసికొని పోయెను. మృకండుమహర్షి తల్లుల కూర్ధ్వదైహికక్రియ లెల్లఁ గావించి మాత్యాణవిముక్తుఁ డయ్యెను.

వర ప్రసాదము

పిదప మరుద్వతీమృకండులు కాశిలోనే యుండి నిత్యము గంగాస్నానము గావించుచు భక్తితాత్పర్యము లతో విశ్వేశ్వరునిగూర్చి మహాతపము చేసిరి. అంతఁ గొంత కాలమునకు విశ్వేశ్వరుఁడు మృకండునిపై దయదలఁచి ప్రత్యక్షమై వరము కోరుకొను మనెను. మృకండుఁడు శివుని దన కొకపుత్రు నిమ్మని గోరుకొనెను. విశ్వేశ్వరుఁ డాతనితో "ఓయీ! మిక్కిలి గుణవంతుఁడై పదునా ఱేండ్లుమాత్రము బ్రదుకుకొడుకు కావలయునా? లేక గుణహీనుఁడై చిరంజీవి యగుకొడుకు కావలయునా? తెల్పు" మనెను. అంత మృకండుఁడు "దేవా! అల్పాయువైనను సుగుణవంతుఁ డగుసుతునే యి" మ్మని ప్రార్థించెను. శివుఁ డట్లే యని యంతర్ధానమయ్యెను.

మార్కండేయ జననము

అంతఁ గొంతకాల మైనపిదప మృకండుని దయ వలన మరుద్వతి గర్భమును ధరించెను. పెన్నిధిఁ గన్న పేదలవలెఁ జిరకాలమున కాయదృష్టముపట్టిన యాజాయా పతుల యానందమునకు మేర లేకుండెను. నవమాసములు

నిండినపిదపఁ గాలవిదులు స్తుతి యొనర్పఁ దగిన సుము హూ ర్తమున మరుద్వతి యొకసుపుత్రుని గాంచెను. అపు డాకాశము నుండి పుష్పవర్ష ము కురిసెను; దేవదుందుభులు మ్రోఁగెను దశదిశలు, నదులు ప్రసాదము లయ్యెను; వ్యాసమహర్షి శిష్య సమేతుఁడై యచటికి విచ్చేసి, దేవ తలు జయజయధ్వానము లొనరించుచుండ జాతక ర్మాదిక మును నడపి యాబాలునికి మార్కండేయుఁ డని పేరి డెను. మృకండుఁ డపరిమి తానందము నంది వ్యాస భగ వానుని పాదములపై వ్రాలి యలభ్యయోగ మగు నాతని దర్శనమునకుఁ గృతజ్ఞతఁ దెలిపి యాతని ననేక విధముల నర్చించెను. పిదప వ్యాసుఁడు బాలు నాశీర్వ దించి యామహాయునిని గన్న దంపతుల నభినందించి వెడలిపోయెను.

పిదప, బాలచంద్రునివలెఁ బెరుగు మార్కండే యున కైదవయేఁడు రాఁగానే మృకండుమహర్షి యుప నయన మొనరించి వేదవేదాంగములను బోధించెను. పూర్వజన్మ సంస్కారము కతమున నాతఁ డఖిలవేదముల నచిరకాలమునసే నేర్చెను. ఇట్లుండఁ గాలము పరుగి డెను. మార్కండేయునకుఁ బదునాఱవయేఁడు వచ్చెను. మరుద్వతీ మృకండు లిది కారణ మని తెలుపక కన్నీరు మున్నీరుగా నేడ్చుచు దిగులుపడుటఁ గాంచిన మార్కం డేయుఁడు తలిదండ్రులకు మ్రొక్కి వారివంతకుఁ గల కారణముఁ దెలుపుఁ డని ప్రార్థించెను. చెప్పలేక చెప్పలేక

చెప్పఁ దప్పక మృకండుమహర్షి యా వద్విషయము మార్కండేయునికిఁ జెప్పెను. మార్కండేయుఁ డావం తయుఁ జింతింపక ధైర్యయుతుఁడై చిఱునగవుతో "తండ్రీ! భయపడకుఁడు. నేను శివుని గొలిచి చావు గెలి చెదను" అని పలుక దీనదృక్కులతో నాతలిదండ్రు లక్కుమారు నక్కులఁ జేర్చుకొని "తథా" స్తని వలికిరి.

మఱియు:

"కాలపాశంబుచేఁ గట్టఁగాఁ బడియున్న
శ్వేతకేతుపును రక్షించినాఁడు
ప్రళయాగ్నివలెఁ బ్రజ్వరిలుకాలకూటంబుఁ
గ్రోలి ముజ్జగములఁ బ్రోచినాఁడు
ధట్టించి యరకాలఁ దన్ని మిత్తిని శిలా
దునితనూజాతుని మనిచినాఁడు
జాలకారకుఁ డైన జాలంధరుని మక్క
డంచి దేవతలఁ బాలించినాఁడు

త్రిపురదైత్యుల భస్మీకరించి విష్ణు
బాణమున, సాధువులను గాపాడినాఁడు
ధర్వితాంధక గర్వ విధ్వంసకుండు
శిక్షిత మనోభవుం డిందుశేఖరుండు.

అట్టిశరణాగత రక్షకుఁ డగు శంకరుఁడె నిన్ను రక్షించు"
నని యాశీర్వదించిరి.

మృత్యుంజయము

మార్కండేయుఁ డట్లు తలిదండ్రుల దీవనలఁ బడసి దక్షిణసముద్రతీరమునఁ దన పేర శివలింగమును బ్రతిష్ఠించి యచట మాఘస్నానము చేసి శుచియై మార్కండేయ లింగమునకుఁ ద్రికాలపూజ చేసి పూజావసానమున నానంద పులకాంకిత గాత్రుఁడై నాట్య మొనర్చి శివస్తోత్రము గావించుచుండెను. అంతలో నాతని కాయువు చెల్లుటచే నతిభయంకర మగు కోరలుగల నోటితో, అంజనపర్వతము వంటి మేనితో, భీకరాయుధపాణియై, సర్పవృశ్చిక రోమ చయముతో, నిప్పులు రాలు కన్నులతో క్రూరదృష్టితో, కోపముతో, మృత్యుదేవత భృత్యగణము తన్ను వెన్నంటి యుండ యముఁడు విచ్చేసి తనకాలపాశమును మార్కం డేయుని మెడకుఁ దగిలించి బలముగ లాగెను. అపుడు మార్కండేయుఁ డాలింగమును గట్టిగాఁ గౌఁగిలించుకొని యముని జూచి "ఓయీ! శివస్తోత్రము పూర్తియగువఱకు నాఁగుము. తరువాత నేనే వచ్చెద" ననెను. అంత యముఁడు "ఓయీమూఢా! కాలమతీతు లోపలనే నరుఁడు చేయవలసినకృత్యములు చేసియుండవలెఁ గాని యయుఁ డాపను లగువఱ కాఁగునా? నరుఁడు పూర్వ వయస్సుననే ధర్మము చేసికొనవలయును; అట్లు కాక వార్ధకమున మొదలుపెట్టినవాఁడు తుది నెగ్గఁగలఁడా? మాసాష్టకము శ్రమపడినవాఁ డేఁడాది సుఖపడును. పగటి వేళఁ గార్యము సాధించుకొన్న రాత్రి హాయిగా నిద్రింప

వచ్చును పూర్వవయసున ధర్మకర్మము లొనరించినయెడల వార్ధకమున సుఖంపవచ్చును ఱేపటిపని నేఁడే చేసికొన వలయును. మధ్యాహ్నపుఁ బని ప్రొద్దుచే చేసికొనవల యును. కాలము మూడనివాఁడు కోటిబాణములచేఁ గొట్టఁబడినను జావఁడు. కాలము మూఁడినవాఁడు గడ్డి పఱక తగిలినను జచ్చును. కోటిమంది చక్రవర్తులు వేయి మంది యింద్రులు నాచేఁ జచ్చిరి. ఇఁక నీవు నాకొక లెక్కయా" యని తర్జింప మార్కండేయుఁ డాతని కిట్లనియెను. "ఓయీ! శంకరస్తవమున కడ్డు వచ్చినవాఁడు మడియఁగలడు. మఱియు శివభక్తులకు శివుఁడే శాస్త. నీవు గావు. శివభక్తుల కాపదలు రావు. శంకరుని కింకరులను దాఁకుటకు బ్రహ్మాదులకేని శక్యముకాదు పొమ్ము" అమాటలు విని యముఁడు మండిపడి యాతనిని ప్రేంగి వేయ నోరు తెఱవఁగనే యాలింగమునుండి శివుఁడు ప్రావిర్భవించి యము నొక్క తన్నుఁ దన్నెను. దానితో నాతఁ డామడదూరమునఁ బడిపోయెను.

శివస్తుతి

మార్కండేయుఁ డత్యంతభక్తి సంభరితుఁడై పరమేశ్వరు నిట్లు స్తుతించెను :

"మత్తకోకిల :

బాలచంద్రకళావిభూషణ భాసమాన కపర్దునిన్
వ్యాళరాజగుణోపపన్న సువర్ణశైల శరాసనున్
నాళికేక్షణబాణునిన్ గణనాథునిన్ త్రిపురఘ్ననిన్
గాలకాలుని జొచ్చితిన్ ననుఁ గాలుఁ డేమి యొనర్చెడిన్?

శైలరాజ సుతాపరిష్కృత చారువామ కళేబరున్
హేళిలోచనహారి నీక్షణ నిర్మితాఖిల లోకునిన్
బాలితావనపాత్రునిఁ ముని భావనీయ చరిత్రునిన్
గాలకాలుని జొచ్చితిన్ ననుఁ గాలుఁ డేమి యొనర్చెడిన్?

వ్యాళభూషణ భూషితాంగుని నార్తలోక శరణ్యునిన్
ఫాలలోచన దగ్ధకాముని భస్మదిగ్ధ శరీరునిన్
శూలపాణి నశేషదుష్టనిషూదనవ్రత దీక్షితున్
గాలకాలుని జొచ్చితిఁ ననుఁ గాలుఁ డేమి యొనర్చెడిన్?

నాళికాసన విష్ణు నిర్జర నాయకాద్యఖిలద్య స
త్పాళిసేవిత పాదపద్ముని దక్షయజ్ఞ విభంజనున్
ఘాళితప్రణతాఘపంకుని సర్వలోక మహేశునిన్
గాలకాలుని జొచ్చితిఁ ననుఁ గాలుఁ డేమి యొనర్చెడిన్?

నీలలోహితమూర్తి నుగ్రుని నిత్యునిన్ బ్రళయానలా
భీలరూప వినాశితాంబుజపేశికోటి సహస్రు ను
ద్వేలశక్తి ననశ్వరోర్ధ్వగతి ప్రదాత నమేయునిన్
గాలకాలుని జొచ్చితిన్ ననుఁ గాలుఁ డేమి యొనర్చెడిన్.

బాలిశావిదిత ప్రభావునిఁ బంచవక్త్రుని రౌప్య గో
త్రాలయస్థితి సౌఖ్యవేది ననాది నవ్యయునిన్ విప
జ్జ్వాలతూల సమీరునిన్ గజచర్మధారి నలభ్యునిన్
గాలకాలుని జొచ్చితిన్ ననుఁ గాలుఁ డేమి యొనర్చెడిన్?

శ్వేళపాయిని మృత్యుజేతను సిద్ధిదాత నశేష రు
క్సాల దాహదవాగ్ని నాశ్రితకల్పశాఖి నజుఁ దిశా
చేలునిన్ భగవంతునిన్ గుణసింధువున్ బరమాత్మునిన్
గాలకాలుని జొచ్చితిన్ ననుఁ గాలుఁ డేమి యొనర్చెడిన్?

కాళికాహృదయాబ్జ భానునిఁ గామితార్థదునిన్ మహా
కాలునిన్ భవరోగవైద్యునిఁ గర్మపాదపమూల ని
ర్మూలన శమునిన్ గుణత్రయ రూపునిన్ గరుణానిధిన్
గాలకాలునిఁ జొచ్చితినే ననుఁ గాలుఁ డేమి యొనర్చెడిన్.

కాళ్లు పట్టుకొంటిఁ గాలకంఠునిఁ గలా
మూర్తి నఖిలగురుని మోక్షకరునిఁ
ద్రిభువనాధిపతిని దేవాదిదేవుని
మృత్యు వేమి చేయు నింక నన్ను?

కాళ్ళు పట్టుకొంటిఁ గాలాగ్ని రుద్రుని
వృషభవాహనుని గిరీశు నజునిఁ
జండికాంతరంగ సరసీరు హోర్కుని
మృత్యు వేమి చేయు నింక నన్ను?

కాళ్ళు పట్టుకొంటి గంగాధరుని మహా
నటుని శివుని దుష్టనాశకరుని
భక్తరక్షకునిఁ గపాలిని శూలిని
మృత్యు వేమి చేయు నింక నన్ను?

కాళ్ళు పట్టుకొంటిఁ గైలాసనాథుని
సృష్టి రక్షణప్రణష్టికరుని
సర్వభూత పతిని సర్వేష్టదాతను
మృత్యు వేమి చేయు నింక నన్ను?*

---

* ఈపద్యములు శ్రీ. శే. పిసుపాటి చిదంబరశాస్త్రిగారి పద్మపురాణము ఉత్తరఖండము లోనివి. వీనికి సంస్కృత మూల శ్లోకములు:

శ్లో. రత్నసాను శరాసనం రజతాద్రి శృంగనికేతనం
శింజినీకృత పన్నగేశ్వర మచ్యుతానల సాయకమ్
క్షిప్రదగ్ధ పురత్రయం త్రిదశాలయై రభివందితం
చంద్రశేఖర మాశ్రయే మమ కిం కరిష్యతి వై యమః.

అని యెలుఁగెత్తి ప్రార్థించెను. శివుఁ డాతనిభక్తి మెచ్చుకొని యాతనికి దీర్ఘాయువు త్రికాలజ్ఞత దివ్యశక్తినొసంగి యదృశ్యుఁ డయ్యెను.

మార్కండేయుఁ డింటి కేఁగి తన్నుఁ దలపోయు తల్లిదండ్రుల కావృత్తాంత మంతయుఁ దెలిపి వారి నానందాబ్ధి నోలలాడించెను. అట్టి మహామహుని బుత్రరత్న ముగాఁ గన్నందుల కపరిమితానందమునఁ జిరకాలము జీవించి శివకటాక్షమున నాపుణ్యదంపతులు శివసాయుజ్య మందిరి,

పంచపాదప పుష్పగంధి పదాంబుజద్వయ శోభితం
ఫాలలోచన జాతపావక దగ్ధమన్మథ విగ్రహమ్
భస్మదగ్ధ కళేబరం భవనాశనం భవమవ్యయం
చంద్రశేఖర మాశ్రయే మమ కిం కరిష్యతి వై యమఃఁ.

మత్తవారణ ముఖ్య చర్మకృతో త్తరీయ మనోహరం
పంకజాసన పద్మలోచన పూజితాంఘ్రి సరోరుహమ్
దేవసింధు తరంగ సీకరసిక్త శీత జటాధరం
చంద్రశేఖర మాశ్రయే మమకిం కరిష్యతి వై యమఃఁ.

కుండలీకృత కుండలేశ్వర కుండలం వృషవాహనం
నారదాది మునీశ్వర స్తుత వైభవం భువనేశ్వరం
అంధకాంతక మాశ్రితామర పాదపం మదనాంతకం
చంద్రశేఖర మాశ్రయే మమ కిం కరిష్యతి వై యమఃఁ.

యక్షరాజసఖం భగాక్షహరం భుజంగ విభూషణం
శైలరాజసుతాపరిష్కృత చామవామ కళేబరమ్

శ్వేతనీలగళం పరశ్వథధారిణం మృగధారిణం
చంద్రశేఖర మాశ్రయే మమ కిం కరిష్యతివై యమః.

భేషజం భవరోగిణా మఖలాపదామపహారిణం
దక్షయజ్ఞ వినాశనం త్రిగుణాత్మకం త్రివిలోచనమ్
భుక్తిముక్తి ఫలప్రదం సకలాఘ సంఘనిబర్హణం
చంద్రశేఖర మాశ్రయే మమ కిం కరిష్యతి వైయమః.

భక్తవత్సల మర్చతాం నిధి మక్షయం హరిదంబరం
సర్వభూతపతిం పరాత్పర మప్రమేయ మనూపమమ్
సోనువారి నభోహుతాశన సోమపాద్యఖలాకృతిం
చంద్రశేఖర మాశ్రయే మమ కిం కరిష్యతి వై యమః.

విశ్వసృష్టి విధాయకం పునరేవ పాలనతత్పరం
సంహరంత మపి ప్రపంచ మశేషలోక నివాసినం
క్రీడయంత మహర్నిశం గణనాథయూథ సమావృతం
చంద్రశేఖర మాశ్రయే మమ కిం కరిష్యతి వైయమః.

కాలకంఠం కలామూర్తిం కాలాగ్నిం కాలనాశనమ్
నమామి శిరసా దేవం కిం నో మృత్యుః కరిష్యతి.*

---

* (పద్మపురాణము. భాగవతము.)

వాత్స్యయన మహర్షి

తపస్సు

వాత్స్యయనమహర్షి బ్రహ్మచర్యవ్రతము నవలంబించి మనోవాక్కాయకర్మలచే మహాతప మొనరించి తపశ్శాలురలో మేటి, యోగులలో నద్వితీయుఁడు, జ్ఞానులలో సుప్రసిద్ధుఁడు నయ్యెను. తపశ్శక్తిమూలమున నీతఁడు ముల్లోకములు తిరుగుచు ముముక్షువులఁ బ్రోచుచు మోదభేదములు లేక దివ్యవర్చస్వియై యుండెను. అతఁడు మహాతప మొనరించి ఆదిశేషునిప్రియ

భక్తుఁడై యాతనికృపాకటాక్షముల నత్యధికముగఁ జూఱ
గొనెను.

ఆదిశేషుని ఆశ్రయము

ఒకప్పుడు వాత్స్యాయనమహర్షి శేషునికడ కేఁగి సాష్టాంగనమస్కారము లొనరించి శ్రద్ధాభయభక్తుఁడై సృష్టిక్రమము సవిశేషముగా నెఱింగింపు మని ప్రార్థించెను. అనంతుఁ డాతని జిజ్ఞాసకు మెచ్చి బ్రహ్మాదిస్తంబ పర్యంత మగుసమస్తసృష్టిక్రమమును సవిశేషముగా నెఱిం గించెను. పిదప నాతఁడు సూర్యవంశక్షత్త్రియులచరిత్ర లాదిశేషు నడిగి సవిస్తరముగాఁ దెలిసికొనెను. ప్రసంగ వశమున రఘువంశకథ విని తనివితీరక వాత్స్యాయనుఁడు శేషునికి మ్రొక్కి "దేవా! భువనపావన మగురామకథా మృతమును గ్రోలి తనివి గనువాఁ డుండఁడు. రామచరి త్రము విన్నను, తలఁచినను, చెప్పుకొన్నను, కలుషముల నెల్ల నఱవఱలు చేయఁజాలును. మఱియు రామాశ్వమేధ వృత్తాంతము రామకథారత్నములలో నత్యుత్తమము. సకలభువనవహనమహనీయుఁడ వగునీవోట నది వినఁ గుతూహలపడుచున్నాను. శ్రమ మిచ్చినందులకు క్షమించి నాకోరికఁ దీరుపు" మని సవినయముగాఁ బ్రార్థించెను.

రా మ క థా శ్ర వ ణ ము

ఆదిశేషుఁ డానందించి "మునీంద్రా! నీయదృ ష్టము మంచిది. నీజన్మము ధన్యము. పుణ్యాహీనునకు

రామకథాసుధారసముఁ గ్రోలుసంకల్పమే కలుగదు. నీవంటిపుణ్యాత్ములపుణ్యదాయక మగుకోరికవలన నావం టివారికి పరమాత్ముని స్మరించుభాగ్య మబ్బును. రామ కథాసముద్రము నీఁదుటకు నావంటియత్యల్పఁ డెంతయు నసమర్థుఁడు. ఐనను, నీకోరిక దీరుప యథాశక్తిఁ దెలి పెదను. ఆకాశమువలె ననంత మైనరామకథ యెక్కడ? పక్షిసముఁడ నగునేను జెప్పఁగడఁగు టెక్కడ? అగ్నిసం పర్కమున సువర్ణము అమల మైనవిధమున, అఖిలఘోర పాపహరణ నిపుణ మగురామకథాభిమర్శనమున నాబుద్ధి పరిశుద్ధి నందుఁగాక!" అని పలికి ఋణమాత్రము నిమీలిత నేత్రుఁడై పరమ విజ్ఞానబలమున రామకథ కనులకుఁ గట్టి నట్లు కానిపింప హర్ష పులకితుఁడై యిట్లు చెప్పఁదొడఁగెను.

సర్వలోకవైరియగురావణాసురుని దనబాణము లను నగ్నిచే దగ్ధముచేసి, గుణవంతుఁడగు విభీషణునకుఁ బట్టాభి షేక మొనరించి, ఇంద్రాదిదేవతలు భక్తిశ్రద్ధలతోఁ జేయు వందనోపచారములు స్వీకరించుచు మునీశ్వరబృందరముల వేదోక్తాశీర్వచనములకు మోదమందుచు స్వకార్యము నిర్వ ర్తించి శ్రీరాముఁడు భువనాభిరాముఁడై జానకీలక్ష్మ ణులు పార్శ్వముల నుండ సాకేతమునకుఁ బోవ నెంచి పుష్పకవిమానము నధిష్ఠించెను. ఆతనివెంట బ్రహ్మాదులు, సుగ్రీవుఁడు, విభీషణుఁడు, వానరులు నాతని యాజ్ఞ చేఁ బుష్పక మధిరోహించిరి. అంతఁ బుష్పక మెగిరి నంది

గ్రామముఁ జేరెను. నందిగ్రామమున నున్నభరతునకుఁ దనరాక నెఱిఁగింప శ్రీరాముఁ డాంజనేయుని బంపెను.

హనుమంతుఁడు కడఁగంటనె నఁ గాసువీసములఁ దాఁకక, కలనైనఁ గాంతను దలఁచికొనక, మంచినీటి చుక్క యైనను గొంతునఁ బోసికొనక, అన్నకణమైన దగ్గఱకు రానీయక, జడలు గట్టినశిరోజములతో, క్షీణించు శరీరముతో భ్రాతృవిరహమున ఋణ మొకయుగముగాఁ గడపుచు రాముని రాకకై సూర్యదేవునికి వేయి మ్రొక్కులు మ్రొక్కుచుఁ బలవించుభరతునిఁ జూచి యాతనిరామభక్తిముందుఁ దనభక్తి యేపాటి దనుకొని యాంజనేయుఁ డాతనికి రామాగమనవార్తఁ దెలుప నాతఁ డపరిమితానందమున రాముని కెదురేఁగి భక్తిపుర స్సరముగాఁ గౌఁగిలించుకొని యాతని వాత్సల్యమునకు గురియై యాతనియానఁ బుష్పక మెక్కెను. విమానము అయోధ్య చేరెను. దిగి రామాదులు తల్లులకు మ్రొక్కి పెద్దలపాదము లంటి సర్వజన ప్రియులైరి. భరతుఁడు రాజ్యము రాముని కొప్పగించెను. దేవతలు శ్రీరాము నిట్లు స్తుతించిరి.

"రామా!

త్రిలోకాభిరామా!

సహస్రాంశువంశాబ్ధిసోమా!

మత్స్యావతారము: త్వదీయప్రభావం బసామాన్య మాపన్నసంరక్షణా వేదసందోహ చౌర్యంబు గావించి యంభో

థిలోఁ దూటి యుండన్ హయగ్రీవరాత్రించరగ్రామణిన్ గూల్చి మత్స్యావతారంబునన్ వేదరాశిన్ బ్రసాదింపవే!

కూర్మావతారము: ధాతకున్ గూర్మరూపంబునన్ మందరగ్రావమున్ మోసి బర్హ్మార్ముఖశ్రేణి కెల్లన్ సుధాన్నంబు సంతృప్తిగాఁ బెట్టవే!

వరాహావతారము: పోత్రివై లోకసంతాపకారిన్ హిరణ్యాక్షు రాత్రించరాధీశ్వరున్ దున్మి విశ్వంభరామండలో ద్ధారమున్ జేయవే!

నృసింహావతారము: నారసింహుండవై యుద్భవం బంది కంబంబునం దద్ధిరణ్యాక్షు రక్షోనుజుం జీల్చి చెండాడి యాపద్గతుం డైన ప్రహ్లాదునిం బ్రోవవే!

వామనావతారము: వామనాకారముం దాల్చి పాదత్రయఖాతలం బర్థివై కోరి లబ్ధాభిలాషుండవై సర్వలో కంబు వ్యాపించి రెం డజ్జలన్ శిష్ట మైయున్న యేకాంఘ్రిచే దుష్టరక్షోధినాథున్ బలిన్ ద్రొక్కవే యంటఁ బాతాళమున్!

పరశురామావతారము: భార్గవాకారముం జెంది గర్వాంధమై యున్న క్షాత్త్రింబుఁ గ్రోధాగ్నిలో వేల్చి ముయ్యేడుమాఱుల్ మహీభారముం దీర్పవే!

రామావతారము: రామచంద్రుండవై తాటకన్ మాపి గాధేయ యజ్ఞంబు రక్షించి చేపట్టి సీతాసతీరత్నమున్ రాజ్యమున్ వీడి ఘోరాటవుల్ సొచ్చి నానావిధ క్లేశముల్ సైఁచి లోకోపకారిన్ మహాపాపకారిన్ సురారిన్ సమూలం

బుగా రావణుం ద్రుంచి లోకంబులన్ నిల్పవే త్వత్కృతంబైన
రఘోవినాశంబు తత్కార్యసంజాత లోకైక కల్యాణమున్
వేయినోళ్లన్ నుతింపంగ సాధ్యంబె!

కృష్ణావతారము: కృష్ణుండవై పుట్టి శాసించి కం
సాదిహింసా పరస్వాంతులన్ గావవే ధర్మమార్గైక సంసక్తులన్
భక్తులన్.

బౌద్ధావతారము: బుద్ధరూపంబునన్ బౌద్ధమార్గంబు
బోధించి సాధింపవే దేవతాకార్యమున్!

కల్క్యవతారము: కల్కివై నాశమొందింపవే పాప
లోకంబు నెల్లన్.

భవల్లీల లజ్ఞేయముల్ సృష్టి గావింప సంకల్ప ముత్పన్న
మైనన్ సృజింపంబడన్ సర్వలోకంబులున్ స్వస్థతం జెంది యుం
డంగ నాకాంక్ష సంధిల్లినన్ స్వస్థతం జెందియుండున్ హరింపం
దలం పేర్పడంగన్ లయంబొందు లోకత్రయారాధ్య నీనామ
ముల్ బ్రహ్మహత్యాది పాపంబులన్ రూపుమాపన్ సమర్థంబు
లస్తోకమాహాత్మ్య! ని న్నంట వేనాటికైనన్ జరామృత్యు
జన్మాది దుఃఖంబు లప్రాప్య! నీతత్త్వ మెవ్వం డెఱుంగున్
గుణాతీత! నీభావ మెవ్వండెఱుంగున్ నిరాకార! నీరూప
మెవ్వం డెఱుంగున్ సదాకార! నీ వెల్లెడన్ నిండియున్నాఁడ
వంతర్బహిర్భేద శూన్యుండవై త్వచ్చరిత్రంబు చిత్రంబు
చిత్రంబు వాఙ్మానసాగోచరా! ధర్మభంగం బధర్మోదయంబున్
దటస్థించు కాలంబునం దాత్మతేజంబుచే వ్యక్తరూపుండవై
యుద్ధరింపంగదే శిష్టులన్ సంహరింపంగదే దుష్టులన్ సర్వ
శక్తుల్ త్వదాయత్తముల్ నీవు గాకున్న లోకంబు లెల్లన్

బ్రవర్తింపఁ జేయన్ సమర్థుండు వేఱొక్కఁ డెవ్వండు స్వామీ! భవన్మాయకున్ లోనుగాకుండువా రెవ్వ రీ మూఁడులోకంబు లన్ యజ్ఞముల్ పూర్తముల్ దానముల్ ధర్మముల్ దేవ! నీప్రీతికై గాదె కావింతు రార్యుల్ తపస్వుల్ తపంబున్ త్య దర్థంబ కావింతు రింతేల తత్త్వజ్ఞు లైనట్టివా రెల్లకర్మంబులున్ నీకె యర్పింతు రాద్యుండ వీ వప్రమేయుండ వీ వప్రణాశుండ వీ వాత్మ వీ వెల్ల కాలంబు నీపాదయుగ్మంబు లోకత్రయస్తోత్ర పాత్రంబు సర్వేప్సితార్థప్రదం బస్మదీయాంతరంగంబులం దుండుఁగా కెప్పుడున్ నిన్నె దర్శించుచున్ నిన్నె ధ్యానించు చున్ నిన్నె కీర్తించుచున్ ధన్యతం జెందుభాగ్యంబు మాకున్ బ్రసాదింపు మీశా! నమస్తే నమస్తే నమస్తే నమః."*

దేవతాప్రార్థనమును విని రాముఁడు వారి కభయ హస్త మిచ్చి వీడ్కొలిపి తాను బరమధర్మముగా రాజ్య మును బాలించెను.

తరువాత నొకనాఁ డగస్త్యమహర్షి విచ్చేసి రాముఁ డడుగ నాతనికి రావణాదులచరిత్ర మెఱింగిం చెను. రాముఁడు రావణుని జంపుటచేఁ గలిగినబ్రహ్మ హత్యాపాపమును బాపికొన నుపాయ మేమని యడుగ నగస్త్యుఁ డశ్వమేధయాగమును జేయు మని సూచిం చెను. శ్రీరాముఁ డట్లశ్వమేధయాగము చేసి శత్రుఘ్నుని యాగాశ్వమువెంటఁ బంపెను వీరాగ్రేసరులు పెక్కురు

---

*శ్రీమత్పిసుపాటి చిదంబరకవిప్రణీత పద్మపురాణ పాతాళ ఖండము లోఁ.

శత్రుఘ్నునివెంట నరిగిరి యాగాశ్వము బహుప్రదేశ
ములఁ దిరిగి చక్రాంకపురమును జేరఁగా నటదమనుఁ
డద్దానిం బట్ట భరతసుతుఁ డగుపుష్కలుఁ డాతని నోడిం
చెను. క్రతుహాయము తేజఃపురముఁ జేరి పిదప నుత్త
దిశ కేఁగి యనంతరము రేవాహ్రదములో మునిఁగి
పోవ హనుమత్పుష్కలులతో శత్రుఘ్నుఁడు పాతాళ
మునకేఁగి హయమును విడిపించి యది దేవపురము చేర
రుక్మాంగదుఁ డద్దానిం బట్టుకొనెను. శత్రుఘ్నాదులకు
రుక్మాంగదాదులకు నట ఘోరరణ మయ్యెను. ప్రతిపక్ష
మునుబట్టి యీశ్వరుఁ డని చేయ రాఁగా శత్రుఘ్నుఁ
డీశ్వరునితో యుద్ధ మొనర్చెను. శత్రుఘ్నాదులు
సోలఁగా హనుమంతుఁ డీశ్వరు నెదిరించి యుదము
చేసెను. వా రిరువురు మిత్రు లై రి. శివునిపనుపున హను
మంతుఁ డేఁగి సంజీవనౌషధిని దెచ్చి చచ్చినవారిని బ్రదు
కఁజేసెను. శత్రుఘ్నుఁడు మరల శూలితో యుద్ధ మొన
రించి సోలిపోఁగా నట రాముఁడు ప్రత్యక్షము కాఁగా
నీశ్వరుఁ డాతని నెంతయుఁ గీర్తించెను. ఉభయులు
మైత్రి నెలకొలుపుకొనిరి. తరువాత యాగాశ్వము హేమ
కూటముం జేరెను. అట నది కదలమెదలక నిలిచిపోవఁ
గాఁ గారణము తెలియరాదాయెను. శత్రుఘ్నుఁ
డాప్రాంతమునఁ దపమొనరించు గౌతమమహర్షిని జేరి
తత్కారణముఁ దెలుపు మని ప్రార్థింప నామహర్షి
యాతనికి సాత్త్వికునిచరిత్రఁ దెలిపి రామకథాశ్రవణ

మున నాతఁడు రాఁకసత్వవిముక్తుఁ డగుటఁ దెలిపెను. వెంటనే క్రతుహాయము కదలి కుండలపురముఁ జేర సురథుఁ డనురాజు దానిని బట్టుకొనెను. శత్రుఘ్నాదులు సురథాదులతో ఘోరయుద్ధముచేయ సురథుఁడు హను మదాడులను బంధించెను. రాముఁ డటఁ బ్రత్యక్షము కాఁగా సురథుఁడు నమస్కరించి రామదర్శనముకొఱకే తా నాపని చేసితి నని చెప్పి హాయమును విడిచి మైత్రి చేసికొనెను. తరువాత యాగాశ్వము వాల్మీక్యాశ్రమముఁ జేర లవుఁ డద్దానిం గట్టివైచెను."

ఈకథ చెప్పుచుండ వాసుకిని వాత్స్యాయనుఁడు సీతాపరిత్యాగకథఁ దెలుపు మని కోర నాతఁ డద్దాని నెల్లఁ జెప్పెను. "శ్రీరామచంద్రునంతటిమహనీయునికిని జనాపవాద మెట్లు వచ్చెనో తెలుపవేఁడుదు"నను వాత్స్యాయనుఁ డడుగ వాసుకి యిట్లు చెప్పెను. "తొల్లి సీతాదేవి బాల్యమున నుద్యానవనమున చెలికత్తెలతో విహారము సల్పుచుండ నొకచెట్టుమీఁద రెండుచిలుకలు కానవచ్చెను. అందలిమగచిలుక ఆఁడుచిలుకకు రామాయణ కథ చెప్పి సీతవలె నీవు రామునివలె నేను నుండ మని పలికెను. ఆఁడుచిలుక యట్లే యని యానందాతిశయమున మగచిలుకను గౌఁగిలించుకొనెను. ఇది కని చిలుకలపలుకుపలుకులు విని సీత సాదరముగా వానిని బట్టి తెండని చెలికత్తెలను గోర వారు మెల్లగా నాచిలుకలను

రెండింటిని బట్టుకొని సీతముందుఁ బెట్టిరి. సీత వానిని
దువ్వి భయపడకుఁ డని హెచ్చరించి" రాముఁ డెవఁడు?
సీత యెవతె? మీరు చెప్పుకొన్నకథ యెక్కడిది?" అని
కుతూహలముతోఁ బ్రశ్నింప మగచిల్క యిట్లు చెప్పెను,
"అమ్మా! ఇది నాభార్య. మే మిరువురము వాల్మీకిమహర్షి
యాశ్రమముచెంత నుందుము. అమహర్షి భావిరామా
యణము ప్రాసి శిష్యులకుఁ జెప్పుచుండఁగా మేము
వింటిమి. అది విన్న వారిపాపము లెల్ల హరించి తాపము
లను బాపును. కాన, నీవును వినుము చెప్పెద" నని
భావిరామకథ యంతయును జెప్పి "మ మ్మిఁక విడిచి
పెట్టుము. పోయెద" మని కోరెను. సీత "ఓచిలుకా!
అంత తొందర పడకు, మీకు సర్వసత్కారములు చేసె
దను. ఆరాముఁ డెట నున్నాఁడు? ఆతనిరూపరేఖ లెటు
వంటివి?" అని ప్రశ్నించెను. ఆచిలుక రాముని సౌంద
ర్యము వర్ణించి చెప్పఁగా సీత పరవశయై విని తానే జన
కునికూఁతు రగుసీత నని యాచిలుకకుఁ జెప్ప నా రెండు
చిలుకలు నామెకు నమస్కరించి సెలవు కోరెను
"రాముఁడు నన్నుఁ బరిణయమాడువఱకు నేను మిమ్ము
విడువ" నని సీత పలికెను. ఆచిలుకలు భయపడి తాము
బంధితలమై యుండలే మనియు వాల్మీకియాశ్రమమున
స్వేచ్ఛగా సుఖముందు మని యెంత చెప్పినను సీత వానిని
విడువదయ్యెను. అంత నామగచిలుక "సీతా! వాభార్య
గర్భవతి. బంధనప్రాప్తి కోర్వలేదు. కావలసినపుడు మరల

వత్తుము. మమ్ము విడువుము. నీకుఁ బుణ్యముండు" నని ప్రార్థించెను. అంత సీత బాలికగాన బాల్యచాపలమున మగచిలుకనువిడిచి"నీవు పొమ్ము. మగచిలుకను ప్రసవమైన పిదప విడిచెదను" అని పలికెను. ఈచిలుక యెగిరి చెట్టుపై కెక్కి "ఓసీతమ్మా! నాయాలిని విడిచి నే మనఁ జాలను విడువుము. అయ్యో! మౌనమే భూషణము. వాగ్దోషమున బంధము వచ్చును. కనుక, నెవ్వరితోడను మాటలాడవల దని పెద్ద లన్నమాట నిజము. నేను మంచి కథ చెప్పినను నీవు బంధించితివి. విడుము"మని మరలఁ గొరినను సీత వినదయ్యెను. ఆఁడుచిలుకయు భర్తను విడిచియుండలేను పోనిమ్మన్నను సీత విడువదాయెను.

ఆయాఁడు చిలుక గోడుగోడున నేడ్చుచు:

"కఠినురాల! నీవు గర్భిణి నగునన్ను
భర్తతోడ నెడలువాపినట్ల
ద్రైవ మింక గర్భధారిణి వగునిన్ను
భర్తతోడ నెడలువాపుఁ గాక!"

అని శపించెను. వెంటనే యా మె దుఃఖభారమున నసువులు విడిచెను. మగచిలుక యేడ్చి యేడ్చి గంగలోఁ బడి 'నేను మఱుజన్మమున సీతను రామునితో నెడఁబాపుదునుగా' కను తుదికోరికతో మరణించెను. ఆమగచిలుక యే అయో ధ్యలోఁ జాకలిద్రై పుట్టి శ్రీరామునకు జనాపవాదమును గల్పించి సీతాపరిత్యాగమునకు హేతుభూత మయ్యెను

•

ఇట్లు చిత్రవిచిత్రములు అదృష్టశ్రుత పూర్వములు నగు కథాపరంపరలతో వాత్స్యాయన మహర్షికి వాసుకి శ్రీమద్రామాయణమును సంపూర్ణముగా వినిపించెను. వాత్స్యాయనుఁ డమితానందమున వాసుకిని వీడుకొని నిజాశ్రమమున కేఁగి హరిమహిమామృతమును గ్రోలి యితరులకుఁ బంచియిచ్చి యజరామరత్వ మందెను.*

కా మ శా స్త్రి ము

వాత్స్యాయనమహర్షి కామశా స్త్రిము నభ్యసించి లోకోపకారార్థము కామసూత్రములను సంధానించెను. వత్సుఁ డనురాజు వత్సదేశమును బాలించుచుండ మల్ల నాగుఁ డనువాఁ డాస్థానవిద్వాంసుఁడై యుండి రాజును సక్రమకామోపదేశమున సన్మార్గమున నిలిపె ననియు నందుచే మల్లనాగునకు వాత్స్యాయనుఁ డని (వత్సునకు జ్ఞాన మనుకన్ను నిచ్చినవాఁడు) యాతనికిఁ బేరువచ్చెనని యొక పుక్కిటిపురాణము కలదు. †ఇది సత్యము కాదు. వాత్స్య యనుపేరుగల తనతల్లికి జ్ఞాననేత్ర మైనవాఁడు గనుక వాత్స్యకొడుకు వాత్స్యాయనుఁ డయ్యెను.

అసలు వాత్స్యాయన మహర్షి రచించిన కామ శాస్త్రము కాలగర్భమునఁ జిందరవందర యైనది. ఇది

---

* శ్రీపద్మపురాణము: పాతాళఖండము.

† భాస్కరనృసింహకవివృత్తి.

కామశాస్త్రమునకు మాతృక. ఇప్పుడు లభ్యమైనది భ్రష్ట రూపమగు తత్ప్రతిక. ఇందలి తొలిభాగమందలి తొలి యధికరణము సాధారణాధికరణము. ఇందు శాస్త్ర సం గ్రహము, త్రివర్గప్రతిప త్తి, విద్యాసముద్దేశము, నాగరక వృత్తము, నాయకసహాయ దూతీ కర్మ్మవిమర్శ అను నధ్యాయములలోఁ బెక్కువిషయములు కలవు. రెండవ దగు సాంప్రయోగికాధికరణమున రతామస్థాపన, ఆలిం గన విచారము, చుంబనవికల్పము, నఖరదనజాతి, దశనచ్ఛే ద్యము, సంవేశన చిత్రరతము, సీత్కృతాది, పురుషోప సృప్తము, ఔపరిష్టకము, రతారంభానసానికము, అను నధ్యాయముల నసేకవిషయములు కలవు. మూఁడవ దగు కన్యాసంప్రయోగాధికరణమున వరణవిధానము, కన్యా విస్రంభణము, బాలోపక్రమము, ఏకపురుషాభియోగము వివాహయోగము నను నధ్యాయములలో నాయా విష యములు కలవు.

రెండవభాగమందలి మొదటి యధికరణము భార్యా ధికారికాధికరణము. ఇందు ఏకచారిణీవృత్తము, సపత్నీ జ్యేష్ఠావృత్త కనిష్ఠావృత్తము, స్త్రీపురుష శీలావస్థాపనము, పరిచయకారణాది, భావపరీక్ష, దూతీకర్మ్మ, ఈశ్వరకామి తము, అంతఃపురదారరక్షితము, అను నధ్యాయములు కలవు. రెండవ దగు వైశికాధికరణమున కాంతాను వృత్తము, అర్థాగమోపాయము, విశీర్ణప్రతి సంధానము,

లాభవిశేషము, అర్థానర్థానుబంధ విచారము, సుభగం కరణము, నష్టరాగ ప్రత్యానయనము నను నధ్యాయ ములు కలవు.

వాత్స్యాయన కామ సూత్రములు: మూలము.

ప్రథమభాగము.

i. సామాన్యాధికరణము: 1. శాస్త్రిసంగ్రహాధ్యాయము

"ధర్మార్థకామేభ్యో నమః. శాస్త్రే ప్రకృతత్వాత్ తత్సమయావబోధ కశ్చాచార్యేభ్యః తత్సంబంధాత్. ప్రజాపతిర్హి ప్రజాస్సృష్ట్వాతాసాం స్థితి నిబంధనం త్రివర్గ స్యసాధనం అధ్యాయానాం శతసహస్రేణాగ్రే ప్రోవాచ. తస్యైకదేశం స్వాయంభువో మను ర్మ్రర్మ్రాధికారికం పృథక్చకార. బృహస్పతి రర్థాధికారికమ్. మహాదేవానుచరశ్చ నందీ సహస్రేణాధ్యాయానాం పృథక్కామసూత్రం ప్రోవాచ. తదేవతు పంచభిరధ్యాయశతైిః ఔద్దాలకి శ్శ్వేతకేతు స్సంచిక్షేప. తదేవతు పునరధ్యర్థశతేన. సాధా రణ సాంప్రయోగిక కన్యాసంప్రయుక్తక భార్యాధికారిక పారదారిక వైశికాపనిషదికై స్సప్తభి రధికరణైిః బాభ్ర వ్యైిః పాంచాల సంచిక్షేప. తస్యషష్ఠం వైశికమధికరణం పాటలిపుత్రికాణాం గణికానాం నియోగా ద్దత్తకః పృథక్చకార. తత్ప్రిసంగా చ్చారాయణః సాధారణ మధికరణం పృథక్ప్రోవాచ. సువర్ణనాభ స్సాంపరియోగికమ్. ఘోటకముఖః కన్యాసంప్రయుక్తకమ్. గోనర్దియో

భార్యాధికారికమ్ గోణికాపుత్రః పారదారికం. కుచుమా
ఔపనిషదికమ్. ఏవం బహుభిరాచార్యైః తచ్ఛాస్త్రం ఖం
డశః ప్రణీత ముత్సన్నకల్ప మభూత్. తత్ర దత్తకాదిభిః
ప్రణీతానాం శాస్త్రీయవానామ్ ఏకదేశత్వాత్ మహా
దితి చ బాభ్రవీయస్య దురధ్యేయత్వాత్, సంక్షిప్య సర్వ
మర్థ మల్పేన గ్రంథేన కామసూత్రమిదం ప్రణీతవాన్.
తస్యాయం ప్రకరణాధికరణ సముద్దేశః శాస్త్రసంగ్రహః
త్రివర్గప్రతిపత్తిః విద్యాసముద్దేశః నాగరకీవృత్తం నాయకీ
సహాయదూతీకర్మ విమర్శః. ఇతి సాధారణ మధికరణం
ప్రకరణాని పంచ. ప్రమాణకాలభావేభ్యో రతావస్థాపనం
ప్రీతివిశేషాః ఆలింగనవిచారాః చుంబనవికల్పాః నఖరదన
జాతయః దశనచ్ఛేద్యవిషయాః దేశ్యాఉపచారాః సంవేశన
ప్రకారాః చిత్తరతాని ప్రహరణయోగాః తద్యుక్తాశ్చ
సీత్కృతోపక్రమాః పురుషాయితం పురుషోపసృప్తాని ఔప
రిష్టకం రతారంభం ఆవసానికం రతవిశేషాః ప్రణయకల
హాః— ఇతి సాంప్రయోగికం ద్వితీయమధికరణం. అధ్యా
యాదశ ప్రకరణాని సప్తదశ. వరణవిధానం సంబంధ నిర్ణ
యః కన్యావిసంభణం బాలాయాఉపక్రమాః ఇంగితా
కారసూచనం ఏకపురుషాభియోగాః ప్రయోజ్యస్యోపా
వర్తనం అభియోగతశ్చ కన్యాయాః ప్రతిపత్తిః వివాహ
యోగాః ఇతి కన్యాసంప్రయుక్తకం తృతీయాధికరణం
అధ్యాయాః పంచ. ప్రకరణాని నవ. ఏకచారిణీ వృత్తం
ప్రవాసచర్యా సపత్నీషు జ్యేష్ఠావృత్తం కనిష్ఠావృత్తం

పునర్భూవృత్తం దుర్భగావృత్తం ఆంతఃపురికం, పురుషస్య బహ్వీషు ప్రతిపత్తిః ఇతి భార్యాధికారికం చతుర్థ మధిక రణం. అధ్యాయా దౌ. ప్రకరణా న్యష్టౌ. స్త్రీపురుష శీలావస్థాపనం వ్యావర్తన కారణాని స్త్రీషు సిద్ధాః పురు షాః అయత్నసాధ్యా యోషితః పరిచయకారణాని, అభి యోగాః భావపరీక్షా దూతీకర్మాణి ఈశ్వరకామితం ఆం తఃపురికం దారరక్షితం- ఇతి పారదారికం పంచమ మధి కరణమ్. అధ్యాయాః షట్ ప్రకరణాని దశ. గమ్య చింతా గమనకారణాని ఉపావర్తన విధిః కాంతానువర్త నం అథాగమోపాయాః విరక్తలింగాని విరక్త ప్రతిపత్తిః నిష్కాసన ప్రకారాః విశీర్ణ ప్రతిసంధానం లాభవిశేషః అర్థానర్థానుబంధ సంశయవిచారః వేశ్యావిశేషాశ్చ. ఇతి వైశికం షష్ఠ మధికరణం అధ్యాయా ష్టౌ. ప్రకరణాని ద్వాదశ. సుభగంకరణమ్ వశీకరణం. వృష్యాశ్చ యోగాః, నష్టరాగ ప్రత్యానయనం, వృద్ధివిధయః చిత్రాశ్చ యో గాః ఇత్యౌపనిషదికమ్ సప్తమ మధికరణం అధ్యాయా ద్యౌ ప్రకరణాని షట్. ఏవం పట్త్రింశదధ్యాయాః. చతుష్షష్టిపర్కరణాని, అధికరణా సప్త సపాదం శ్లోకసహ స్రం, ఇతి శాస్త్ర సంగ్రహః.

శ్లో. సంక్షేప మిమ ముక్త్వాధ విస్తరోతః ప్రవక్ష్యతే
ఇష్టంహి విదుషాం లోకే సమాసవ్యాసభాషణమ్.

2. త్రిపర్గ ప్రతిపత్త్యధ్యాయః

శతాయుర్వైపురుషో విభజ్యకాల మన్యోన్యాను బద్ధం పరస్పరస్యానుపఘాతకం త్రివర్గం సేవేత. బాల్యే విద్యాగ్రహణాదీ నర్థాన్. కామంచ యౌవనే. స్థావిరే ధర్మం మోక్షం చ. అనిత్యత్వా దాయుషో యథోపపదం వాసేవేత. బ్రహ్మచర్యమేవ త్వా విద్యాగ్రహణాత్. అలౌకికత్వా దదృష్టార్థత్వా దప్రవృత్తానాం. యజ్ఞాదీ నాం శాస్త్రాత్ప్రవర్తనం లౌకికత్వా ద్దృష్టార్థత్వా చ్చ. పరివృత్తేభ్యశ్చ మాంసభక్షణాదిభ్యః శాస్త్రాదేవ నివారణం ధర్మః. తం శ్రుతే ర్ధర్మజ్ఞసమవాయాచ్చ ప్రతిపద్యేత. విద్యా భూమి హిరణ్యం పశు ధాన్య భాండోపస్కర మిత్రాణామార్జానం ఆర్జితస్య పరిరక్షణం అర్థః. తం అధ్యక్ష ప్రచారాత్ వార్తాసమయవిద్భ్య వణిగ్భ్యశ్చేతి. శ్రోత్ర త్వక్చక్షుర్జిహ్వాఘ్రాణానాం ఆత్మసంయుక్తేన మనసా అధిష్ఠితానాం స్వేషు స్వేషు విషయే ష్వానుకూల్యతఃప్రవృత్తిః కామః. స్పర్శవిశేషవిషయే త్వస్యాభిమానిక సుఖానువిద్ధా ఫలవత్యర్థప్రతీతిః ప్రాధాన్యా త్కామః. తం కామ సూత్రా న్నాగరక జనసమవాయా చ్చ ప్రతిపద్యేత. తేషు సమవాయే పూర్వః పూర్వోగరీయాన్. అర్థశ్చ రాజ్ఞః, తన్మూలకత్వా ల్లోకయాత్రాయాః, వేశ్యాయాశ్చ, ఇతి త్రివర్గప్రతిపత్తిః. ధర్మస్యాలౌకికత్వా త్తదభిధాయకం. శాస్త్రం యుక్తమ్. ఉపాయపూర్వకత్వా దర్థసిద్ధేః. ఉపాయప్రతిపత్తి శ్శాస్త్రాత్. తిర్యగ్యోనిష్వపి

తు స్వయం ప్రవృత్తత్వాత్ కామస్య నిత్యత్వా చ్చ నా శాస్త్రేణ కృత్య మస్తీత్యాచార్యాః. సంప్రయోగపరాధీ నత్వాత్ స్త్రీపుంసయో రుపాయ మపేక్షతే. సా చోపా యప్రతిపత్తిః కామసూత్రా దితి వాత్స్యాయనః.

తిర్యగ్యోనిషు పున రనావృతత్వాత్ స్త్రీజాతేశ్చ బుద్ధౌ యావదర్థం ప్రవృత్తే రబుద్ధిపూర్వకత్వా చ్చ ప్రవృ త్తీనా మనుపాయః పత్యయః. న ధర్మాం శ్చరేత్. ఏష్య త్ఫలత్వాత్. సాంశయికత్వా చ్చ. కోహ్యాబాలా్ హస్త గతం పరగతం కుర్యాత్. వర మద్య కపోతశ్వో మయూ రాత్. వరం సాంశయికా న్నిష్కాద సాంశయికా కార్షా పణ ఇతి లోకాయతికాః. శాస్త్రీస్యానభిశంక్యత్వా దభి చారానువ్యాహారయో శ్చ క్వచిత్ఫలదర్శనా న్నక్షత్ర చంద్ర సూర్యతారాగ్రహచక్రస్య లోకార్థం బుద్ధిపూర్వక మివ ప్రవృత్తే ర్దర్శనా ద్వర్ణాశ్రమాచారస్థితిలక్షణార్థత్వా చ్చ లోకయాత్రాయాః హస్తగతస్య చ బీజస్య భవిష్యత స్సస్యార్థే త్యాగదర్శనా చ్చరే ద్ధర్మా నితి వాత్స్యా యనః. నార్థాం శ్చరేత్, ప్రయత్నతోఽపి హ్యేతే నుష్ఠీయ మానా నైకదాచి త్ప్యుః అననుష్ఠీయమానా అపి యదృచ్ఛయా భవేయుః. తత్సర్వం కాలకారిత మితి. కాల ఏవ హి పురుషానర్థానర్థయోః జయపరాజయ యోః సుఖదుఃఖయో శ్చ స్థాపయతి కాలేన బలి రింద్రః కృతః కాలేన వ్యపరోపితః కాలఏవ పునరప్యేనం కర్తేతి కాలకారణికాః పురుషకారపూర్వకత్వా త్సర్వప్రవృ త్తీ

నాం ఉపాయః ప్రత్యయః అవశ్యం భావినోప్యర్థస్య ఉపా
యపూర్వకత్వా దేవ న నిష్కర్మణో భద్ర మస్తీతి
వాత్స్యాయనః. న కామాం శ్చరేత్. ధర్మార్థయోః
ప్రధానయో రేవమన్యేషాం చ సతాం ప్రత్యనీకత్వా దన
ర్థజనన సంసర్గ మసద్వ్యవసాయ మశౌచమనాయతిం
చైతే పురుషస్య జనయంతి తథా ప్రమాదం లాఘవ
మప్రత్యయ గ్రాహ్యతాం చ. బహవశ్చ కామవశగా
స్సగణా ఏవ వినష్టా శ్రూయంతే యథా దాండక్యోనామ
భోజః కామా దాబ్రాహ్మణకన్యా మభిగమ్యమానః సబంధు
రాష్ట్రో విననాశ, దేవరాజశ్చాహల్యా మతిబలశ్చ కీచకో
ద్రౌపదీం రావణశ్చ సీతా మపరే చాన్యేచ బహవో
దృశ్యంతే కామవశగా వినష్టా ఇత్యర్థచింతకాః శరీరస్థితి
హేతుత్వా దాహారసధర్మాణో హి కామః ఫలభూతాశ్చ
ధర్మార్థయోః. బోద్ధవ్యం తు దోషేష్వివ నహి భిక్షుకా
స్సంతీతి స్థాల్యో నాధిశ్రీయంతే నహి మృగాస్సంతీతి
యవానోప్యంతే ఇతి వాత్స్యాయనః. భవంతి చాత్ర శ్లోకాః

శ్లో. ఏవ మర్థం చ కామంచ, ధర్మం చోపాచర న్నరః
ఇహాముత్ర చ నిశ్శల్య, మత్యంతం సుఖ మశ్నుతే.

కిం స్యా త్పరత్రేత్యాశంకా కార్యే యస్మి న్న జాయతే.
న చార్థస్నుం సుఖం చేతి శిష్టా స్తత్ర వ్యవస్థితాః. త్రివర్గ
సాధకం యత్స్యాత్ ద్వయోరేకస్య వా పునః కార్యం
తదపి కుర్వీత నత్వేకార్థం ద్విబాధకమ్.

3. విద్యాసముద్దేశాధ్యాయః

ధర్మార్థాంగ విద్యాకాలా నుపరోధయన్ కాను
సూత్రం తదంగవిద్యాశ్చ పురుషోధీయీత. ప్రాగ్భావనా
స్త్రీ ప్రత్యాచ పత్యురభిప్రాయాత్. యోషితాం శాస్త్ర
గ్రహణస్యా భావా దనర్థక మితి శాస్త్రే స్త్రీశాసన
మిత్యాచార్యాః ప్రయోగగ్రహణం త్వాసామ్. ప్రయో
గస్య చ శాస్త్రపూర్వకత్వా దితి వాత్స్యాయనః. తన్న
కేవల మిహైవ సర్వత్రైవ హి లోకే కతిచిదేవ హి
శాస్త్రజ్ఞాః సర్వజనవిషయశ్చ ప్రయోగః ప్రయోగస్య చ
దూరస్థమపి శాస్త్రమేవ హేతుః. అస్తి వ్యాకరణ మిత్య
వైయాకరణా అపి యాజ్ఞికా ఊహం క్రతుషు ప్రయుం
జతే. అస్తి జ్యోతిషమితి పుణ్యాహేషు కర్మ కుర్వతే.
తథాశ్వారోహాః గజారోహాశ్చ అశ్వాన్ గజాంశ్చ అనధి
గతశాస్త్రా అపి వినయంతే. తథాస్తి రాజేతి దూరస్థా
అపి జనపదా నమర్యాదా మతివర్తంతే తద్వదేతత్. సం
త్యపి ఖలు శాస్త్రప్రహతబుద్ధయో గణికా రాజపుత్ర్యో
మహామాత్ర దుహితర శ్చ. తస్మా ద్వైశ్వాసికా జ్ఞా
ద్రహసి ప్రయోగాన్ శాస్త్ర మేకదేశం వా స్త్రీ గృహ్ణీ
యాత్. అభ్యాస ప్రయోజ్యాంశ్చ చతుష్షష్టికాన్
యోగా నన్యా రహస్యేకాకి న్యభ్యసేత్. ఆచార్యాస్తు
కన్యానాం ప్రవృత్తపురుష సంప్రయోగా సహసంప్ర
వృద్ధా ధాత్రేయికా తథాభూతావా నిరత్యయ సంభా

షణా సఖీ సవయాశ్చ మాతృష్వసా విస్రబ్ధా తత్ర్తాని
నీయా వృద్ధదాసీం పూర్వ సంసృష్టావా భిక్షుకీ స్వసా చ
విశ్వాస ప్రయోగాత్. గీతం, వాద్య, నృత్యమ్, ఆలే
ఖ్యమ్, విశేషకచ్ఛేద్యం, తండుల కుసుమ బలివికారాః,
పుష్పాస్తరణం, దశనవసనాంగరాగః, మణిభూమికా కర్మ,
శయనరచనమ్, ఉదక వాద్యమ్, ఉదకాఘాతః. చిత్రాశ్చ
యోగాః, మాల్యగ్రథన వికల్పాః. శేఖరకాపీడయోజ
నమ్, నేపథ్య ప్రయోగాః కర్ణపత్రభంగాః, గంధయుక్తిః,
భూషణ యోజనమ్, ఐంద్రజాలాః, కాచుమారాశ్చ
యోగాః, హస్తలాఘనమ్, విచిత్రశాక యూషభక్ష్య
వికారక్రియా, పానకరస రాగాసవయోజనమ్, సూచీ
వానకర్మాణి, సూత్రకీడా, వీణాడమరుక వాద్యాని,
ప్రహేళికా, ప్రతిమాలా, దుర్వాచకయోగాః, పుస్తక
వాచనం, నాటకాఖ్యాయికా దర్శనమ్, కావ్యసమస్యా
పూరణం, పట్టికావాన వేత్రవికల్పాః, తక్షకర్మాణి, తక్ష
ణమ్, వాస్తువిద్యా, రూప్యరత్న పరీక్షా, ధాతువాదః,
మణిరాగాకరజ్ఞానం, వృక్షాయుర్వేదయోగాః, మేష
కుక్కుటలావకయుద్ధవిధిః శుకసారికా ప్రలాపనం. ఉత్సా
దనే సంవాహనే కేశమర్దనే చకౌశలం, అక్షరముష్టికా
కథనమ్, మ్లేచ్ఛితక వికల్పాః, దేశభాషా విజ్ఞానం, పుష్ప
శకటికా, నిమిత్త జ్ఞానం, యంత్రమాతృకా, ధారణ
మాతృకా, సంపాఠ్యం, మానసీకావ్యక్రియా, అభిధాన
కోశః, ఛందోజ్ఞానం, క్రియాకల్పః, ఛలితకయోగాః,

వస్త్ర గోపనాని, ద్యూతశేషాః, ఆకర్షక్రీడా, బాలక్రీడన కాని, వైనయికానాం, వైజయికానాం, వ్యాయామి కానాం, చ విద్యానాం జ్ఞానం. ఇతిచతుష్షష్టి రంగవిద్యా కామసూత్రస్యావయవిన్యః. పాంచాలికీ చతుష్షష్టి రపరా. తస్యాః ప్రయోగా నన్వవేత్య సాంప్రయోగికే వక్ష్యామః. కామస్య తదాత్మకత్వాత్. అభిరభ్యుచ్ఛితావేశ్యా శీల రూపగుణాన్వితా లక్షతే గణికా శబ్దం స్థానం చ జనసం సది. పూజితాసా సదా రాజ్ఞాగుణవద్భిశ్చ సంస్తుతా ప్రార్థ నీయాభిగమ్యా చ లక్ష్యభూతా చ జాయతే. యోజ్ఞా రాజపుత్త్రీ చ మహామాత్రసుతా తథా సవాస్రాంతః పురమపి స్వవశే కురుతే పతిమ్. తథాపతివియోగే చ వ్యసనం దారుణంగతా, దేశాంతరేపి విద్యాభి స్సాసుఖే నైవ జీవతి. నరః కలాసుకుశలో వాచాశ్చాటుకారకః. అసంస్తుతోపి నారీణాం చిత్త మాశ్వేవ విందతి, కళానాం గ్రహణాదేవ సౌభాగ్యముపజాయతే, దేశకాలా త్వవే క్ష్యాసాం ప్రయోగస్సంభవేన్న వా.

4 నాగరకవృత్తాధ్యాయః.

గృహీతవిద్యః ప్రతిగ్రహ జయ క్రయ నిర్వేశాధి గత్తైర్ధనై రన్వయాగతై రుభయై ర్వా గార్హస్థ్య మధి గమ్య నాగరకవృత్తం వర్తేత. నగరే పత్తనే ఖర్వాటే మహతివా సజ్జనాశ్రయే స్థానమ్. యాతాయివశా ద్వా తత్రభవనసమాసన్నో దకం వృక్షవాటికావత్ విభక్తకర్మ

కఞ్చం ద్విధావాసగృహం కారయేత్. బాహ్యేచ వాస గృహే సుశ్లక్ష్ణ ముభయోపధానం మధ్యే వినతం శుక్లోత్తర చ్ఛదం శయనీయం స్యాత్ ప్రతిశయ్యికా చ... యఞ్చ రాత్రిః కౌముదీజాగరః సువసంతకః సవాకారభంజికా అభ్యూషఖాదికా బిసఖాదికా నవపత్రికా ఉదకక్ష్వేడికా పాంచాలానుయానం ఏకశాల్మలీ యువచతుర్థీ ఆలోల చతుర్థీ మదనోత్సవః దమన భంజికాహోలాకా అశోకో త్తంసికా పుష్పావచాయికా చూతలతికా ఇక్షుభంజికా కదంబయుద్ధానితాస్తాశ్చ మాహిమాన్యః దేశ్యాశ్చక్రీడాః జనేభ్యో విశిష్ట మాచరేయురితి సంభూయ క్రీడాః. ఏక చారిణశ్చ .విభవసామర్థ్యా ద్గణికాయాః నాయికాయాశ్చ సఖిభిర్నాగరకైశ్చ సహచరిత మేతేన వ్యాఖ్యాతమ్. అవిభవస్తు శరీరమాత్రో మల్లికాఫేన కషాయమాత్ర పరి చ్ఛదః పూజ్యాద్దేశా దాగతః కళాసువిజ్ఞణః తదుపదేశేన గోష్ఠ్యాం వేశోచితేచ వృత్తే సాథయే దాత్మాన మితి పీఠమర్దః. భుక్తవిభవస్తు గుణవాన్ సకళత్రో వేశే గోష్ఠ్యాం చ బహుమతః తదుపజీవీ చ విటః. ఏకదేశ విద్యస్తుక్రీడనకో విశ్వాస్యశ్చ విదూషకః వైహాసికోవా. ఏతే వేశ్యానాం నాగరకాణాం చ మంత్రిణస్సంధివిగ్రహ నియుక్తాః తైర్భిక్షుక్యః విదగ్ధాః ముండా వృషల్యోవృద్ధ గణికాశ్చ వ్యాఖ్యాతాః. గ్రామ వాసీ చ సజాతాన్ విచక్షణాన్ కే తూహలికాన్ ప్రోత్సాహ్య నాగరికజనస్య

వృత్తం వర్ణ యన్ శ్రద్ధాం చ జనయన్ తదేవానుకుర్వీత.
గోష్ఠిశ్చ ప్రవర్తయేత్. సంగత్యాజన మనురంజయేత్.
కర్మసుచ సాహాయ్యేన చాను గృహ్ణీయాత్ ఉపకార
మేచ్ఛేతి నాగరకవృత్తమ్. భవంతి చాత్రశ్లోకాః :

యా గోష్ఠి లోకవిద్విష్టా యా చ స్యైరవిసర్పిణీ
పరహింసాత్మికా యా చ నతా మవతరే ద్బుధః.
లోకచిత్తానువర్తిన్యా క్రీడామాత్రైక కార్యయా
గోష్ఠ్యా సహచర న్విద్వాం లోకే సిద్ధిం నియచ్ఛతి.

౬. నాయకసహాయదూతీకర్మవిమర్శాధ్యాయః

కామశ్చతుర్వవర్ణేషు సవర్ణతశ్చానన్యపూర్వాయాం
ప్రయుజ్యమానః పుత్రీయో యశస్యో లౌకికశ్చ భవతి.
తద్విపరీత ఉత్తమవర్ణాసు పరపరిగృహీతాసు చ ప్రతిషిద్ధః
అపరవర్ణా స్వనిరవసితాసు వేశ్యాసు పునర్భూషు చ న
శిష్టో న ప్రతిషిద్ధః సుఖార్థత్వాత్. తత్రనాయికా స్త్రిస్రః
కన్యా పునర్భూః వేశ్యా చ. పటుతా ధార్ష్ట్య మింగితా
కారజ్ఞతా అనుకూలత్వం పరమర్మజ్ఞతా ప్రమాణతా
ప్రతారణం దేశజ్ఞానం కాలజ్ఞతా విషహ్యాబుద్ధిత్వం లక్ష్యా
ప్రతిపత్తిః సోపాయ దూతగుణాః భవతి చాత్రశ్లోకః ;

ఆత్మవాన్ మిత్రవాన్ యుక్తః భావజ్ఞో దేశకాలవిత్
అలభ్యామప్యయత్నేన స్త్రియం సంపాదయేన్నరః.

II సాంప్రయోగికాధికరణమ్.

1. రతావస్థాపనాధ్యాయః.

శశోవృషోశ్వ ఇతి ఇంగతో నాయకవిశేషాః నాయికా పున ర్మృగీ బడబా హస్తినీ చేతి. తత్రసదృశసంప్రయోగేన సమరతాని త్రీణి. విపర్యయేణ విషమాని షట్. విషమేష్వపి పురుషాధిక్యం చే దనంతరసంప్రయోగే ద్వే ఉచ్చరతే. వ్యవహిత మేక ముచ్చతరరతమ్: విపర్యయే పునర్ద్వే నీచరతే. వ్యవహితమేకం నీచతరరతం చ, తేషు సమాని శ్రేష్ఠాని. తరశబ్దాంకితే ద్వే కనిష్ఠే. శేషాణి మధ్యమాని... ... ...

తస్మాచ్ఛోపాయ వైలక్షణ్యమపిభవతి. అభియోక్తాహ మితి పురుషోనురజ్యతే అభియుక్తాహ మనేనేతి యువతి రితి వాత్స్యాయనః... ... ...

2. ఆలింగనవిచారాధ్యాయః

సంప్రయోగాంగం చతుఃషష్టి రిత్యాచతుతే చతుఃషష్టి ప్రకరణత్వాత్. శాస్త్రమేవేదం చతుష్షష్టి రిత్యాచార్యవాదః. ... ...

కృతే ప్రతికృతం కుర్యా త్తాడితే ప్రతితాడితం
కరణేన చ శేనైవ చుమ్బితే ప్రతిచుంబితమ్.

3. నఖరదన జాత్యధ్యాయః.

రాగవృద్ధౌ సంఘర్షాత్మకం నఖవిలేఖనమ్. తస్య
ప్రథమసమాగమే ప్రధానప్రత్యాగమనే ప్రవాసగమనే
క్రుద్ధ ప్రసన్నాయాం మత్తాయాం చ ప్రయోగో ననిత్య
మచండవేగయోగః ... ...

నఖక్షతాని పశ్యంత్యా గూఢస్థానేషు యోషితః
చిరోత్పృష్టా ప్యభినవా ప్రీతిర్భవతి పేశలా.
చిరోత్పృష్టేషు రాగేషు ప్రీతిర్గచ్ఛేత్పరాభవం
రాగాయతన సంస్మారి యదినస్యాన్నఖక్షతమ్.
పశ్యతో యువతిం దూరాన్నఖోచ్ఛిష్ట పయోధరాం
బహుమానః పరస్యాపి రాగయోగశ్చ జాయతే.
పురుషశ్చ ప్రదేశేషు నఖచిహ్నైః వినిహ్నితః
చిత్రం స్థిరమపి ప్రాయశ్చలయత్యేవయోషితః.
నాన్యత్పటుతరం కించి దస్తిరాగ వివర్ధనం
నఖదంత సముత్థానాం కర్మణాం గతయో యథా.

4. దశనచ్ఛేద్యాధ్యాయః.

ఉత్తరోష్ట ముతర్ముఖం నయన మితి ముక్తా
చుంబనవద్దశన రదనస్థానాని ... ...
పరస్పరానుకూల్యేన తదేవం లజ్జమానయోః
సంవత్సరశతే నాపి ప్రీతిర్న పరిహీయతే.

5. సంవేశన చిత్రరతాధ్యాయః.

రాగకాలే విశాలయంత్యేవ జఘనం మృగీ సంవిశే
దుచ్చరతే, అవహ్రాసయంతీవ వాస్తినీ నీచరతే. ... ...

భవతశ్చాత్ర శ్లోకాః :

పశూనాం మృగజాతీనాం పతంగానాంచ విభ్రమైః
తైస్తైరుపాయై శ్చిత్తజ్ఞో రతియోగా న్వివర్ధయేత్.
తత్సాత్మ్యద్వేషసాత్మ్యచ్చతైస్తైర్భావైఃప్రయోజితైః
స్త్రీణాం రాగశ్చ స్నేహశ్చ బహుమానశ్చ జాయతే.

6. సీత్కృతాధ్యాయః.

కలహారూపం సురత మాచుఱుతే వివాదాత్మకత్వా
ద్వామలశీలత్వాచ్చ కామస్య. తస్మాత్ప్రహరణనస్థాన
మంగంస్కంధో శిరస్తస్సనాంతరం పృష్ఠం జఘనం పార్శ్వ
ఇతిస్థానాని. తచ్చతుర్విధం అపహస్తకం ప్రసృతకం ముష్టిః
సమతలకమితి తదుద్భవం చ సీత్కృతం ... ...

నాత్రాత్ర గణనా కాచి న్న చ శాస్త్రపరిగ్రహః
ప్రవృత్తే రతిసంయోగే రాగ ఏవాత్రకారణమ్ ...

నచ సర్వదా న సర్వాసు ప్రయోజ్యాస్సాంప్రయోగికాః
స్థానే దేశేచ కాలేచ యోగే ఏషాం విధీయతే.

7. పురుషోపసృప్తాధ్యాయః.

నాయకస్య సంతతాభ్యాసా త్పరిశ్రమ ముపలభ్య
రాగస్య చానుపశమం అనుమతా తేన తమధోవపాత్య
పురుషాయితేన సాహాయ్యం దద్యా స్వాభిప్రాయాద్వా
వికల్ప యోజనార్థినీ నాయకకుతూహలాద్వా ... ...

ప్రచ్ఛాదితస్వభావాపి గూఢాకారాపి భామినీ
వివృణోత్యేవ భావం స్వరాగా దపరివర్తినీ.
యథా శీలాభవేన్నారీ యథాచరతి లాలనా
తస్యా ఏవ విచేష్టాభి స్తత్సర్వ ముపలక్షయేత్.
నత్వే వర్తా న ప్రసూతాం నమృగీం న చ గర్భిణీం
న చాతి వ్యాయతాం నారీం యోజయేత్పురుషాయితే.

8. ఔపరిష్టకాద్యధ్యాయః.

ద్వివిధా తృతీయా ప్రకృతిః స్త్రీరూపిణీ పురుష రూపిణి చ. తత్రస్త్రీరూపిణీ స్త్రియా వేష మాలాపం శీలాం భావం మృదుత్వం భీరుత్వంముగ్ధతామసహిష్ణుతాం వ్రీడాం చానుకుర్వీత ... ...

తస్మాద్దేశం చ కాలంచ ప్రయోగం శాస్త్రమేవ చ
ఆత్మానం చాపి సంప్రేక్ష్య యోగాన్యుంజీతవానవా
అర్థస్యాస్య రహస్యత్వా చ్చలత్వా న్మనస స్తథా
కః కదా కిం కుతః కుర్యాదితికో జ్ఞాతుమర్హతి.

9. రతారంభావసాని కాద్యధ్యాయః.

నాగరక స్సహామిత్రజనేన సపరిచారకశ్చ కృత పుష్పోపహారే సంచారిత సురభిధూపే రత్యావాసే ప్రసాధితే వాసగృహే కృతస్నానప్రసాధనాం యుక్త్యాపీతాం స్త్రియం సాంత్వనైః పునఃపానేన చోపక్రమేత ... ...

కన్యాభిః పరయోషిద్భిః గణికాభిశ్చ భావతః
విజ్ఞేయే బహుమానేన చతుష్షష్టి విచక్షణః.

III కన్యాసంప్రయుక్తకాధికరణమ్.

1. వరణవిధానాధ్యాయః.

సవర్ణాయాం అనన్యపూర్వాయాం శాస్త్రతోధి
గతాయాం ధర్మోర్థః పుత్రాః సంబంధః పశువృద్ధిః
అనుపస్కృతా రతిశ్చ... ... ...

కృత్వాపి చోచ్చ సంబంధం పశ్చాజ్జాతిషు సం నమేత్
నత్వేవ హీన సంబంధం కుర్యాత్సద్భిర్వినిందితం.

2 కన్యావిస్రంభణాద్యధ్యాయః

సంగతయా స్త్రిరాత్ర మధశ్శయ్యా బ్రహ్మచర్యం
క్షారలవణ వర్జన మూహోర స్తధా సప్తాహం సతూర్యం మం
గళస్నానం ప్రసాధనం సహభోజనం చ ప్రేషా సంబంధి
నాంచ పూజన మితి సార్వవర్ణికమ్ ... ...

3. బాలోపక్రమాద్యధ్యాయః.

ధనహీనస్తు గుణయుక్తోపి మధ్యస్థగుణో హీనాప
దేశోవా సధనోవా ప్రాతివేశ్యః మాతాపితాభ్రాతృషు చ
పరతంత్రః బాలవృత్తి రుచితప్రవేశో వా కన్యా మలభ్యా
త్వన్న వరయేత్ ... ...

బాలక్రీడనకై ర్బాలా కళాభి ర్వ్యావనే స్థితా
వత్సలాచాపి సంగ్రాహ్యా విశ్వాశ్యజన సంగ్రహాత్.

4. ఏక పురుషాభియోగాద్యధ్యాయః.

దర్శితేంగితాకారాం కన్యా ముపాయతోఒభి
యుంజీత ... ...

గుణసామ్యేభి యోక్తకల్పాణా మేకో వరయితా వరః
తత్రాభి యోక్తుః శైథిల్యం అనురాగాత్మకోహిసః.

5. వివాహ యోగాధ్యాయః.

ప్రాచుర్యేణ కన్యాయాః వివిక్తదర్శనస్యాలాభే ధాత్రేయికాం ప్రియసహితాభ్యా ముపగృహ్యోపస్థ శేత్...

సుఖత్వా ద బహుక్లేశా దపి చావరణా దిహ
అనురాగాత్మ కత్వాచ్చ గాంధర్వంప్రవరో మతః.

ద్వి తీ య భా గ ః

I. భార్యాధికరణమ్.

1. ఏకచారిణీవృత్తాధ్యాయః.

భార్యా ఏకచారిణీ గూఢ విశ్రంభా దేవవత్పతి మానుకూల్యేన వర్తేత తన్మతేన కుటుంబచింతా మాత్మని సంనివేశయేత్ ... ...

సద్వృత్త మనువర్తేత నాయకస్య హితైషిణీ.
కులయోషా పునర్భూ ర్వా వేశ్యావా ప్యేకచారిణీ.
ధర్మమర్థం తథా కామం లభంతే స్థానమేవ చ
నిస్సపత్నం చ భర్తారం నార్య స్సద్వృత్త మాశ్రితాః.

2. జ్యేష్ఠావృత్తప్రకరణమ్

జాడ్యదౌశ్శీల్య దౌర్భాగ్యేభ్యః ప్రజానుత్యక్తే రాభీక్ష్ణ్యేన దారికోత్పత్తే ర్నాయక చాపలాద్వా సపత్న్యభివేదనమ్ ... ...

యువతిశ్చ జితక్రోధా యథా శాస్త్రప్రవర్తినీ
కరోతి వశ్యం భర్తారం సపత్నీశ్చాధతిష్ఠతి.

II పారదారికాధికరణమ్

1. స్త్రీపురుష శీలావస్థాపనాధ్యాయః.

వ్యాఖ్యాత కారణా పరపరిగ్రహోపాయాః. తేషు సాధ్యత్స మనత్యయం గమ్యత్వా మాయతిం వృత్తిం చాదితి ఏవ పరీక్షేత ... ...

శంకితాం రక్షితాం భీతాం సశ్వశ్రూ కాంచయోషితమ్
నతర్కయే న్మేధావీ జానన్ప్రత్యయ మాత్మనః.

2. భావపరీక్షాధ్యాయః.

అభియుంజానో యోషితః ప్రవృత్తిం పరీక్షేత తయా భావపరీక్షితో భవతి. మంత్రమవృణ్వానాం దూత్యైనాం సాధయేత్. ... ...

ధీరాయా మప్రగల్భాయాం పరీక్ష్యాయాంచయోషితి
ఏష సూక్ష్మవిధిః ప్రోక్తం సిద్ధా ఏవస్ఫుటంస్త్రియః.

3. దూతీకర్మాధ్యాయః.

దర్శతేంగితేకారాం తు ప్రవిరళదర్శనా మపూర్వాం చ దూత్యోసర్పయేత్. ... ...

అసంకల్పిత మప్యర్థ ముత్సృష్టం దోషకారణాత్
పునరావర్త యత్యేవ దూతీవచన కౌశలాత్.

4. ఈశ్వరకామితాధ్యాయః.

న రాజ్ఞాం మహామాత్రాణాం వా పరభవనప్రవేశో విద్యతే. మహాజనేన హిచరితం ఏషాం దృశ్యతే అనువిధీయతే చ. ... ...

నత్వేవైత ప్రయుంజీత రాజా లోకహితేరతః
నిగృహీతారిషడ్వర్గః తథా విజయతే మహీం.

5. అంతఃపురికా ప్రకరణమ్.

నాంతఃపురాణం రక్షణయోగా త్పురుషసందర్శనం
విద్యతే. పత్యుశ్చైక కత్వా దనేకసాధారణత్వాచ్చ
అతృప్తిస్తస్మా త్తాని యోగత ఏవ పరస్పరం రంజయే
యుః ... ...

III వైశికాధికరణమ్.

1. సహాయగమ్యాగమ్యాది చింతాధ్యాయః.

వేశ్యానాం పురుషాదిగమే రవృత్తిశ్చ సర్గాత్.
రతితః ప్రవర్తనం స్వాభావికం కృత్రిమ మర్థార్థం.....

2. కాంతానువృత్తాధ్యాయః.

సంయుక్తా నాయకేన తద్రంజనార్థ మేకచారిణీ
వ్రత మనుతిష్ఠేత్ ... ...
కామయంతే విరజ్యంతే రంజయంతి త్యజంతి చ
కర్షయంత్యపి సర్వార్థాన్ జ్ఞాయంతే నైవయోషితః.

3. అర్థాగమోపాయాద్యధ్యాయః.

సక్తా ద్విత్తాదానం స్వాభావిక ముపాయతశ్చ.
పరిత్యాగమ్యైస్సంయోగః సంయుక్తా స్వానురంజనమ్
రక్తా దర్థస్య చాదాన మంతేమోక్షశ్చ వైశికమ్.
ఏవమేషేన కల్పేన స్థితా వేశ్యాపరిగ్రహే
నాతి సంధీయతే గమ్యైః కరో త్యర్థాంశ్చ పుష్కలాన్.

V.R. NELLORE MEMORIAL LIBRARY D.P.R.I. Acc. No.

4. విశీర్ణప్రతిసంధానాధ్యాయః.

వర్తమానం నిష్పీడితార్థ ఉత్సృజంతీ విశీర్ణేన
సహసం దద్యాత్ ... ...
సక్తంతు వశినం నారీ సంభాష్య వ్యున్యతో వ్రజేత్
తతశ్చార్థ ముపాదాయ సక్తమే వానురంజయేత్.
ఆయతిం ప్రసమీక్ష్యాదౌ లాభంప్రీతిం చ పుష్కలాం
సౌహృదం ప్రతిసందద్యా ద్విశీర్ణం స్త్రీ విచక్షణా.

5. లాభవిశేషాద్యధ్యాయః

గమ్యబాహుళ్యే ప్రతిదినం చ లభమానా నైకం
ప్రతిగృహ్ణీయాత్. ... ...

6. అర్థానర్థానుబంధసంశయవిచారాద్యధ్యాయః.

అర్థా నాచర్యమాణా నవర్థా అప్యనూద్భవంతి
అనుబంధా స్సంశయాశ్చ. ... ...
సంతి రాగపరా నార్యః సంతి చార్థపరా అపి
ప్రాక్తత్ర వర్ణితో రాగః వేశ్యాయోగాశ్చ వైశికీ.

IV ఔపనిషదికాధికరణమ్.

1. సుభగంకరణాద్యధ్యాయః.

వ్యాఖ్యాతం కానుసూత్రమ్ తదుక్తేస్తు విధిరభిప్రేత
మర్థ మనధిగచ్ఛన్ ఔపనిషదిక మాచరేత్...
తపోయుక్తాః ప్రయుంజీత శిష్టై రనుగత్వావిధీన్
బ్రాహ్మణైశ్చ సుహృద్భిశ్చ మంగళై రభినందితాన్.

2. నష్టరాగప్రత్యానయనాద్యధ్యాయః

చండవేగాం రంజయితు మనక్నువ న్వేగా నాచ

రేత్. ... ...

న శాస్త్ర మస్తీ త్యేతేన ప్రయోగాహి సమీక్ష్యతే
శాస్త్రార్థా న్వ్యాపినో విద్యా త్ప్రయోగాం శ్చైక
దేశికాన్.

బాభ్రవీయాంశ్చ సూత్రార్థా నాగమయ్య విమృశ్చ చ
వాత్స్యాయన శ్చకారేదం కామసూత్రం యథావిధి
తదేతద్బ్రహ్మ చర్యేణ పరేణచ సమాధినా
విహితం లోకయాత్రార్థం నరాగార్థోస్యసంవిధిః
రక్షన్ ధర్మార్థ కామానాం స్థితిం స్వా లోకవర్తినీం
అన్యశాస్త్రస్య తత్వజ్ఞో భవత్యేవ జితేంద్రియః
తదేతత్కుశలం విద్వాన్ ధర్మార్థా వవలోకయన్
వాతిరాగాత్మికః కామీ ప్రయుంజానః ప్రసిద్ధ్యతి.

వి పు ల మ హ ర్షి

బా ల్య ము

పూర్వకాలమున భృగువంశమునఁ బుట్టిన విపులుఁ డనునొకమునికుమారుఁ డుపనీతుఁడై బ్రహ్మచర్యాశ్రమమునఁ బ్రవేశించి విద్యార్థియై దేవశర్మ యనునొకమునిసత్తమునికడ నివసించుచుండెను. దేవశర్మ యాతనిని గన్నకొడుకువలెఁ గాంచుచుఁ నాతనిశ్రద్ధాభక్తులకు వినయవిధేయతలకు నయభయములకు మెచ్చి విద్యాబుద్ధులు గఱపుచుండెను. అచిరకాలమున నాతఁ డఖిల

విద్యలు నద్వితీయముగ నేర్చుటేకాక యోగవిద్యలో నప్రతిమానుఁ డయ్యెను. గురుకులవాసము, బ్రహ్మచర్య దీక్ష, శుశ్రూషాభాగ్యము, శ్రద్ధాభక్తులు, వినయవిధేయతలు, సుగుణసంపదలు, గలయేవిద్యార్థి యేగురునికడఁ జేరి విద్యాబుద్ధులు నేర్వఁజాలఁడు ? ఇట్టిబుద్ధిశాలి యగు విపులుఁడు గురు వగుదేవశర్మకుఁ బ్రియశిష్యుఁ డగుటలో నాశ్చర్యము లేదుకదా !

దేవశర్మకుఁ జక్కనిచుక్క, అన్నులమిన్న, యగురుచి యనుభార్య యుండెను. ఆమె పతివ్రతయై భర్త యడుగులకు మడుగు లొత్తుచు శిష్యజనవత్సలయై యుండెను. ఆమెసౌందర్యమునకు మహేంద్రాదులే ముగ్ధులై యామెను మోహింపఁజొచ్చిరి. ఇంద్రుఁడామెను గాంక్షించి దేవశర్మయాశ్రమమునకు రాకపోకలు మొదలిడెను. ఇంద్రునిపూర్వచరిత్రము నెఱిఁగినదేవశర్మ యాతనిని వారించి తనయాలిని వేయికనులతోఁ జూచుకొనుచుండెను. ఇంద్రునియాస లడియాసలయ్యెను. ఐనాతఁడు తరుణమున కెదురుచూచుచుండెనే కావి నిరాశుఁడు కాఁడయ్యెను.

గురునియోగము

ఇటులుండ నొకమహారాజుచే నొకగొప్పయజ్ఞమును నిర్వర్తింపఁజేయుటకు దేవశర్మ గ్రామాంతరము పోవలసివచ్చెను భార్యారక్షణమున కాతఁ డేమిచేయవ

యునోయాలోచించుకొని తుదకు విపులుని బిలిచి "ఓయీ! నీవు ఉత్తమ మగుభృగుకులమునఁ బుట్టినవాఁడవు. వినయ విద్యలఁ బ్రియశిష్యుఁడవు. సర్వ సమర్థుఁడవు. కావున, నీ కొకముఖ్య మగుపని నొప్పగించి నేను గ్రామాంతర మేఁగవలయు" నని చెప్పెను. విపులుఁ డందుల కంగీక రించి యాజ్ఞాపింపుఁ డని కోరెను. అంత దేవశర్మ యాత నికి ఇంద్రుఁడు రుచిని మోహించి తరుణముకొఱ కెదురు చూచుచుండుటయు, శుచి పతివ్రతయే యైనను స్త్రీసహజ మగుతనమున కతీతురాలు కాలేకపోవచ్చు ననియుఁ దాను తిరిగి వచ్చువఱకుఁ గోటికన్నులతో రుచిని గనిపెట్ట యుండవలసిన దనియు నామె నింద్రునిబారి బడకుండఁ గాపాడవలయు ననియు హెచ్చరించెను.

ఉగ్రతపుఁడు, సూర్యేంద్రసమానతేజుఁడు, ధర్మ జ్ఞుఁడు, సత్యవాది యగువిపులమహర్షి గురునానతి శిర మునఁ దాల్చి "దేవా! ఆ యింద్రుఁ డిట కెటు వచ్చును? ఆతనిరూప మెట్లుండును? తెలుపు" మని కోరెను. దేవ శర్మ "వత్సా! ఇంద్రుఁడు మాయావి. కామరూపి. ఏ రూపమునైన నెప్పుడైనను రాఁగలఁడు. ఆతఁడు కిరీటి, వజ్రభూషణుఁడు. వజ్రాయుధధారి, కుండలాలం కృతుఁడు. కాని, ఆతఁడు ధరింప లేనిరూపము లేదు. పశు పక్షినరరూపములలో నేదియైన ధరింపఁగలఁడు. క్షణక్షణ మున కాతఁడు తనరూపములను మార్చుకొనఁగలఁడు.

దివ్యదృష్టికలవాఁడు తక్క నితరుఁ డెవ్వఁ డాతనిం బట్టు
కొనఁజాలఁడు. నా కాశక్తి యున్న దని యాతనికిఁ
దెలియును. అందుచే శాపభీతుఁడై నాకంటఁబడకున్నాఁడు.
నేను లేనివేళఁ గనిపెట్టి తప్పక రాఁగలఁడు. కావున,
నీవు కడు జాగరూకతతోఁ జూడవలయును." అని చెప్పి
తాను బయనమై పోయెను.

గురుపత్ని సంరక్షణము

గురుఁ డరిగినపిదప విపులుఁడు గురుతరబాధ్యతను
మోయవలసివచ్చెను. ఇంద్రుని గనిపెట్టుట కాతఁ డెన్ని
యుపాయములనో యాలోచించెను. కాని, వాని నన్నిటి
నవలీలగా దాటి యింద్రుఁడు రుచిని గొనిపోఁగలఁ డని
యాతఁ డూహించెను. తుద కాతఁడు యోగమార్గ మవ
లంబించి గురుపత్ని యగురుచిశరీరమును జొచ్చెను, ఆమె
కాసంగతియేమాత్రమునుదెలియదు. అతఁడటు లామెలోఁ
బ్రవేశించి తనకన్నులకాంతి యాకాంతకన్నులకాంతిలోఁ
గలిపి. వాయు వాకాశమువఁ గలిసియుండున ట్లామెశరీ
రమును గలిసి యుండి యామెసంరక్షణమును బూనెను.
ఆతఁ డామెశరీరమును జొచ్చుటకుఁ బూర్వము తనశరీ
రము నాయాశ్రమప్రాంతమున విడిచియుంచెను.

ఇచ్చట నిట్లుండఁగా దేవశర్మ యజ్ఞార్థ మెటకో
దూరగ్రామమున కేఁగె ననియు రుచి యొక్కతెయే

యాశ్రమమునఁ గల దనియు విని యింద్రుఁడు చక్కగ నలంకరించుకొని యాశాబద్ధుఁడై దేవశర్మ యాశ్రమమునకు విచ్చేసెను. ఆశ్రమప్రాంగణమున విపులునిబొంది నాతఁడు కాంచెను. లోన పీనశ్రోణిపయోధర, పద్మదళ విశాలాక్షి, పూర్ణచంద్రవదన, రుచిరాపాంగ యగురుచి యాతనికంటఁబడెను. ఆతఁడు కామవశుఁడై యామెను సమీపించెను. మహాసతివ్రత యైనను రుచి యాతని అతి సుందరరూపమును గాంచఁగనే యాతని కెదురై "నీ వెవఁడవు? ఏల వచ్చితి?" వని యడిగెను. ఆమె నావేశించియున్న విపులునిసంగతి యెఱుఁగక, ఇంద్రుఁ డామెతో "సుందరీ! నీ పొందు గోరి చిరకాలమునుండి దిన మొకయుగముగాఁ గడపుచుంటిని. నీపతి యున్న పుడు వచ్చిన నాగతి యేమగునో నే నెఱిఁగి యాతఁడు లేని యీయవకాశమును బురస్కరించుకొని వచ్చితిని. ఒక్కనిమిషమైన నీకఁ దాళఁజాలను. నీవిగికొఁగి లొసఁగి, అధరసుధ నందిచ్చి, కామకేళిఁ దేల్పు" మని ప్రార్థించెను. రుచి దేహము కామవశమై యింద్రుని పొందు గోరుట నెఱిఁగిన విపులుఁడు యోగబలమున దాని నరికట్టి యామెకు సర్వాంగబంధన మొనరించెను. దానితో నామె కదల లేదు. మెదల లేదు. పలుక లేదు కులుక లేదు. ఇంద్రుఁడు కామత్వర పెచ్చిన నామె కెన్నియో సంజ్ఞలు చేయుచుండెను. కాని యవి నిష్ప్ర

యోజనములయ్యెను. నిశ్చేష్టయై యున్నరుచిని గాంచి యింద్రుఁడు సిగ్గుపడెను. కాని, యాతఁ డామెప్రేము కొల్లగొన మరల మరలఁ బలుకరించెను. తుద కామె నోటినుండి "నీ వేల వచ్చితివి? పొ" మ్మను శబ్దము పురుష కంఠమునుండి వచ్చినట్లు తోఁచుచు వినఁబడెను ఆది విని యింద్రుఁ డనుమానపడి యిది యేమని దివ్యదృష్టిని జూచెను. అపు డాతనికి సర్వము గోచరించెను. కాని యింద్రునకు గురుసమశక్తిసంపన్నుఁ డగువిపులుఁడు తన్ను శపించునేమో యని చాల భయము కలిగెను. అందుచే నాతఁడు కాముకతఁ గట్టిపెట్టి నిశ్చేష్టుఁడై నిలి చెను. విపులుఁడు గురుపత్నిశరీరమును విడిచి తనశరీర మును ప్రవేశించి లేచివచ్చి భయభ్రాంతుఁడై నయింద్రుని "ఓరీ! దేవసామ్రాజ్య మేలువాఁడవయ్యు నింతయింద్రియ చాపల్యముఁ గాంచితివి. రక్తమాంసాస్థికల్పిత మగు దుర్గంధభూయిష్ఠశరీరముపై నింత కామలాలసతయా? దుర్మార్గా! ఇట్టియకృత్యమునకేగదా గౌతమమహర్షి శాపమును గాంచి తేజోహీనుఁడవైతివి? నీ కింక నేల బుద్ధి రాలేదో. నీపై దయదలఁచి విడుచుచున్నాను. శీఘ్రమే వచ్చినదారిని బొమ్ము. లేదా క్షణములో నిన్ను భస్మము చేయఁగలను. ఇట్టినీచపుఁబను లిఁక గట్టి పెట్టుము. బుద్ధి తెచ్చుకొని బ్రదికెద నని యెట్టుపెట్టు కొనుము. పతివ్రతలను, మహర్షులను సేవించి శుభములు

పొందుము. ఋషిపత్నులపొందు గోరి వంశవినాశముఁ గొనితెచ్చుకొనకుము. అని పెక్కుగతులఁ జీవాట్లు పెట్టెను. ఇంద్రుఁడు హీనతేజుఁడై సిగ్గుపడిపోయి వెంటనే యంతర్ధానమయ్యెను భ్రష్ట కావలసినరుచి ఘోరప్రమా దమునుండి తప్పి తన్నుఁ దప్పించినవిపులు నెంతయు శ్లాఘించెను. గురూజ్ఞఁ బాటింపఁగలిగితి నని విపులుఁ డపరిమితానంద మందెను. ఇది జరిగిన రెండుగడియలకే దేవశర్మ పని ముగించుకొని యాశ్రమమునకు పచ్చి చేరెను.

గురువునకు జరిగిన సంగతి యంతయుఁ జెప్పి శిష్యుఁ డగు విపులుఁడు గురుపత్నిని దిరిగి గురువున కొప్ప గించెను. దేవశర్మ శిష్యుని మహత్త్వమునకు మిక్కిలి సంతసించి యాతనిగురుభక్తిని స్థిరధర్మమును మెచ్చి మేలుమే లని హెచ్చరించి "వత్సా! నీ వేదే నొకవర మును గోరుకొమ్ము ఇచ్చెద"నని పలికెను. "దేవా! నిరం తరధర్మ బుద్ధియు దైవచింతనము నాకనుగ్రహింపు"మని విపులుఁడు ప్రార్థింప దేవశర్మ యట్లే యని యాతనిని పీడుకొల్పి తనయాశ్రమమునఁ దానును భార్య యగు రుచియు యథాపూర్వము తపోవ్రతదీక్షలఁ గాలము గడపుచుండెను.

విపులుఁడు గురుననుమతిఁ గొని వెడలి వేఱొకచో నొకయాశ్రమమును నిర్మించుకొని యందు నిరంతరతపో

నియమధనుఁడై నిర్విచారముగ నివసించు చుండెను. ఆతఁడు తపశ్శక్తికతమున భూలోకమునుండి స్వర్గలోక మునకు స్వర్గమునుండి భూలోకమునకు రాకపోకలు నిరాతంకముగ నొనరించుచుండెను.

విపులుఁడు గురుపత్నికి దివ్యసుమములు తెచ్చియిచ్చుట

ఇట్లుండ దేవశర్మసతి యగురుచి ప్రభావతి యను తనయక్కయింటి కొకదినమునఁ బోవుచుండఁగా దారిలో నొకయప్సరస విడిచిన మనోహరకుసుమములఁ గొన్నిటిఁ జూచి వానిని దీసికొని తలలోఁ బెట్టుకొనెను. పిదప నామె ప్రయాణము సాగించి ప్రభావతియింటికిఁ బోయెను. ప్రభావతి యంగదేశపురా జగుచిత్రరథుని భార్య. ఆమె యాప్యాయముగా నింటికి వచ్చినచెల్లెలిని రుచిని గౌఁగిలించుకొని యామెకొప్పులోఁ గలమనోహర కుసుమములఁ జూచి "చెల్లీ! నీ కీపూవు లెక్కడివే? చాల బాగున్నవి, నా కెక్కైన నిట్టివి కొన్ని తెప్పించిపెట్టవే!" అని మిక్కిలి మక్కువతోఁ గోరుకొనెను. రుచి యది యెంతపని యక్కే తెప్పించెద నని యక్కతోఁ జెప్పి జరిగినసంగతి పతి యగుదేవశర్మకుఁ జెప్పి యట్టిపుష్పము లను దెప్పింపుఁ డని ప్రార్థించెను. దేవశర్మశిష్యుఁడగు విపులుని బిలిపించి తనయొక్కయు, తనయాలియొక్క యు, ప్రభావతియొక్కయుకోరిక నెఱిఁగించి యెక్కైన వారికోరిక దీరుపు మని కోరెను. విపులుఁడు సరే యని

యవి తొలుత రుచికి లభించినచోటికే పోయి యటఁ దస
తపళ్ళకిత్తివలన మటికొన్ని పడియుండుట చూచి వానిని
దీసికొని వచ్చుచుండఁగా నొకనిర్జనవనమున నొకరిచేయి
యొకరు పట్టుకొని చక్రాకారముగాఁ దిరుగుచున్న
యిద్దరు పురుషులను జూచెను. వారి కంతలో నేలొకో
మేదో కలహము కలిగెను. వెంటనే వా రభయులు
నొట్టుపెట్టుకొనుచు "మనలో నసత్యమాడినవానికి విపులు
నకుఁ బట్టుదుర్గతి పట్టుఁగాక" యనుకొన విపులుఁ
డామాట లాలించెను. తనమాట యంతనీచముగా వారు
చెప్పుకొనుట కాశ్చర్యవిషాదము లందుచు నాతఁడు
ముందునకుఁ బోవ నాఱుగురువ్యక్తులు పాచికలాడు
కొనుచుఁ గానవచ్చిరి. వారును వివాద మేదో కలుగఁగా
నొకఁ డొకఁడే తా నసత్యదూ్యత మాడినచోఁ దనకు
విపులునికిఁ గలిగినదుర్గతి పట్టుఁగాక యనిశపథముపలుకుట
నాతఁడు విని నిలువున నీరయిపోయెను. ఆతఁ డెటులో
ఆప్రూవులతో నింటికేఁగి గురునకు వాని నర్పించి నమస్క
రించెను.

గు రు క టా క్షి ము

దేవశర్మ యాప్రూలను రుచి కిచ్చి విపులుని బిలిచి
"ఓయీ! ఆవనమున నీవు కన్నచిత్రము లేమో
చెప్పు" మని యడిగెను. విపులుఁడు తాను గన్నవ్యక్తు
లనుగూర్చి వా రన్నపలుకులఁగూర్చి విన్నవించి "అయ్యా!
వా రెవరు? వా రట్లనుటకుఁ గారణ మేమి?" అని

ప్రశ్నించెను. అంత గురుఁడు శిష్యునితో "ఓయీ! నీకు మొదటఁ గానఁబడ్డజంట అహోరాత్రములు. చక్రాకార మున నవి తిరుగుచు నీదుష్కృతమును నీ కెఱింగించెను. మఱి పాచికలాడు షట్కము ఋతువులు. అవి నిదోషము నెఱుఁగఁజాలినవి. ఇట్లహోరాత్రములు ఋతువులు మానవుఁ డొనర్చుపుణ్యపాపముల నరయుచునే యుం డును. మూర్ఖుఁ డగునరుఁడు రహస్యముగాఁ బాపము లొనరించుచుఁ ద న్నెవ్వఁడును జూడ లేదనుకొని మోస పోవును. పురుషుఁడు నిత్యము నొనర్చుపుణ్యపాపకర్మము లను అహోరాత్రములు ఋతువులు నెఱిఁగి యాతని కాపుణ్యపాపములఁ దెలుపుచునే యుండును. నీవు గురు పత్ని నావేశించినదోషము నవి యెఱిఁగి యాదోషమును నీనుండుఁ బ్రదర్శించినవి. నీవు రుచిని దుర్వృత్తినుండి కాపాడితివి. దురుద్దేశముతో నీ వామెలోఁ బ్రవేశించి యావేశింపలేదు. కాన సమస్త మెఱిఁగిననేను నీ కావిష యమున దోషము లే దని యూరకుంటిని. కాని, యది దోషమే ఆదోషముకతమునఁనే నీ కాయనుభవము కలిగి నది. నీ కాదోష మెల్ల పోవునట్లు నేను వరమిచ్చెదను. నీ వీఁక మహోత్తముఁడవై తపస్సిద్ధి గాంచి తరించెదవు గాక!" అని యాశీర్వదించెను.

ఈవిధముగా విపులుఁ డజ్ఞానమున నొనరించిన దోషము నశింప నాశ్రమమున కేఁగి పెక్కువిధములతప మొనరించి జ్ఞానసంపన్నుఁడై మోక్షము నందెను.

సాందీపని మహర్షి

జననము : బాల్యము

ఆవంతిపురము తొల్లి యఖిల సౌభాగ్యములకు నిలయమై యుండెను. అందులకుఁ గారణ మందు వేద జ్ఞులు, శాస్త్రజ్ఞులు, పురాణజ్ఞులు నగు బ్రాహ్మణోత్తములు నిరంతర తపోవ్రత పరాయణులు, సంతత స్వాధ్యాయప్రవచన దీక్షాదక్షులు నయి యుండుటయే. వారిలో సందీపనుఁ డను నొక మహర్షి జ్ఞానతేజమున బ్రహ్మవర్చస్సమున మిక్కిలి ప్రకాశించుచు సార్థకనామధేయుఁడై

యుండెను. ఆమహనీయుఁడు బ్రహ్మచర్యాశ్రమమును గురుకులవాసమునఁ గడపి వేఁబాదివిద్యల నభ్యసించి తపో యోగముల నాఁటితేరి గృహస్థాశ్రమమును స్వీకరించి యాదర్శబ్రాహ్మణుఁడై యలరారుచుండెను.

కాలక్రమమున సందీపనముని దయవలన నాతని పత్ని గర్భము ధరించి నవమాసములు నిండినపిదప నొక శుభముహూర్తమున నొక పుత్రరత్నమును గాంచెను. సందీపనముని సంతోషమున నాతనికి జాతకర్మాదికమును నడపెను. అబాలుఁడు సాందీపని (సందీపనుని కొడుకు) యని పిలువఁబడుచుండెను. సాందీపని బాల్యమును గడపి యుపనీతుఁడై సమస్త వేదశాస్త్రములను సాంగోపాంగ ముగా నభ్యసించెను. పిదప నాతఁడు సమస్త వేదరహస్య ములను దెలిసికొని సత్యవాది, దయాశాలి, ప్రియదర్శ నుఁడు, సాత్త్వికుఁడు, విష్ణుపూజారతుఁడు, వివేకధనుఁడు నై వెలుఁగొందెను. విద్యాదేవితోపా టాతనిని దపోలక్ష్మి కూడ వరించెను. సాందీపని తపశ్శక్తికతమునఁ దండ్రికి దీటయిన తనయుఁ డనుఖ్యాతి నార్జించెను.

వివాహము : సంతానము

కొంతకాల మైనపిదప సాందీపని బ్రహ్మచర్యా శ్రమమును విడిచిపెట్టి గృహస్థధర్మమును స్వీకరించెను. సద్గృహస్థుఁడై విరాజిల్లు నామహనీయుఁడు ధర్మపత్ని యం దొక సుపుత్రునిం గాంచెను. ఆబాలుఁ డాబాల్యము

నుండియు విష్ణుభక్తుఁడు, విరాగసంపన్నుఁడు, విజ్ఞానరాశి, వివేకనిలయుఁడు నై వెలసెను. ముక్కుపచ్చ లారక ముందే యాతఁ డేకసంథాగ్రాహియై తండ్రికడ సర్వ విద్యల నభ్యసించెను. విద్యకుతోడు వివేకము, వివేకముసు గూడి వినయము, వినయమును మించి విజ్ఞత, వీని నన్ని టిని మించినయాత్మ నాత్మవివేకము నాతని కలవడెను. ఆతనికి బాల్యమునసే కలిగినయనుపమాన వైరాగ్యసంపద వలన జీవితము ఈణిక మనియు నందు సాధింపవలసిన దనంతమనియు సంసారబంధమునుండి చావుపుట్టుకల చక్ర మునుండి తప్పించుకొను సత్వరయత్నమున నిమగ్నుఁడు కాని మానవుని జన్మ మెంతయు వ్యర్థ మనియు నాతఁడు విశ్వసించెను. గతానుగతికముగాఁ దానును వివాహమాడి బిడ్డలఁ గని బంధములఁ బెంచుకొని త్రెంచుకొనుట కాతని మన స్సంగీకరింపదయ్యెను. దానికితో డాతనిమనస్సు విష్ణుకథాసుధారసమును వినుచు లేక త్రావుచు సర్వం విష్ణుమయం జగత్తనుభావము వెల్లి విరియ నాతఁడు భక్తపుంగవుఁడై విష్ణుకథాలాపములఁ గాలము వెళ్ళఁ బుచ్చఁజొచ్చెను.

పుత్రమరణము

సాందీపనిపుత్రుఁడు బహుపురాణముల నవలోకించి యందలిసారము నాకళించినదిట్ట. ప్రభాసతీర్థ మహాత్మ్య మాతని కొంటఁబట్టెను. మాఘమాసమునఁ బూర్ణిమా

దినమునఁ బ్రాతఃకాలమునఁ బ్రభాసతీర్థమున మునిఁగి దేహమును విడఁగల్గు మహానీయుఁ డిహలోక బంధములఁ ద్రెంచుకొని సారహీన మగుసంసార కాంతారమున దారి దప్పి చరించుదురవస్థఁ బడక తరించు ననీ యాతఁ డెన్నియో పర్యాయములు చదివి విని తన కట్టి యదృష్ట మబ్బునా యనీ యాతఁ డనుకొనుచుండెను. ఇట్లుండ నొకనాఁ డాతఁడు తోడిబాలురతో స్నానార్థము ప్రభాస తీర్థమున కరిగెను. నాడు మాఘపూర్ణిమ. అందు దిగి యాతఁడు స్నాన మొనరించుచు నీపుణ్యకాలము నిఁక దాఁటఁ బెట్టరా దనుకొని "ఓవనజాక్ష! కృష్ణ! అచ్యుతా! నిన్ను స్మరించుచు నీపుణ్యదివసమున నిందు మునిఁగి బొంది వీడెదను. నన్ను నీలోఁ గలుపుకొమ్ము. ఈ జన్మ జరామరణ చక్రమునుండి నన్నుఁ దప్పింపుము. భవవార్ధిని బడిపోకుండ రక్షింపుము. నీపాదపద్మముల కడ నాకుఁ గొంచెము స్థానముఁ గల్పించి నన్నటఁ బడియుండ ని" మ్మని భక్తిప్రపత్తితో నాబాలుఁ డందు మునిఁగిపోయెను. స్నానార్థ మందు దిగినవిప్రబాలు రందఱును బైకి వచ్చిరి. కాని సాందీపనిపుత్రునిజాడ కానరా దయ్యెను. ఆతఁడు తననిర్ణయము నెప్పు డెవరికిని జెప్పియుండని కారణమున నప్పని జరిగియుండు నని యెవ్వరు నెఱుఁగజాల కుండిరి. తోడిబాలురు చాలసేపట వేచి వేచి వెదకి వెదకి వేసారి వేసారి తుద కింటి కేఁగి సాందీపని కావృత్తాంత మెఱిం గించిరి.

సాందీపని తనకొడుకు దివ్యమృతి నందె ననియు నాతఁడు విష్ణురఱితుఁడై వెలయుచుండు ననియు విశ్వసించి జన్మమృత్యువులసార మెఱిఁగినమహనీయుఁడగుట పుత్రవియోగదుఃఖమున బెంబేలుపడక ధైర్యమవలంబించి వైరాగ్యము నూతగాఁ గొని జ్ఞానము నాశ్రయించి చెక్కుచెదరక తన కేమియు జరుగనట్లు చిత్తశాంతియుతుఁడై చెలువొందెను. కాని, యాతనిపత్ని స్త్రీసహజ మగు నేకైకపుత్రవేమను విడువఁజాలక యాతనికై విలపింపఁజొచ్చెను. సాందీపని యామెకు ధైర్యము చెప్పి చావుబ్రదుకులమర్మములఁ జాటి జీవితములయస్థిరత్వము నెఱిఁగించి యుత్తమమ్మతుల నుదాహరించి తమ పుత్రుఁడు విష్ణుభక్తు డగుట విష్ణుసంరక్షితుఁడై శాశ్వతసౌఖ్యము నందియుండు నని వినిపించెను. ఆమె యప్పటికి దుఃఖము వీడి భర్త తెలిపినగతిని బ్రహ్మానుసంధానమున సుఖముగా నుండెను.

బలరామకృష్ణులకు గురుత్వము

బలరామకృష్ణులు కంసవధానంతరము తమ తల్లిదండ్రు లగు దేవకీవసుదేవులను విడుదల చేయించిరి. పిదప దేవకీవసుదేవులు గర్గాదిభూసురోత్తములచేఁ దమపుత్రుల కుపనయనమహోత్సవముఁ జేయించిరి, వసుదేవుఁడు బ్రాహ్మణులకు సదక్షిణముగా ననేక గోహిరణ్యాదానము లొనరించి తొల్లి రామకృష్ణులజన్మసమయమందుఁ దన

మనసున నర్పించిన గోవుల నుచ్చరించి యిచ్చి వచ్చిన విప్రుల కెల్ల యిచ్చవచ్చినన్ని కామితముల నొసంగెను. అనంతరము వసుదేవుఁడు రామకృష్ణులకు గురువు నన్వే షింపఁ దొడఁగెను, గర్గాదిపురోహితులు కాశీప్రాంతమునఁ గల యవంతిపురవాసి సాందీపనిమహర్షి యండులకుఁ దగినవాఁ డని సూచించిరి. సర్వజ్ఞులు, జగద్గురువులు, సంపూర్ణులు నయ్యు రామకృష్ణులు గురుశుశ్రూషా లభ్య మగువిద్యయే విద్య యని లోకమునకుఁ జాటునిమిత్తము గురువును జేరి చదువుకొన నంగీకరించిరి.

బలరామకృష్ణులు ప్రమదాంతఃకరణులై బ్రహ్మ చారులై విద్యార్జనకై చని మహావైభవరాశియైన కాశిని జేరి తత్తీరమునఁ గల యవంతిపురమున సకల విద్యావిలాసియు, సంతతభగవచ్చరణారవింద సేవామనీషియు నగు సాందీపని మహర్షిని జేరి సాష్టాంగనమస్కారము లొనరించి యామహనీయుని శిష్యత్వ మాసించి శుద్ధభావవర్తనముల నాతని సేవింపఁదొడఁగిరి. కొన్నాళ్లు కాఁడు వీరిసేవల కలరి సర్వజగన్నియంతలు తనకడ సాష్టాంగపడుట కచ్చెరువంది సంతుష్టాంతరంగుఁడై వారలకు విద్యలెల బోధింపఁ దొడఁగెను.

"వేదశ్రేణియు నంగకంబులు ధనుర్వేదంబుఁ దంత్రంబు మన్వాదివ్యాహృత ధర్మశాస్త్రములు నుద్యన్న్యాయముం
దర్కవిద్యాదక్షత్వము రాజనీతియును శుద్ధప్రక్రియం జెప్పె నా భూదేవాగ్రణి రామకృష్ణులకు సంభూత ప్రమోదంబునన్."

బలరామకృష్ణులు నొక్కనాఁ డొకొక్కవిద్య ఒకసారి విన్నంతనే నేర్చి యందుఁ బరిపూర్ణ పాండిత్యము సంపాదింపఁగల్గిరి, చిత్రమేమనఁగా

"గురువులకు నెల్ల గురులై
గురులఘుభావములు లేక కొమరొందు జగ
ద్గురులు త్రిలోకహితార్థము
గురుశిష్యన్యాయలీలఁ గొలిచిరి వేడ్కన్"

భాగ. ౧౦ స్కం, పూ.భా. ౧౪౧౪

ఆహా ! ఏమి యదృష్టము ! త్రిమూర్తులను బరీక్షించుశక్తి భృగుమహర్షికిఁ గలిగినది. త్రిమూర్తులను జంటిబిడ్డలఁ జేయుశక్తి అనసూయా సాధ్వికిఁ గలిగినది. శ్రీరాముని కి గురువగు నదృష్టము వసిష్ఠునకుఁ గలిగినది. విష్ణుమూర్తిని బుత్రునిగాఁ గనుయోగము కశ్యపాదులకే కలిగినది. పదునాలుగుభువనములకుఁ గుదురులగు బలరామకృష్ణులకుఁ బాఠము చెప్పు నదృష్టము వేలాది విప్రులలో నొక్క సాందీపనికే గలిగినది, అదృష్టశ్రుత పూర్వమగు మహాయోగముఁ గన్న సాందీపని భాగ్య మెంతటిదో !

గురుదక్షిణ

అచిరకాలముననే యన్నివిద్యలు నేర్చినబలరామకృష్ణులను బిలిచి సాందీపని తా నిఁక నేర్పఁగలిగినవిద్య యేదియు లేదని పలికెను. బలరామకృష్ణులు గురువునకు గురుపత్నికి నమస్కరించి తమ్మిఁ గన్నబిడ్డలవలెఁ గాంచి

విద్యాబుద్ధులు గఱపినందులకుఁ గృతజ్ఞత తెలిపి యేదేని గురుదక్షిణఁ గోరుకొమ్మని యర్థించిరి. సాందీపని సంతోషముతోఁ దనసతివంకఁ జూచెను. ఆమె ప్రభాసతీర్థమున మరణించినతనపుత్రుఁడు పునర్జీవితుఁడు కావలయు ననుకాంక్షతక్క అన్యకాంక్ష తన కేమియు లేదని నుడివెను. బలరామకృష్ణులు సాందీపనిని మఱిమఱి యర్థింపఁగా నాతఁడు "వత్సలారా! మీరు జగదతీతప్రజ్ఞావంతులు, మీకు సాధ్యము కానిపనియే యుండదు. మాయేకైక పుత్రుఁడు మున్నఁ బ్రభాసతీర్థమున మునిఁగి చని పోయెను. నే నెన్ని చెప్పినను నాసతి పుత్రమరణఖిన్నయై వాపోవుచునే యున్నది. మీకు గురుదక్షిణ యీవలయు ననుగట్టిసంకల్ప మున్నయెడల మృతపుత్రుని దీసికొని వచ్చి మా కిండు. అంతకు మించి మాకు దేనియందును వాంఛ లేదు. "అని పలికెను. ఆమాట లాలించి బలరామ కృష్ణులు గురుపుత్రమరణవిధమును సవిస్తరముగాఁ దెలిసి కొని మృతపుత్రుని దెచ్చి సమర్పించి గురుదక్షిణగా నొసఁగుదు మని చెప్పి బయలుదేఱి వెడలిరి. సాందీపని దంపతులకుఁ గలిగిన యానంద మింతింతనరాకుండెను.

బలరామకృష్ణులు రథారూఢులై బయలుదేఱి పోయి సముద్రముకడ కేఁగి "ఓసముద్రరాజా! నీవు మాగురుపుత్రుని దీసికొనివచ్చి మా కొప్పగింపనియెడల నీపని పట్టెదము. జాగ్రత్త" యని హెచ్చరించిరి, పరమ

భీతుఁడై సముద్రుఁడు వారిపాలి కేతెంచి "మహాత్ము లారా! ఇందు నాదోష మేమియు లేదు. మీగురు పుత్రుఁడు ప్రభాసతీర్థమున మరణోద్యుక్తుఁడై దిగినంతనే యొక పెద్దయల యాతనిని లోనికి లాగుకొనిపోయెను. ప్రభాసతీర్థమధ్యమునఁ గల పంచజనుఁ డనురాక్షసుఁ డాబాలుని ప్రింగి నాలో వచ్చి దాఁగికొనియున్నాఁ" డని నివేదించెను. అపుడు కృష్ణుఁడు బలరాముని గట్టున నుంచి తాను శంఖనాదము చేసి యాసముద్రమధ్యముం జొచ్చిపోయి యందు దాఁగియున్న పంచజనరాక్షసుని బట్టి వానిపొట్ట చీల్చి యందు గురుపుత్రునిఁ గానక యొక దివ్యశంఖమున్నఁ గైకొని సముద్రము వెలికి వచ్చి యన్న యగుబలరాముని గూడి రథమెక్కి పోయి సంయమని అనుపేరు గలయముని పట్టమును జేరి ప్రళయకాల మేఘ గంభీరనినదభీషణ మగుశంఖము పూరించిన సకలలోక భయప్రదుఁ డైన యముఁడే భయపడిపోయి బయటికి వచ్చి బలరామకృష్ణులను జూచి వారు లీలామనుష్యు లయినవిష్ణుమూర్తులని యెఱిఁగి భక్తితో సేవించి సర్వ భూతమయుఁ డగు కృష్ణునకు ననుస్కరించి వచ్చినపని యడిగెను. శ్రీకృష్ణుఁ డాతనికి విషయ మంతయుఁ జెప్పఁగా విని యముఁడు శ్రద్ధాభయభక్తియుక్తుఁడై సాందీపనిపుత్ర రత్నమును గొనితెచ్చి యిచ్చి సాష్టాంగ మెఱఁగెను. బలరామకృష్ణు లాతని నెచ్చెలిగాఁ గైకొని

గురుపుత్రుని రథమెక్కించి తీసికొని వచ్చి గురుదంపతుల కొసంగ వారు

"కాలుని వీటికిఁ జని మృత
బాలకుఁ దే నొరులవశమె భవదీయకృపన్
మేలు దొరఁకొనియె మాకు వి
శాల మగుంగాక మీయశము లోకములన్"

అని సంస్తుతించి హృదయపూర్వక మగు ఆశీర్వచన పరంపరతో వారిని వీడ్కొలిపిరి. బలరామకృష్ణులు కృతార్థులై మధురాపురి కేఁగిరి.

సాందీపనిపుత్రుఁడు తాను స్వచ్ఛందముగనే చని పోయుతి ననియుఁ దనబ్రహ్మచర్యాదిఫలముగను వంశాను గతమహాపుణ్యాముకతమునను దనకు యమలోకమున దివ్యగౌరవమే జరిగె ననియు నందలివిశేషములను దలి దండ్రుల కెఱిఁగించి వారి నానందాంబుధి నోలల నాడిం చెను. సాందీపని చిరకాలము ధర్మాత్ముఁడై గృహస్థా శ్రమమును నిర్వర్తించి బహుశిష్యులకు విద్యాదాన మొనరించి తుదకు సన్న్యస్తచిత్తుఁడై సర్వేశ్వరపాదక మలములఁ జిత్తముఁ జేర్చి శ్రీకృష్ణకటాక్షమున మహా యోగులైన నందఁజాలనికైవల్య మంది చరితార్థుఁ డయ్యెను. *

---

* పద్మపురాణము, భాగవతము, హరివంశము.

సారస్వతమహర్షి

జననము

దధీచిమహర్షి మహోగ్రతపస్సు చేసిన మహానీయుఁడగుటచే బ్రహ్మతేజ మాతని నావహించెను. అతఁడొక దివ్యతేజోగోళమువలెఁ బ్రకాశించుచు నద్వితీయ సౌందర్యస్వరూపి యయ్యెను. సరస్వతీ నదీతీరమున నాతఁడుండి నరస్వతీనదిలోనికి స్నానపానములకు రాకపోక లొనరించునపుడు చూచినసరస్వతి యాతనిని మోహించి యుండెను.

దధీచి ధీశాలిత్వము, మహాతపస్సు, బ్రహ్మవాదిత్వము, జితేంద్రియత యింద్రునికిఁ గన్నెట్టి కలిగించెను. ఆతఁ డీతని నెట్లైన స్వాధీనపఱచుకొనఁ దలఁచి యివి యిచ్చెద నవి యిచ్చెద నని యాతని నాశపెట్టఁ జూచెను. కాని, నిష్కామియు, నిరుపమ నిష్ఠాగరిష్ఠుఁడు నగు నాతఁడు వాని నన్నిటిని దృణీకరించెను. వేఱుపాయము లేక యింద్రుఁ డలంబుస యనునప్సరసను బిలిచి "తరుణీ! ఆదధీచిని నీవెట్లైన నొడఁ బఱచుకొని యాతని తపస్తేజమును హరింపవలయును. ఇం కొండుపాయము లేదు. నీకు నేనెల్లపుడుఁ గృతజ్ఞుఁడనై యుందు" నని బతిమాలుకొనెను. ఆమె యింద్రునికోరిక తీరుపఁ దలఁచి సర్వాంగ సుందరియై సరస్వతీ నదీతీరమునకు వచ్చి చేరెను.

దధీచి సరస్వతీనదియందు స్నానము చేయఁ బోవుచున్న సమయమందు జగదేకసుందరి యగు నప్సరస యాతనిని సమీపించి మారవికారములను జూపెను. దివ్యసుందరవిగ్రహ యగు నామెనుఁ గాంచినంతనే భావితాత్మఁ డగు నామహర్షికి రేతఃపతనము కాకుండెను. ఆతఁ డామెవంకఁ జూడ మాని నదిలో దిగినంతనే యాత నిరేత మానదీజలములఁ బడెను. సరస్వతీనది వెంటనే స్త్రీరూపమును ధరించి యారేతమును గైకొని గర్భవతియై కాలక్రమమున నొకపుత్రుని గాంచెను. ఆతఁడే సారస్వతుఁడు.

పితృదర్శనము

కొంతకాలమైన పిదప దధీచిమహర్షి నక్షత్రమధ్య మందలి చంద్రునివలె ఋషులమధ్యఁ గొలువుదీరి యున్న సమయమున సరస్వతీనదీదేవి తనయల్లారు ముద్దుబిడ్డ నెత్తుకొని దివ్యముగఁ దేజరిల్లుచు నటకు విచ్చేసెను. అపుడు సర్వమునిజననేత్రములు నాతల్లి బిడ్డలపైఁ బ్రసరించెను. దధీచి యంతధైర్యముగాఁ దనయాశ్రమమును బ్రవేశించి ఋషిమధ్యమున కట్లు నిర్భయముగాఁ జొచ్చు నామె యెవ్వ రని దివ్యదృష్టిని జూడఁగానే యామహానీయుని కంతయుఁ దెలిసెను. సరస్వతీనది దధీచిని సమీపించి నమస్కరించి "ఓబ్రహ్మర్షీంద్రా! ఈబాలచంద్రుఁడు నీపుత్రుఁడు. నీయందుఁ గలభక్తి శ్రద్ధలచే నీవుమున్ను అలంబుస యను నప్సరసను గాంచినంతనే నాజలములలో విడిచిన వీర్యమును బరిగ్రహించితిని. త్రిలోక సన్నుతుఁడవగునీతేజము వ్యర్థము కారా దని నే నాఁడుదానినై దానిని గ్రహించి గర్భవతినై యీపుత్రుని గాంచి నీకొప్పగింపఁ దీసికొని వచ్చితిని. ఈతఁ డనిందితుఁడు. ఈపుత్త్రిరత్నమును స్వీకరించి న న్ననుగ్రహింపు" మని పలికెను.

దధీచి సంతోషముతో లేచి సరస్వతీనదీమతల్లికి మ్రొక్కి "మహాభాగా! నీవు తొల్లి బ్రహ్మసరోవరమున నుద్భవమందితివి, సంశ్రితవ్రతు లగుమునులు నీతత్త్వ

మెఱింగి ని న్నారాధింతురు. ప్రియదర్శన వగునీవు నా కతిప్రియ మొనరించితివి. నీకుఁ గృతజ్ఞుఁడను. ఈనీ పుత్రుఁడు నీపేరనే సారస్వతుఁ డని ప్రఖ్యాతి నందును. ఈతఁడు త్రిలోకారాధ్యుఁ డగుదివ్యమునియై లోకసంర క్షణ మొనరించి శుభప్రదుఁడు కాఁగలఁడు. నీవు నాకొన రించినయుపకారమునకుఁ బ్రత్యుపకారముగా నీకుఁ గొన్నివరము లనుగ్రహించెదను. స్వీకరింపుము నీజలము లలో స్నానమొనరించి శుచియై నీజలములచేఁ దర్పణ మొనరించినవారికి విశ్వేదేవతలు, పితృదేవతలు, గంధ ర్వులు, అప్సరసలు మిక్కిలితృప్తినొంది సకలశుభములు సమకూర్తురుగాక ! నీవు పావన లగునదులలో కెల్ల పావ నవై వందనార్హ వగుదువుగాక !" అని పలికి సారస్వతుని గైకొని మూర్ధాఘ్రాణ మొనరించి పరిగ్రహించి సరస్వతీ నదీమతల్లి కొసంగుచు "నీవే యీతనిని బెంచి పెద్దవాని నొనరింపుము. నేను వచ్చి చూచుచుందు" నని యామె కొప్పగించెను. సరస్వతి యాబాలుని స్వీకరించి దధీచి విడ్కొలుప వెడలిపోయెను.

దధీచి దివ్యార్పణము

అపుడు దేవదానవులకుఁ దీవ్రవిరోధము సంభవిం చెను. ఇంద్రుఁ డరిబలము నవలీలగా జయించునొకదివ్యా యుధమునకై యెల్లెడలఁ బరిభ్రమించి యెందును గనలేఁ డయ్యెను. ఇంద్రుఁడు దేవతలతోఁ గూడి బ్రహ్మోపనుపున

దధీచిమహర్షిని జేరి త్రిలోకవిజయవంతము లగునాయుధ ములకై యాతని యెముక లర్థించెను. దేవకార్యసిద్ధికన్నఁ దనదేహధారణఫల మిం కొకటి లే దని యెంచిన దధీచి తనశరీరమును యోగాగ్నిచే విడిచివేసెను. దేవత లాతని యెముకలు కొనిపోయి త్వష్ట కీయ నాతఁడు వానిని శుభ్రపఱిచి వానినుండి వజ్రాయుధము, చక్రములు, గదలు, దండములు మున్నగువానిని సిద్ధము చేసెను. వాని నుపయోగించి దేవతలు రాక్షసుల నవలీలగా నురు మాడఁదొడఁగిరి. మంత్రయుక్తమును బ్రహ్మతేజోద్భవ మును నగువజ్రాయుధముచే నింద్రుఁడు తొంబదితొమ్మిం డుగురుదైత్యనాయకులను జంపివేయఁగలిగెను. పరమ ర్షియు, ప్రజాపతిపుత్రుఁడగుభృగుమహర్షి మహాతపస్సు చేసి కన్నపుత్రుఁడును, లోకపావనుఁడును, అతికాయుఁ డు, తేజస్వి, సకలలోకసారభూతుఁడు నయి వెలుఁగొందిన దధీచి మహాబలిష్ఠుఁడు, పర్వతోపముఁడు, విస్మయకరతేజో నిధి. మహాదీర్ఘవిగ్రహుఁడు. అట్టివానియెముకల కట్టి యతిలోకశక్తి యబ్బుట కాని యాతఁడు బ్రతికి యుండఁ గా నాతఁడన్న నింద్రుఁడు భయపడుట కాని యాశ్చర్య కరవిషయములు కావు.

సారస్వతుని లోకసంరక్షణము

దారుణముగ దైత్యులమారణహోమ మైనపిదప నొక్కసారిగా సర్వలోకభయంకర మగుక్షామపీడ సంభ వించెను. అనావృష్టిదోషమువలన అన్నపానములకు జన

ములు కఱవువాచి కాందిశీకులు కాఁజొచ్చిరి. తపస్వు
లకుసైత మాబాధ తగిలెను. వారు నొకకడనుండి
యొకకడకు వలసపోవఁ దొడంగిరి. దావానలమువలె
వ్యాపించి యీ క్షామము భీతావహమయ్యెను.

సారస్వతుఁడు సరస్వతీకటాక్షమున లాలనమున
పెరిగి పెద్దవాఁ డగుచు సరస్వతీనదీతీరమునఁ జక్కని
యాశ్రమము నిర్మించుకొని యందు మహాతపోజీవనముఁ
గడపుచుండెను. అనర్ఘ మగునాతనిమహాతపస్సువలన
నాతని కనేకదివ్యశక్తు లలవడెను. క్షామ మెంత తీవ్రతర
మైనను నాతఁడు వేదములను పఠించుచు, అతిథ్యభ్యాగత
సేవ చేయుచు, దేవపితృదేవతృప్తి గావించుచుఁ బ్రాణ
ధారణముచేసికొని యటనే యుండిపోయెను, క్రమముగ
నాతఁడు తపశ్శక్తిని బారించి ద్వాదశవర్ష ప్రాయ యగు
క్షామదేవత నెల్లలోకములనుండి పాఱఁద్రోలి లోకసంర
ణము గావించెను. సూర్యాగమనమున విరిసినచీఁకటివలె
సారస్వతతపోగ్నిచే గఱవుదూదిపింజలపర్వతములు క్షణ
ములో దగ్ధమయ్యెను. అపు డెల్లలోకమునులు నాశ్చర్య
పడి తమతమదివ్యదృష్టివలన నిట్టియలోకమహత్త్వము
దధీచిపుత్రున కలవడె నని గ్రహించి యానందించిరి.
క్షామము వై తొలఁగిన దని మునులు శిష్యులఁ బిలిచి
మరల వేదాధ్యయన మారంభించిరి కాని పండ్రెండుసంవ
త్సరములు క్షామపీడావృతులై యిల్లనక వాకిలి యనక,

ఎండనక కొండనక, దూర మనక భార మనక పెక్కు చోట్ల పరిభ్రమించినవా రగుటచే వారు వేదవిద్య మఱచి పోయిరి. ఆకారణమున వారి కధ్యయనాధ్యాపనశక్తి కుంటువడెను.

దీనికి మునులెల్లరు భీతావహులై పరస్పరము కలిసికొనుచు, చర్చించుకొనుచు, వెల్లరు నట్టి స్థితిలోనే యున్నారని గ్రహించుకొని కింకర్తవ్యతామూఢులై వేదవిహీనతకు ఖిన్నులై డోలాందోళితమనస్కులైరి. వారిలో నొకఁడు దైవవశమున సారస్వతనుహర్షియాశ్ర మప్రాంతమునఁ దిరుగుచు వీనులవిందుగ వేదస్వనములు వినవచ్చుటచేఁ బెన్నిధి గన్న వేదవలె నాశ్రమమును బ్రవేశించి సారస్వతమహర్షి బోధింప వేదములు వల్లించు శిష్యులఁ జూచి యత్యాశ్చర్యానంద పరవశుఁడై పరుగు పరుగునఁ బోయి ఋషు లెల్లర కీవిషయముఁ దెలిపెను. వా రెల్ల రానందాశ్చర్యపులకితులై బారులుతీరి గుంపులు గుంపులుగా సారస్వతమహర్షి దివ్యాశ్రమమునను బ్రవేశించిరి. వారికిని ఉదాత్తానుదాత్తస్వరిత మనోరహమై సర్వపాపహరణసమర్థమై పూర్వమహాయోగభాగ్యసూచకమై వేదనాదము వినవచ్చెను.

వేదప్రసాదము

ఋషు లెల్లరు సమీపించి సారస్వతునికి మ్రొక్కి "ఓమహానీయా! లోకోపద్రవము సంభవించినది. నీకడ

దక్క నెయ్యెడల శాస్త్రసమ్మత మగువేదాధ్యయనము వినరా దయ్యెను. కాన మేము మిక్కిలి క్షోభపడి వేద రాశి భూదేవిని విడిచిపోయినదా యని బెగ్గడిలుచు నీదగ్గ కు వచ్చితిమి, వేదరాశి మూర్తీభవించినవిధమున నున్న నిన్నుఁ జూడఁగనే మాహృదయములు కుదుటఁబడినవి. దయదలఁచి మాకును వేదోపదేశమొనరించి వేదముల నిలిపి విప్రులఁ దనిపి లోకోద్ధరణ మొనరింపు మని ప్రార్థించిరి. అంత సారస్వతుఁడు వారి నందఱ నాదరించి "అయ్యా! మీరు మాయాశ్రమమున విడిసి మా కంతే వాసులై మాకడ నభ్యసింప వలెను. అన్యథా మీకు వేద రాశి నొసఁగుట సాధ్యము కా"దని పలికెను.

ఆమాటలు విని మునులు "అయ్యా! నీవు బాలుఁడవు. మేము వృద్ధులము. బాలగురువుకడ వృద్ధశిష్యులు వేదాభ్యాస మొనరించుట వింతలలో కెల్ల వింత యగునేమో ? పోని మ్మది ధర్మబాహ్యాము కాదుగదా" యని పలికిరి. అంత సారస్వతమహర్షి "మహాత్ములారా ! గురుముఖగ్రహణమునఁ గాని వేదవిద్య నిలువదు. అధ్యాపన ధర్మవిరుద్ధముగా మీరువేదములు గ్రహింపరాదు. నేను మీ కీయరాదు. దాన, మీకును మాకును బ్రమాదము సంభవించుమ. అధర్మబోధనము కాని యధర్మపరిగ్రహణము కాని యుభయవినాశహేతువో, ఉభయవైరకారణమో యగును. ధర్మసంపాదనా విషయమున

V.R. MEMORIAL LIBRARY V.R. NAGAR DIST. No.

ఋషులు వయోభేదముకాని వార్థకచిహ్నములు కాని విత్తబాంధవ్యములుగాని నిమిత్తములుగాఁ దెలుపలేదు.” అని పలికెను.

అపుడు ఋషు లెల్లరు మహాప్రసాద మని సార స్వతమహర్షికి శిష్యులైరి. సారస్వతమహర్షి శిష్యులసంఖ్య వారితో అరువదిమూఁడువే లయ్యెను. వా రెల్ల రతి శ్రద్ధాభయభక్తులతో గురుశుశ్రూషలు చేయుచు వేదా ధ్యయనము మొదలిడిరి. సారస్వతమహర్షి శక్తిసంపదచే నెల్లర కనతికాలమునఁనే వేదరాశి బోధితమయ్యెను. దాని మూలమున ఋషు లెల్లరు ధర్మపరిగ్రహమును గని దాసీవలన వైదికవిప్రత్వమును నిలుపుకొని ధన్యు లైరి.

సారస్వతమహర్షి యిట్లు సర్వలోక సంరక్షణ మొన రించి శాశ్వతకీర్తిచంద్రికలను సంపాదించెను.*

---

* భారతము : అనుశాసనికపర్వము

BCP

ముఖ్య ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	AOUA101B131
పుస్తకం పేరు	ప్రాచీనభారతవర్ష మహర్షులచరిత్రలు07
తారీఖు	31 December 2025
ముందు అట్ట	yes
వెనుక అట్ట	yes
మొత్తం పేజీలు	187
పెద్ద సైజు పేజీలు	no
ఖాళీ పేజీలు	no
లేని పేజీలు	no
తయారు చేసినది	Jayalakshmi
పేజీలు విడదీసినది	Jayalakshmi
స్కాన్ చేసినది	MADHU MATHI
పరీక్ష చేసినది	
పేజీలు పరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పంపినది	good.